


visit us @ http://epaper.suryaa.com


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం | 4 ఆగస్టు 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 246

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం అమావాస్య సా.3.54, పుష్యమి మ.1.48, వర్జ్యం రా.3.25 నుంచి 5.07 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం సా.4.41 నుంచి 5.31 వరకు

## సుప్రీం ప్రత్యేక
# లోక్ అదాలత్‌లు

## పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యం

● 2024 జూలై 29 నుండి ఆగస్టు 3 వరకు సాగిన సామరస్య పరిష్కారాలు ● సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు ● తొలిసారిగా కోర్టు రూముల్లోకి మీడియా, కెమెరాలకు అనుమతి ● పాల్గొన్న సర్వోన్నత న్యాయస్థానంలోని తొలి ఏడు ధర్మాసనాలు



6 లో

పెండింగ్‌లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారాలను సులభతరం చేయడానికి భారత సుప్రీంకోర్టు 29 జూలై 2024 నుండి ఆగస్టు 3, 2024 వరకు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న విషయం విదితమే ఎన్నో ఏళ్లుగా లక్షలాది కేసులు వాయిదాలు పడటమో? ఇతర కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న విషయాన్ని గమనించిన సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 3వరకు వారం రోజుల పాటు ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లు ఏర్పాటు చేసింది.




6 లో

● ఆర్థిక వేత్తల 32వ అంతర్జాతీయ సదస్సును ప్రారంభించిన ప్రధాని ● పాలు, పప్పు దినుసులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారత్ ● సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం : మోడీ

ఆహార నిల్వలు భారత్‌లో సమృద్ధిగా ఉన్నాయని, ప్రపంచ ఆహార భద్రతకు దేశం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న 32వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చర్ ఎకనామిక్స్ (ఐసీఏఈ) సదస్సుని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2024- 25 బడ్జెట్‌లో సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించామన్నారు. ప్రస్తుతం పాలు, పప్పుదినుసులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర, తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించిందన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అర్జీదారులకు టీడీపీ అధినేత
# సీఎం భరోసా

● ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ● జిల్లాలు, నియోజకవర్గాల్లోనే ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు



2 లో

## శ్రీసిటీ తరహాలో
# ఇండస్ట్రియల్ జోన్‌లు

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



3 లో

రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజు, కమిషనర్ శ్రీధర్తో పాటు అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి ఆరా తీశారు. భూముల విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## చిట్ట చివరి కౌలు రైతుకు కూడా
# న్యాయం జరగాలి

● పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలివ్వాలి ● రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



2 లో

చిట్ట చివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలని, సాగు చేసే రైతుకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రివర్యులు కింజ రావు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శనివారం ఆప్కాబ్ వాట్సప్ బ్యాంకింగ్ సేవలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా విజయవాడలో ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ తన హయాంలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు రావాలని, కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి కౌలు రైతుల రుణాలు ఇవ్వాలని సూచించారు.

## అంతా ఇంతే!




వ్యవస్థలను అవస్థల పాలు చేసిన నేతల్ని కూడా గాడిలో పెట్టాలేమో సార్

## నూతన జాతీయ విద్యా విధానం
# ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వరం

● కొత్త విద్యా విధానం అమల్లో కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్న మాట వాస్తవమే.. అధిగమిస్తాం ● రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్



2 లో

నూతన జాతీయ విద్యా విధానం -2020 ఉపాధ్యాయులు, విద్యార్థుల కు వరం లాంటిదని, ఈ విధానం విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ విద్యా విధానం 2020 అమలు, సవాళ్లు అనే అంశంపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహా సంఘ్, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ శనివారం సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ హాజరై ప్రసంగించారు.

## అమరావతి రైతులకు ఇచ్చే కౌలు, పింఛన్లు
# మరో ఐదేళ్లపాటు పొడిగింపు



3 లో

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి ఇస్తున్న వార్షిక కౌలును, రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లపాటు పొడిగించేలా సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృాఎద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికే యులతో మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబందించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## శ్రీశైల మల్లిఖార్జునుడి సేవలో నారా భువనేశ్వరి

● పరమ శివుడికి రుద్రాభిషేకం
● స్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



3 లో

## ప్రముఖ నృత్య కళాకారిణి
# యామినీ కృష్ణమూర్తి మృతి



3 లో

ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి కళాకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూశారు. ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యామినీ కృష్ణమూర్తి శనివారం తుదిశ్వాస విడిచారు.



# కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతుంది

● వైసీపీ కార్యకర్తల అక్రమ అరెస్టులతో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది ● మాజీ మంత్రి పేర్ని నాని

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని చెప్పారు. గన్నవరం టీడీపీ ఆఫీస్ పైదాడి కేసులో గన్నవరం సబ్ జైల్ లో రిమాండ్ లో ఉన్న 4గురు వైసీపీ కార్యకర్తలను మాజీ మంత్రి పేర్ని నాని,మాజీ ఎమ్మెల్యే కైలే అనీల్ కుమార్.పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గన్నవరం నియోజకవర్గంలో 2023 ఫిబ్రవరిలో వైసీపీ కార్యాలయం పైకి విజయవాడ నుండి వచ్చిన కొందరు రెచ్చగొట్టే విధంగా చేసిన చర్యలతో ఆత్మరక్షణ కోసం వైసీపీ కార్యకర్తలు చేసిన ఘటన ఆధారంగా నేడు కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో కేసులకు సంభందం లేని వ్యక్తులను చేరుస్తున్నారని, .అధికారం చేతిలో ఉండడంతో 7 నుండి 71 వరకు పెంచారని మండి పడ్డారు. అందులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని 71గా చేర్చారని వెల్లడించారు. జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులో ఉన్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పాలని ఆదేశించడం జరిగిందని, ఇందులో భాగంగా . నూజివీడులో ఉన్న 15 మందిని గన్నవరం సబ్ జైల్ లో ఉన్న 5గురిని పరామర్శించినట్లు వెల్లడించారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అభివృద్ధి, సంపద సృష్టించే పరిస్థితి లేదని, కూటమి ప్రభుత్వంలో అక్రమ ఇసుక,లేఔట్ పై దృష్టి పెట్టిందని,.వైసీపీ కార్యకర్తల అక్రమ అరెస్ట్ లతో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ జెండా మోసే కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు.



### అర్జీదారులకు టీడీపీ అధినేత

# సీఎం భరోసా

● ప్రతి అర్జీ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ● జిల్లాలు, నియోజకవర్గాల్లోనే ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్కు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. ఆయన్ను కలిసి వినతి పత్రాలు సమర్పించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారితో ఎన్టీఆర్ భవన్ కిటకిటలాడింది. ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి చంద్రబాబు వినతులు స్వీకరించారు., రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. సీఎం స్వయంగా అర్జీలు స్వీకరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర నలుమూలల నుండి పెద్దఎత్తున్న వినతిదారులు తరలివచ్చి సీఎంకు స్వయంగా అర్జీలను అందించారు. సీఎం ముందు నేరుగా తమ గోడును చెప్పుకుని సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అర్జీదారులకు చంద్రబాబు భరోసా కల్పిస్తూ వినతులన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**రెవెన్యూ సమస్యలపై అత్యధిక ఫిర్యాదులు..** రెవెన్యూ సమస్యపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని... రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మండలం ప్రతి ఊరిలో భూ కుంభకోణం బయట పడుతోందన్నారు. రీసర్వే అస్తవ్యస్తంగా చేసి రికార్డులను తారుమారు చేసి ప్రజలు సమస్యల్లోకి నెట్టారన్నారు. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. గత ప్రభుత్వంలో రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేయడం వలనే నేడు భూ సమస్యలతో బాధితులు పెద్ద ఎత్తున అర్జీలు తీసుకుని కేంద్ర కార్యాలయని వస్తున్నారని తెలిపారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ అన్నారు. అన్ని వ్యవస్థలను 100 రోజుల్లో గాడిలో పెడతమన్నారు. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేసి భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వినతులు ఇచ్చేందుకు రాష్ట్ర నలుమూలల నుండి మంగళగిరి కేంద్రకార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలు, నియోజకవర్గాల్లోనే వినతులు తీసుకునేలా చర్యలు చేపడతామని అర్జీదారులకు సీఎం భరోసా ఇచ్చారు.

పులివెందులలో తమకు ఐదు ఎకరాల పొలం ఉందని.. దాంట్లో అక్రమంగా మాజీ సీఎం జగన్ రెడ్డి బంధువులు మనోహర్ రెడ్డి, వారి అనుచరులు వాటర్ ట్యాంక్ కట్టారని... పొలందగ్గరకు వెళితే కొడుతున్నారని.. కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. దయ చేసి తమకు న్యాయం చేయాలని కర్రెడ్డుల విజయ నేడు మంగళగిరి ప్రధాన కార్యాలయంలో వినతి అందించారు. 100 కోట్ల విలువైన 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు యత్నిస్తున్నారని... కబ్జా నుండి ప్రభుత్వ స్థలాన్ని విడిపించాలని దాని పై మున్సిపల్ కమిషనర్ కు గతంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని.. తిరుపతి మున్సిపాలిటీకి చెందిన శ్రీ సాయి విష్ణు లే అవుట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. తనపై వైసీపీ నేతలు కక్ష గట్టి కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పొందకుండా... రోడ్డు నిర్మాణంలో కోల్పోయిన భూమికి నష్టపరిహారం రాకుండా అడ్డుకుంటున్నారని కొయ్యూరు మండలానికి చెందిన చితుకులయ్య వాపోయాడు. కుండలు అమ్ముకుని బతుకుతున్న కుమ్మరి కులస్థులమైన తమ భూమిని వైసీపీ నేత వేమూరి ఆదాం ఆక్రమించుకున్నాడని... అక్రమంగా ఎస్సీ ఎస్టీ కేసులు బానాయించి వేధించాడని.. .పోలీసు స్టేషన్ ల చుట్టూ తిప్పాడని. తమను అక్రమ కేసుల నుండి విడిపించి.. తమ భూమిని ఆక్రమన నుండి విడిపించాలని ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం అల్లూరు గ్రామ శాలివాహన కులస్తులు గ్రీవెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముందు వాపోయారు. గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన బడిగినేని పద్మావతి కన్నీటిపర్యంతం అవుతూ... తన కుమారుడి చావుకు కారణమైనా సాయి రోహిణిపై చర్యలు తీసుకోవాలని... కట్నం లేకుండా తన కొడుక్కి పెళ్లి చేసుకుంటే... అక్రమ సంబంధం పెట్టుకుని పెళ్లి అయిన రెండో రోజు నుండే తన కొడుకుని వేధిస్తూ... పెళ్లి జరిగి నాలుగు నెలలు నిండకుండానే కడవులో పెట్టుకుని పెంచుకున్న కొడుకుని ఆత్మహత్య చేసుకునేలా చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు పలువురు ఉద్యోగాలకోసం అర్జీలు ఇవ్వగా వైసీపీ హయాంలో తమ పింఛన్ లు తొలగించారంటూ వృద్దులు వినతిపత్రాలు తీసుకు వచ్చారు. పెద్ద ఎత్తున దివ్యాంగులు తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

### చిట్ట చివరి కౌలు రైతుకు కూడా

# న్యాయం జరగాలి

● పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలివ్వాలి
● రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: చిట్ట చివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలని, సాగు చేసే రైతుకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ, సహకార మంత్రివర్యులు కింజరావు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శనివారం ఆప్కాబ్ వాట్సప్ బ్యాంకింగ్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడలో ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ తన హయాంలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు రావాలని, కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి కౌలు రైతుల రుణాలు ఇవ్వాలని సూచించారు. పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలు ఇవ్వాలన్నారు. రేపటి నుంచే పరిస్థితి మారాలని బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చి దిద్దాలన్నారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలని, డిజిటలైజేషన్ తోనే అక్రమాలకు చెక్ పెట్టాలన్నారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలని ఆదేశించారు. ఆప్కాబ్ – డీసీసీబీ, సహకార సంఘాల ద్వారా మహిళా సంఘాలకు అధిక శాతం రుణాలను అందించాలని సూచించారు. సహకార వ్యవస్థలో ఈకెవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలన్నారు.

# చంద్రబాబు పాలనలో కక్ష సాధింపులు ఉండవ్

● అందరికీ ఉపాధి కల్పనే మా ధ్యేయం ● రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవని, అందరికీ ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పాలన సాగుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శనివారం మంగళగిరిలోని ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు కార్యాలయాన్నితనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. గాంధీ మహాత్ముని ఆశయ సాధనలో భాగంగా ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రతి జిల్లాలోనూ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహాత్ముని స్ఫూర్తితో పాలన సాగిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కక్ష సాధింపులకు తావేలేదన్నారు. నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో ఉపాధి కల్పనకు సబ్సిడీతో కూడిన రుణాలివ్వనున్నట్లు తెలిపారు. గడిచిన 5 ఏళ్లలో రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ, ఉపాధి కల్పన లేకపోవడంతో యువత తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు విచ్చలవిడిగా లభ్యం కావడంతో, ఉద్యోగాల్లేక కొందరు యువకులు వాటికి బానిసలయ్యారన్నారు.



**ఏటా 25 వేల మందికి ఉపాధి :** యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్న ధ్యేయంతో చంద్రబాబు ప్రభుత్వం ఉపాధి కల్పనకు, ఉద్యోగాల భర్తీకి నడుం బిగించిందని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో రుణాలు విరివిగా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. విద్యతో సంబంధం లేకుండా నిరక్షరాస్యులకు కూడా ఈ రుణాలివ్వనున్నట్లు తెలిపారు. రూ.5 లక్షల నుంచి 50 లక్షల వరకు రుణాలివ్వనున్నామన్నారు. గాంధీ మహాత్ముని ఆశయ సాధనలో భాగంగా ఈ రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. మద్యం, మాంసం, పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు, విక్రయాలకు సంబంధించి యూనిట్లకు రుణాలివ్వబోమన్నారు. ఇటుకలు, పేపర్ ప్లేట్లు తయారీ వంటి యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహమందిస్తామన్నారు. ఇలా ఏటా ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా 25 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.

**జిల్లాకో ట్రైనింగ్ సెంటర్ :** ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లాకో ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లాలోనూ ఈ కేంద్రాలు ఏర్పాటు చేసి, యూనిట్లపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అంతకుముందు మంగళగిరిలోని ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు కార్యాలయాలన్ని మంత్రి సవిత సందర్శించారు. ఆ బోర్డు సీఈవో విజయ రాఘవ నాయక్ తో మాట్లాడారు. బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న ఉపాధి అవకాశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేసినట్లు వంద రోజుల్లో అభివృద్ధిలో భాగంగా ఏయే ప్రణాళికలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు కార్యాలయం పక్కనున్న ఆప్కో షోరూమ్ ను, గోదామును పరిశీలించారు. చీరలు, ఇతర వస్త్రాలు ఏయే ధరల్లో లభ్యమవుతున్నాయి...రోజూ ఎంత మేర అమ్మకాలు జరుగుతున్నాయి..? అని ఆప్కో ఎండీ పావనమూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు కార్యాలయ డీడీ వి.రమేష్ బాబు, ఏడీ అబ్దుల్ రషీద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఉచిత బస్సు ప్రయాణంపై

## అతి త్వరలో మహిళామూర్తులకు ఒక శుభవార్త

● రాష్ట్ర రవాణా యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంపస్రాద్ రెడ్డి



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో కోలాహల పండుగ వాతావరణం నెలకొందని రాష్ట్ర రవాణా యువజన, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంపస్రాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం చిత్తూరు ఆర్ టి సి బస్ డిపో నందు 17 నూతన ఆర్ టి సి బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైనదని నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత సుమారు 1400 బస్సులు ఏపీఎస్ఆర్టీసీ పరిధిలోకి వచ్చాయని, సుమారు 400 బస్సులు రోడ్ల మీదికి వచ్చాయన్నారు. ఏ ఉద్దేశ్యంతో ఏపీఎస్ఆర్టీసీ ని స్థాపించారో గత ఐదేళ్లలో నిర్వీర్యమైన సంస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చర్యలుచేపడుతున్నారన్నారు. .ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ముఖ్యంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అతి త్వరలోనే మహిళామూర్తులకు ఒక శుభవార్త చెబుతామని తెలిపారు.వచ్చే ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఎలక్ట్రిసిటీతో నడిచే బస్సులను తీసుకొని రావడం జరుగుతుందన్నారు.

**ఆర్ టి సి బస్సులో టికెట్ కొని ప్రయాణించిన మంత్రి...**


చిత్తూరు ఆర్ టి సి బస్ స్టాండ్ నందు నూతన బస్సుల ప్రారంభోత్సవం అనంతరం మంత్రి మండిపల్లి రాంపస్రాద్ రెడ్డి సాధారణ పౌరునిలా ఆర్ టి సి బస్ టికెట్ కొని చిత్తూరు ఆర్ టి సి బస్ స్టాండ్ నుండి గాంధీ సర్కిల్ మీదుగా తిరిగి ఆర్ టి సి బస్టాండ్ కు ప్రయాణం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు, పూతలపట్టు ఎం ఎల్ ఏ లు గురజాల జగన్ మోహన్, కె.మురళి మోహన్, నగర మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు.

### మట్టి మిద్దె కూలి నలుగురు చనిపోయిన ఘటనపై

# చలించిన సీఎం చంద్రబాబు

**బాలికకు రూ.10 లక్షల సాయం ప్రకటించిన సీఎం**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలడంతో వంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు చనిపోయారు. వర్షాలకు నాని మిద్దె కూలిపోయింది. దీంతో నిద్రలోనే గురుశేఖర్ తో పాటు భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రొద్దుటూరులో 10వ తరగతి చదువుకుంటోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఈ ఘటనపై సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరువున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. ప్రస్తుతం ప్రసన్న తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ(70) సంరక్షణలో ఉందని అధికారులు వివరించారు. ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు....వృద్ధురాలైన నాగమ్మకు కూడా రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయసులో తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ఆ బాలికకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామని



సీఎం అన్నారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

### కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్‌ను కలిసిన రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కేంద్ర ఉక్కు,. భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మను తిరుమల లోని లైలావతి అతిథి గృహంలో రాష్ట్ర సమాచార శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. మర్యాద పూర్వకంగా కలిశారు.



### ప్రభుత్వ చేయూతతో గిరిజనులకు

# సొంతింటి కల నేరవేరింది..

**జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గిరిజన లబ్ధిదారులు ఇళ్ళ కేటాయింపులో చెల్లించాల్సిన వాటాను ప్రభుత్వమే చెల్లించి సొంతింటి కలను నేరవేర్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన తెలిపారు. జెఎన్ఎన్ఎయుఆర్యం పథకం కింద ఇంటిని కేటాయించేందుకు లబ్ధిదారులు చెల్లించాల్సిన వాటా కింద గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని శనివారం కలెక్టర్ జి. సృజన, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీతలు కలెక్టరేట్లోని ఆమె ఛాంబర్ నందు లబ్ధిదారులకు చెక్కులను అందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అజిత్‌సంగ్ నగర్ సమీపంలో నివాసం ఉంటున్న గిరిజన సామాజికవర్గం (ఎరుకుల)కు చెందిన ట్రాన్స జెండర్ పాలపర్తి గౌరి, విభిన్న ప్రతిభావంతురాలు మిండ్యాల మరియమ్మలకు ప్రభుత్వం జెఎన్ఎన్ఎయుఆర్యం పథకం కింద రాజరాజేశ్వరిపేటలో ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. దయనీయ ఆర్థిక పరిస్థితి ఉన్న లబ్దిదారులు గృహాలను పొందేందుకు లబ్దిదారుల వాటా కింద చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేని స్థితిలో ఉన్నామని ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయాలని ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. లబ్దిదారుల పరిస్థితిని గుర్తించి గిరిజన సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కరికి 66 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి గృహ నిర్మాణాన్ని చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

### నూతన జాతీయ విద్యా విధానం

# ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వరం

● కొత్త విద్యా విధానం అమల్లో కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్న మాట వాస్తవమే.. అధిగమిస్తాం
● రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నూతన జాతీయ విద్యా విధానం -2020 ఉపాధ్యాయులు, విద్యార్థులకు వరం లాంటిదని, ఈ విధానం విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ విద్యా విధానం2020 అమలు, సవాళ్లు అనే అంశంపై అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ శనివారం సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లోనూ సమున్నత స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన గొప్ప కార్యక్రమాల్లో జాతీయ విద్యా విధానం2020 ఒకటని పేర్కొన్నారు. బట్టీ విధానానికి స్వస్తి పలికి సృజనాత్మకత పెంపొందించడం, ప్రతి ఒక్కరూ చదువుకునేలా చేయడం నూతన విద్యావిధానం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థి దశలోనే నైపుణ్య శిక్షణ, తద్వారా స్వయం ఉపాధితోపాటు చదువుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఏ దేశంలో అయినా విద్యాభివృద్ధి ఉంటేనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇది సాకారమవ్వాలంటే భారతీయ విలువలతో కూడిన విద్యావిధానం అవసరమని పేర్కొన్నారు. ఎనిమిదో తరగతి నుంచి ఇతర దేశాల భాషలు నేర్చుకునే అవకాశం కూడా నూతన విద్యా విధానంలో ఉందని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందన్నారు. కష్ట తరమైన విద్య నుంచి నూతన టెక్నాలజీ పరిజ్ఞానంతో ఉండే విద్యా విధానం అందుబాటులోకి రావటం వల్ల విద్యార్థులకి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం అభివృద్ధిలో ఈ నూతన జాతీయ విద్యా



విధానం పాలసీది కీలక పాత్ర అన్నారు. నూతన విద్యా విధానం అమల్లో కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్న మాట వాస్తవమేనని సత్యకుమార్ తెలిపారు. వాటిని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం తెచ్చిన ఈ కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు ఆమోదించడమే మొట్టమొదటి సవాల్ గా మంత్రి సత్య కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 29 జాతీయ విద్యా సంస్థలను కేంద్రం ఇచ్చిందన్నారు. . గత పాలకులు సరైన విద్యా విధానం, ఆర్థిక విధానం తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. దిగువ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినందువల్ల తాను ఇంజనీరింగ్ పూర్తి చేయలేక పోయానని మంత్రి గుర్తు చేసుకున్నారు. అందరూ ప్రభుత్వ ఉద్యోగులే కావాలంటే సాధ్యం కాదని, ప్రైవేటు సంస్థలలో రాణించాలంటే నైపుణ్య శిక్షణ చాలా అవసరమని సూచించారు. భాష ఏదైనా మాతృభాషను మరిచిపోవద్దన్నారు. గత ఐదేళ్లల్లో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఇలా చేస్తే ఇక విద్యా విధానం ఎలా మెరుగుపడుతుందని ప్రశ్నించారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత మేర నిధులు ఇస్తున్నాయో ఆలోచించాలన్నారు. విద్యార్థుల కోసం కేంద్రంతో పాటు, రాష్ట్రాలు కూడా ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా వక్తలు సైతం నూతన విద్యావిధానంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. సెమినార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ రమేష్, ముఖ్య ఉపన్యాసకులుగా నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంతా లక్ష్మణ్, విశిష్ట అతిథులుగా, యూనివర్సిటీ నిధుల సంఘం(యూజీసీ), ఢిల్లీ జాయింట్ సెక్రటరీ, అవిచల్ రాజ్ కపూర్, సిద్ధార్థ అకాడెమీ అకాడమిక్ అడ్వైసర్ నార్ల వినయ్ కుమార్, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ సభ్యులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పేదలందరికీ

# పక్కా ఇంటి కల సాకారం చేస్తాం

● హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు
● ఏడాదిలో పక్కా ఇళ్లు అందించాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పేదలకు పక్కా ఇంటి కల సాకారం చేసి తీరాల్సిందేని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు మచిలీపట్నంలోని నివాసంలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్షించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాల పేరుతో డ్రామాలు తప్ప ఎక్కడా, ఎవరికీ న్యాయం చేసింది లేదు. సెంటు పట్టాల పేరుతో భారీ స్కాములకు తెరలేపారు. అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు ఇచ్చి అవే గొప్ప అన్నట్లుగా వ్యవహరించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరుకు సిద్ధమయ్యాం. త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తాం. ఆ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. నాడు ఎన్టీఆర్ పక్కా ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మళ్లీ ఇళ్ల పండుగ ప్రారంభం కాబోతోందన్నారు. ఇళ్ల పట్టాల కేటాయింపులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.



## అమరావతి ఐకానిక్ టవర్లను పరిశీలించిన ఐఐటీ బృందం

అమరావతి : రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్, ఐఐటీ హైదరాబాద్కు చెందిన నిపుణుల బృందాలు పర్యటించాయి. ఐదేళ్లుగా ఎండకు, ఎండి వానకు తడిచిన నిర్మాణాలతో పాటు ఐదేళ్ల నుంచి పూర్తిగా నీటిలోనే మునిగి ఉన్న ఐకానిక్ టవర్ల ర్యాఫ్ట్ ఫౌండేషన్ను ఐఐటీ మద్రాస్కు చెందిన నిపుణుల బృందం పరిశీలించింది. సచివాలయం, హెచ్ఓడీ భవనాలు, హైకోర్టు, అసెంబ్లీ నిర్మాణాలకు సంబంధించిన ఫౌండేషన్ బేస్ మెంట్లను పరిశీలించారు. ఐఐటీ మద్రాస్లోని స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ మెహర్ ప్రసాద్, కొరోజన్ విభాగంలో నిపుణుడైన ప్రొఫెసర్ రాధాకృష్ణ పిళ్లై, ఫౌండేషన్, మెటీరియల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నిపుణుడు ప్రొఫెసర్ సుభాదీప్ బెనర్జీలు అమరావతిలోని ఈ భవనాలకు సంబంధించిన ర్యాఫ్ట్ ఫౌండేషన్ను పరిశీలించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఏర్పాటు చేసిన బోట్లలో నీట మునిగిన సచివాలయం, హెచ్ఓడీ ఐకానిక్ టవర్లకు చెందిన పిల్లర్లు, ర్యాఫ్ట్ ఫౌండేషన్ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఈ ర్యాఫ్ట్ ఫౌండేషన్ వేసిన ప్రాంతం అంతా గడచిన ఐదేళ్లుగా పూర్తిగా నీటిలో మునిగి ఉన్నట్టు నిపుణులు గుర్తించారు. ఈ ప్రాంతంలో దాదాపుగా 0.7 టీఎంసీల నీరు నిల్వ ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నీటిలో మునిగిపోయి ఉన్న ర్యాఫ్ట్ పౌండేషన్, బేస్ మెంట్ల వద్ద నిర్మాణాల్లో వినియోగించిన ఇనుము పూర్తిగా తుప్పు బట్టిపోయిందని వాటి పటిష్టత పై సాంకేతికంగా పరీక్షలు నిర్వహించాల్సి ఉందని నిపుణులు భావిస్తున్నారు. అదే సమయంలో నీట మునిగిన ప్రాంతాల్లో భూ సామర్థ్యపు పరీక్షలు నిర్వహించాల్సి ఉందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఐకానిక్ టవర్లు దాదాపు 40 నుంచి 46 అంతస్తులుగా నిర్మించాలని ప్రణాళిక చేసినందున ఆ మేరకు ఎంత భారాన్ని ప్రస్తుతం ఉన్న ప్రాంతం మోయగలుగుతుందన్న దానిపై పరీక్షలు చేయాల్సి ఉందని తెలుస్తోంది. మరోవైపు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఉద్యోగులకు చెందిన నివాస సముదాయాల్లో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాల వద్ద ఇనుప చువ్వలు పూర్తిగా తుప్పుబట్టాయి. తదుపరి నిర్మాణాల కోసం వీటిని పూర్తిగా తొలగించాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



### ఫ్రై డే-డ్రైడే పాటిస్తే డెంగ్యూ, మలేరియా

# వ్యాధులు దరి చేరవు

- మరోసారి ఇంటింటి సర్వే చేయాలని ఆదేశం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- మెడికల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలకు షోకాజ్ నోటీసివ్వాలని డిఎంహెచ్వోకు ఆదేశం
- 15 రోజుల్లోగా పరిస్థితుల్ని చక్కదిద్దాలని స్పష్టం చేసిన కమిషనర్
- ఉండవల్లి సెంటర్లో డ్రైడే ఫ్రైడేని పరిశీలించిన
- ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రతి ఇంట్లోనూ ఫ్రై డే–డ్రైడే తప్పనిసరిగా పాటిస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దరి చేరవని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ అన్నారు. తాడేపల్లి పీహెచ్సీ పరిధి, ఉండవల్లి సెంటర్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ రోడ్, కెయల్ రావు నగర్ లలో డ్రైడే –ఫ్రైడే అమలు తీరును ఆయన శుక్రవారం నాడు పరిశీలించారు. పరిసర ప్రాంతాలు, ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లల్లో, బయటా నీటి నిల్వ ఉన్న ప్రదేశాల్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతనెల 25న ఈ ప్రాంతంలో డెంగ్యూ పాజిటివ్ కేసు వచ్చిందని, తాడేపల్లి పిహెచ్సి డాక్టర్లు పరీక్ష చేశాక ఆ వ్యక్తి నిమంగళగిరి ఎయిమ్స్ కు రిఫర్ చేశారని, అక్కడి డాక్టర్లు ఇచ్చిన మందులు వాడడంతో ఆ పేషంట్ కోలుకున్నారని, ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారని చెప్పారు. మెడికల్ ఆఫీసర్లు, ఎఎన్ ఎంలు, ఆశాలు డ్రైడే ఫ్రైడే ని పాటిస్తున్నదీ లేనిదీ పర్యవేక్షించాల్సిన బాధ్యత డిఎంహెచ్వోదేనని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి మెడికల్ ఆఫీసర్, ఎఎన్ఎంలకు షోకాజ్ నోటీసులివ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మిని కమీషనర్ ఆదేశించారు. 15 రోజుల్లోగా పరిస్థితుల్ని చక్కదిద్దాలన్నారు. డెంగ్యూ పాజిటవ్ కేసు వచ్చిన వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమై తక్షణ చర్యల్ని చేపట్టిందన్నారు. ఎక్కడైనా ఒక పాజిటివ్ కేసొస్తే చుట్టుపక్కల వారిని టెస్ట్ చేయడం ద్వారా మిగతా వారిని రక్షించేందుకు వీలు కలుగుతుందన్నారు. పీహెచ్సీలు, సబ్ సెంటర్లకొచ్చిన వారిని కూడా టెస్ట్ చేస్తారన్నారు. ఈ ప్రాంతంలో డెంగ్యూ పాజిటివ్ రావడంతో చుట్టు పక్కల ఇళ్లను సర్వే చేయాలని ఆదేశించామనీ, తద్వారా మిగతా ఇళ్లల్లో దోమల లార్వాలు పెరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఇళ్లల్లోకెళ్లి తాను స్వయంగా నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్ని చూశానని, దోమల లార్వాలు అందులో ఉండడాన్ని గమనించానని తెలిపారు. పాతకాలంనాటి ఫ్రిజ్ల కింద నీరు నిల్వ ఉండడం గమనించానన్నారు. కొన్ని రోజుల పాటు ఇళ్లు వదిలి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు తిరిగి ఇంటికొచ్చాక నీటి నిల్వల్ని వెంటనే తొలగించి ఆ ప్రదేశం పొడిగా ఉంచుకోవాలన్నారు. లేని పక్షంలో నిల్వ నీటిలో దోమల లార్వాలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదమేర్పడుతుందని కమీషనర్ పేర్కొన్నారు. ఎఎన్ఎంలు, ఆశాలు ఇంటింటికీ వెళ్లి డ్రైడే ఫ్రైడే గురించి ప్రజలకు చెప్పాలన్నారు. రోజువారీ శానిటేషన్ తో పాటు మునిసిపల్, పంచాయతీరాజ్ విభాగాలు కూడా వైద్య ఆరోగ్య శాఖతో కలిసి పనిచేస్తే చాలా వరకు వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చన్నారు. ఈ ప్రాంతాల్లో మరోసారి ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించామన్నారు. ఇంటిలోపలా, బయటా పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ప్రబలే అవకాశాలుండవన్నారు. టెస్ట్ల సంఖ్యను కూడా పెంచామన్నారు. పాజిటివ్ కేసులు వచ్చిన వెంటనే సర్వేలెన్స్ను చేపడతామనీ, తద్వారా కేసుల పెరగకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశముంటుందని కమీషనర్ చెప్పారు. వ్యాధులు ప్రబల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, వైద్య ఆరోగ్య శాఖ కూడా మరింత అప్రమత్తంగా ఉంటుందనీ స్పష్టం చేశారు. డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి, గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి , తాడేపల్లి మునిసిపల్ కమీషనర్ అలీంబాషా, గుంటూరు జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్ తదితరులు కమీషనర్ వెంట ఉన్నారు.

### ప్రముఖ భరతనాట్యం కళాకారిణి

## యామినీ కృష్ణమూర్తి కన్నుమూత



న్యూఢిల్లీ: ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి కళాకారిణి యామినీ కృష్ణమూర్తి కన్నుమూశారు. ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యామినీ కృష్ణమూర్తి శనివారం తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం ఆమె వయసు 84 ఏళ్లు కాగా, గత కొంతకాలం నుంచి యామిని కృష్ణమూర్తి వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. గత ఏడు నెలలుగా ఐసీయూలో ఉండి చికిత్స పొందుతున్న ఆమె కన్నుమూశారని యామిని కృష్ణమూర్తి మేనేజర్, సెక్రటరీ గణేష్ మాట్లాడుతూ తెలిపారు. యామినీ కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా మదనపల్లెలో జన్మించారు. ఆమె సేవల్ని గుర్తించిన ప్రభుత్వాలు యామినీ కృష్ణమూర్తిని పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మవిభూషణ్ అవార్డులతో సత్కరించాయి. భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు ఆమె ఇన్స్టిట్యూట్ అయిన యామిని స్కూల్ ఆఫ్ డ్యాన్స్కి తీసుకురానున్నారని సమాచారం. ఆమె అంత్యక్రియలు ఎక్కడ నిర్వహించనున్నారన్న వివరాలు తెలియాల్సి ఉంది.

యామినీ కృష్ణమూర్తికి ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. 1940 డిసెంబరు 20న చిత్తూరు జిల్లా మదనపల్లెలో జన్మించారు. తండ్రి కృష్ణమూర్తి సంస్కృత పండితుడు కాగా, తాత ఉర్దూ కవి. యామిని కృష్ణమూర్తి కుటుంబం తమిళనాడులోని చిదంబరంలో స్థిరపడింది. భరతనాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలను నేర్చుకుని ప్రదర్శణలు ఇస్తూ నిష్ణాతురాలు అయ్యారు. కర్ణాటక సంగీతంలోనూ ఆమెకు ప్రావీణ్యం ఉంది. 1957లో యామిని కృష్ణమూర్తి తొలి నృత్య ప్రదర్శన ఇచ్చారు. భారత్లోనే కాదు అంతర్జాతీయంగా సైతం పలు దేశాలలో ప్రదర్శనలు ఇచ్చి మెప్పు పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా యామిని కృష్ణమూర్తి సేవలు అందించారు.

**పద్మ అవార్డులతో సత్కరించిన కేంద్ర ప్రభుత్వాలు :** ఢిల్లీలో డ్యాన్స్ అకాడమీ స్థాపించి శాస్త్రీయ నృత్యకళారూపాల్లో ఎంతో మందికి శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆమె సేవల్ని గుర్తించి పలు అవార్డులతో సత్కరించాయి. మొదటగా 1968లో యామిని కృష్ణమూర్తిని పద్మశ్రీ అవార్డు వరించింది. ఆపై 2001లో పద్మ భూషణ్, 2016లో రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో కేంద్ర ప్రభుత్వం ఆమెను గౌరవించింది. 1977లో సంగీతనాటక అకాడమీ అవార్డు కైవసం చేసుకున్నారు.

### అక్టోబర్ 4 నుంచి తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు



తిరుపతి... తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుండి 12 వరకు జరగనున్నాయి. ఈ మేరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై టిటిడి దృష్టి సారించింది. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లకు సన్నద్ధం అయ్యింది. ప్రత్యేక దర్శనాలు, అర్జిత సేవాలను రద్దు చేయనుంది. తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఇక రెండు నెలలు మాత్రమే సమయం ఉండటంతో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అధికార యంత్రాంగం తో సమీక్ష నిర్వహించారు. అత్యంత వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్లో జరిగిన మొదటి సమీక్ష సమావేశంలో శ్రీవారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఇంజినీరింగ్ పనులు, వాహనాల ఫిట్నెస్, లడ్డూ బఫర్ స్టాక్, అన్నప్రసాదం, దర్శనం, వసతి, కళా బృందాల కార్యక్రమాలు, ఉద్యానవన శాఖ, ట్రాన్స్ పోర్ట్, కళ్యాణ కట్ట, గోశాల, శ్రీవారి సేవకులు, భద్రతా ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3 న అంకురార్పణ జరగనుండగా అక్టోబర్ 4న ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 8న గరుడసేవ, అక్టోబర్ 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, అక్టోబర్ 12న చక్రస్నానం నిర్వహిస్తారు. ఇక వాహన సేవలు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానున్నాయి.

## శ్రీసిటీ తరహాలో ఇండస్ట్రియల్ జోన్లు

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజు, కమిషనర్ శ్రీధర్తో పాటు అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి ఆరా తీశారు. భూముల విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్తో పారిశ్రామికవేత్తలకు పాజిటివ్ సంకేతం ఇప్పటికే వెళ్లిందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని.. ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అధికారులకు తెలియజేశారు. ల్యాండ్ రేట్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలన్నీ ఒక కొలిక్కి తీసుకురావాలన్నారు. శ్రీసిటీ తరహాలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలని మంత్రి టి.జి భరత్ సూచించారు. త్వరలోనే విజయవాడ, విశాఖతోపాటు ఇతర ఇండస్ట్రియల్ జోన్లను సందర్శిస్తానని చెప్పారు. ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధిలో కింది స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జెడ్.ఎంలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జునుడి సేవలో

## నారా భువనేశ్వరి..

- పరమ శివుడికి రుద్రాభిషేకం
- స్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు



శ్రీశైలం ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న నారా భువనేశ్వరికి ఆలయ ఈవో పెద్దిరాజు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అర్చక స్వాములు స్వామి అమ్మవార్ల విభూతి తిలకం భువనేశ్వరికి అందించగా, నుదిటిన తిలకధారణ చేసుకున్న భువనేశ్వరి రాజగోపురం ముందు బాగంలోని ధ్వజ స్థంభానికి నమస్కరించారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో స్వామివారికి రుద్రభిషేకం నిర్వహించారు. భ్రమరాంభాదేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఏఈవో హరిదాస్ స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. అర్చకులు వేదపండితులు వేదాశీర్వచనలు చేసి తీర్థప్రసాదాలనిచ్చి దీవించారు.

### అమరావతి రైతులకు ఇచ్చే కౌలు, పింఛన్లు

## మరో ఐదేళ్లపాటు పొడిగింపు



ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి ఇస్తున్న వార్షిక కౌలును, రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లపాటు పొడిగించేలా సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబందించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో సీఆర్డీఏలో పనిచేసేందుకు 778 మంది ఉద్యోగులను నియమించడం జరిగిందని, ప్రస్తుతం వారిలో 249 మంది మాత్రమే ఉన్నారని, ఇప్పుడు మిగిలిన వారిని కూడా తీసుకునేందుకు అనుమతించడం జరిగిందన్నారు. సీఆర్డీఏలో గతంలో 47 మంది కన్సల్టెంట్లు ఉండే వారని, వారిలో 15 కన్సల్టెన్సీల పనులు పూర్తి కావడంతో మిగిలిన 32 మంది కన్సల్టెంట్లను ఇప్పుడు తీసుకోవడానికి అథార్టీ నిర్ణయించిందన్నారు. గతంలో తమ ప్రభుత్వం 8,352.69 చదరపు కిలో మీటర్ల పరిధిలో సీఆర్డీఏ ఉండేలా నిర్ణయించడం జరిగిందని, ఆ పరిధిని గత ప్రభుత్వం 6993.24 చదరపు కిలో మీటర్లకు కుదించిందన్నారు. అయితే పాత విధానం మేరకు ఆ పరిధి ఉండాలని అథార్టీలో నిర్ణయించడం జరిగిందన్నారు. సీర్డీఏ నుండి ఎక్కువ భాగం తీసేసి పల్నాడు, బాపట్ల అథారిటీలు చేయడం జరిగిందని, అయితే ఆ అథారిటీలు ఉంటాయని, వాటిలోని సీఆర్డీఏ భాగాన్ని వెనక్కి తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్ల ఉండేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందించడం జరిగిందన్నారు.

అయితే ఇందులో 54 చదరపు కిలోమీటర్లు గల నాలుగు గ్రామాలను మంగళగిరి మున్సిఫల్ కార్పొరేషన్ లో కలపడం జరిగిందన్నారు. ఈ 54 చదరపు కిలోమీటర్లను తిరిగి కోర్ క్యాపిటల్ సిటీలో కలుపుతూ మొత్తం 217 చదరపు కిలోమీటర్ల పరిధిగా కోర్ క్యాపిటల్ సిటీని నిర్ణయించడమైందన్నారు. సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయంతీసుకున్నట్లు తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం సెంట్రల్ డివైడర్తో నాలుగు లేన్ల కరకట్ట రోడ్ నిర్మాణాన్ని ప్రతిపాదిస్తే, గత ప్రభుత్వం ఆ రోడ్డును రెండు లేన్లకు కుదించిందన్నారు. గతంలో నిర్ణయించినట్లుగానే కరకట్ట రోడ్డును నాలుగు లేన్ల నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టేందుకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే, అంత వరకు కరకట్ట రోడ్ నిర్మాణం ఉంటుందన్నారు. 217 చదరపు కిలోమీటర్ల కోర్ క్యాపిటల్ సిటీలో తూర్పు నుండి పడమరకి ఒక రహదారి గ్రిడ్ ను ఏర్పాటు చేసి దాన్ని జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే ఆ రహదారి గ్రిడ్ కు అనుసందానంగా ప్రతి కిలో మీటర్ కు ఉండే రోడ్లలో ఈ–5,11,13,15 రోడ్లను కూడా జాతీయ రహదారికి అనుసందానం చేయాలనే నిర్ణయాన్ని నేడు తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్లు, వెస్ట్రన్ బైపాస్ రోడ్డు వస్తున్నాయని, ఇప్పటికే చేపట్టిన ఈస్ట్రన్ బైపాస్ రోడ్డు త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. వీటన్నింటినీ అనుసందానం చేస్తూ కృష్ణా నదిపై ఆరు ఐకాన్ బ్రిడ్జిలు వస్తున్నాయని తెలిపారు. రాజధానిలో భూములు కేటాయించిన సంస్థలకు తమ కార్యలయాలు ఏర్పాటు చేసేందుకే మరో రెండేళ్ల పాటు గడువు పొడిగించడం జరిగిందన్నారు. అమరావతి ప్రాంతంలో దాదాపు 130 సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం వారి పరిస్థితి ఏమిటని తెలుసుకునేందుకు సీఆర్డీఏ కమిషనర్ ఇప్పటికే వారితో చర్చలు జరపడం జరిగిందన్నారు. త్వరలో తాము కూడా భూములు తీసుకున్న సంస్థలతో సంప్రదింపులు జరపనున్నట్లు మంత్రి తెలిపారు. బిట్స్ పిలానీ వంటి సంస్థలను కూడా రాజధాని ప్రాంతానికి తీసుకు వచ్చేలా ప్రయత్నించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలను కూడా రాజధాని ప్రాంతంలో నిర్మించేలా చూడాలని రాష్ట్ర ఎంపీలు అందరికి సంస్థల వారీగా బాధ్యలను అప్పగించడం జరిగిందన్నారు. ఆర్–5 జోన్ విషయం కోర్టు పరిధిలో ఉన్న నేపథ్యంలో లీగల్ గా స్టడీ చేయమని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. అమరావతి పరిధిలో నవ నగరాలు కూడా ఉంటాయని తెలిపారు. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును కూడా తిరిగి ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అమరావతిలో నిలిచిన కట్టడాల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు హైద్రాబాదు, చెన్నై ఐ.ఐ.టి. నిపుణులకు అప్పగించడం జరిగిందన్నారు. నేడు హైద్రాబాదు ఐ.ఐ.టి. నిపుణులు అమరావతిలో పర్యటించి అధికారులు, ఎమ్ఎల్యేలు, ఎమ్ఎల్సీ, ఎన్జీవోలు, నాలుగో తరగతి నివాస సముదాయాల నిర్మాణాల సామర్థ్యాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. బహుశా శనివారం నాడు చెన్నై ఐ.ఐ.టి. నిపుణుల అమరావతిలో పర్యటించి అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల నిర్మాణాల సామర్థ్యాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు.

### తిరుమలకు కాలినడకన అనంతపురం

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన అనుచరులతో తిరుమలకు కాలినడకన బయలుదేరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మనో ధైర్యం ప్రసాదించేలా శ్రీ వారు ఆశీస్సులు ఇవ్వాలని, స్వామి వారిని మొక్కుకుంటూ అలిపిరి నుంచి కాలినడక ప్రారంభమయ్యారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న రాష్ట్రం పురోభివృద్ధి సాధించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడపటానికి శ్రీవారి కురుణా కటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. ఈ మేరకు స్వామివారి దర్శనానికి తిరుమల బయలుదేరారు.

## 1350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ కార్యాచరణకు ప్రణాళిక

- పర్యావరణ క్లియరెన్స్ మంజూరుకు కేంద్ర పర్యావరణ శాఖకు నిపుణుల కమిటీ సిఫార్సు
- ప్రాజెక్టు వ్యయం దాదాపు రూ. 7,380 కోట్లు
- పీక్ అవర్స్లో రోజుకు 10 మిలియన్ యూనిట్లు అందుబాటులో ఉంటుందని అంచనా
- గ్రిడ్ను స్థిరంగా ఉంచేందుకు, అందుబాటులో ఉన్న ఉత్తమ పంపు స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటుకు చర్యలు
- ఏపీ జెన్కో ఎండీ కెవీఎన్ చక్రధర్ బాబు



సూర్యప్రతినిధి, ఒంగోలు : రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఎగువ సీలేరు వద్ద 1350 మెగావాట్ల పంపు స్టోరేజీ ప్రాజెక్టును స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీజెన్కో)కు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిపుణుల కమిటీ (ఈఏసీ– ఎన్విరాన్మెంట్ అసెస్మెంట్ కమిటీ) పర్యావరణ క్లియరెన్స్ మంజూరు కోసం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సిఫార్సు చేసిందని ఏపీజెన్కో ఎండీ కెవీఎన్ చక్రధర్ బాబు వెల్లడించారు. విద్యుత్ గ్రిడ్ను స్థిరంగా ఉంచడంలోనూ, అధిక వ్యయంతో ఇతర వనరుల నుండి విద్యుత్ కొనుగోలు చేయకుండా, గరిష్ట విద్యుత్ డిమాండ్ను అందుకోవడంలోనూ ఈ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. 1350 ఎండబ్ల్యూ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ప శనివారం ఏపీ జెన్కో అధికారులతో వర్చువల్ సమావేశంలో ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్ కెవీ ఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ను అందుకునేందుకు దోహద పడటమే కాకుండా ప్రధాన మంత్రి 100 రోజుల కార్యక్రమంలో ఈ ప్రాజెక్ట్ చేర్చబడినందున ఈ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టను యుద్ధ ప్రాతిపదికన అమలు చేసేందుకు ముందస్తుగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఎండీ జెన్కో ఆదేశించారు.

డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) ప్రకారం 1350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ వ్యయం దాదాపు రూ 7,380 కోట్లుగా అంచనా వేశారని, ఈ ప్రాజెక్ట్ నుండి పీక్ అవర్స్లో రోజుకు 10 మిలియన్ యూనిట్లు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. 1350 మెగావాట్ల ప్రాజెక్టును ప్రారంభించడంలో అమూల్యమైన సహకారం అందించినందుకు ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్కు కృతజ్ఞతలు తెలిపారు. 1350 మెగావాట్ల పంప్ స్టోరేజీ ప్రాజెక్ట్కు టెక్నో ఎకనామిక్ కన కరెన్సును సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆమోదించిందని, ఏపీజెన్కోకు అవసరమైన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు సమర్పించిందని ఆయన తెలిపారు. ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీకి ఏపీలో రోజుకు 260 మిలియన్ యూనిట్ల గరిష్ట డిమాండ్ను అందుకునేందుకు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ స్థాపించాల్సిన అవసరాన్ని వివరించినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పవర్ ప్లాంట్ల గురించి, సీలేరు కాంప్లెక్స్ ప్రతిపాదిత పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును స్థాపించడానికి అవసరమైన ఇన్పుట్లు, క్లియరెన్స్ను ట్రాన్స్మిషన్ సిస్టమ్ లభ్యత గురించి వివరించినట్లు ఏపీజెన్కో ఎండీ తెలిపారు. పంప్డ్ స్టోరేజ ప్రాజెక్ట్ చుట్టుపక్కల గ్రామాల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలకు సంబంధించి వివిధ సిఆర్ఎస్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) చర్యలపై ప్రాజెక్ట్ నిర్వహణ, నిర్మాణ సమయంలో వివిధ పర్యావరణ నిర్వహణ ప్రణాళికల కోసం కేటాయించిన బడ్జెట్ వివరాలతో పాటు నిర్వహించిన పర్యావరణ అధ్యయనాలు, అటవీ భూమి క్లియరెన్స్ వంటి వాటి గురించి కూడా నిపుణుల కమిటీ అంచనా వేసినట్లు తెలిపారు. కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ (ఈఏసి) ప్రతిపాదిత పర్యావరణ నిర్వహణ చర్యలు, నిబంధనలు, స్థానిక ప్రాంత అభివృద్ధి పునరుత్పాదక వ్యవస్థను స్థాపించడానికి ఏపీ జెన్కో చూపిన చొరవ పట్ల కమిటీ సంతృప్తిని వ్యక్తం చేసిందని ఆయన తెలిపారు. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్రాజెక్టు అమల్లో ఉన్నందున, అండర్ డ్రాయల్, ఓవర్ డ్రాయల్ పవర్ యొక్క ఈ అడ్డంకిని సరిచేయవచ్చని ఎండీ ఏపీ జెన్కో తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి హైడల్ డైరెక్టర్ ఎం. సుజయ కుమార్, చీఫ్ ఇంజనీర్లు వై. కోటేశ్వరరావు, జీఎం వాసుదేవరావు, ఎస్ఈలు పి. రవీంద్రారెడ్డి, ఎల్. స్వామి నాయుడు, బీ, చంద్రశేఖర రెడ్డి, ఏపీ జెన్కో ఇతర సీనియర్ ఇంజనీర్లు వర్చువల్గా పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు సేవల్లో భద్రతకు ప్రాధాన్యత

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా సహకార బ్యాంకు సేవల్లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇటీవల సహకార బ్యాంకు సేవల్లో కొంత జాప్యం జరిగిన అంశంపై రాష్ట్ర ఉన్నతాధికారులతో మంత్రి గారు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఖాతాదారుల లావాదేవీల భద్రత మరియు సమగ్రతను కాపాడేందుకు భద్రతా విభాగం, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సేవల్లో తాత్కాలి జాప్యం తప్పలేదని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపు ఛానల్స్, ఆర్టీజీఎస్ , నెఫ్ట్ సేవల్లో తాత్కాలిక నిలిపివేత వలన ఎటువంటి నష్టం వాటిల్లలేదని వెల్లడించారు. ఈ చర్య సహకార బ్యాంకుల ఖాతాదారుల ప్రయోజనాలు మరియు ఐటి మౌలిక సదుపాయాలను రక్షించడానికి అమలు చేయబడిందని, ఇప్పుడు డిజిటల్ చెల్లింపు ఛానల్స్ పూర్తిగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనల నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

## అగ్రరాజ్యాధినేతగా కమల హారిస్ గెలుపు సాధ్యమా?

248-ఏండ్ల అమెరికా చరిత్రలో ఇప్పటి వరకు మహిళా అధ్యక్షురాలుగా ఎవ్వరూ గెలవలేదు. 2008, 2016 ఎన్నికల్లో పోటీ చేసిన హిల్లరీ క్లింటన్ అధ్యక్షురాలిగా ఎన్నిక కాలేదు. 4-ఏండ్ల క్రితం తొలి మహిళగా ఉపాధ్యక్ష పదవికి కమల హారిస్ ఎన్నిక కావడం విశేషం. వృద్ధాప్యం కారణంగా అధ్యక్ష రేసు నుంచి జో బైడెన్ స్వచ్ఛందంగా తప్పుకున్న తర్వాత కమల హారిస్ అభ్యర్థిత్వం బలపడడమే కాకుండా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్ క్లింటన్ పాటు స్పీకర్ నాన్సీ పెలోసి లాంటి పలువురు హారిస్ వెంట నిలబడడంతో డెమొక్రటిక్ అభ్యర్థిగా మెజారిటీ ఓటర్ల అభిమానాన్ని, సపోర్టును పొంది అధికారికంగా ప్రకటించడం జరిగింది. 20 అక్టోబర్ 1964న కాలిఫోర్నియాలో సైంటిస్ట్ డా: శ్యామల గోపాలన్(ఇండియన్)-జమైకాకు చెందిన ఎకనమిక్స్ ప్రొఫెసర్ డా: డోనాల్డ్ జె హారిస్ దంపతులకు జన్మించారు కమల దేవి. ఏడేళ్ల తర్వాత తల్లితండ్రులు విడాకులు తీసుకున్నాక తల్లి సంరక్షణలో చదువులు కొనసాగించారు. పాఠశాల విద్య తర్వాత హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్ డిగ్రీ, కాలిఫోర్నియా యూనివర్సిటీ నుంచి న్యాయ పట్టాను పొంది జిల్లా అటార్నీ, సిటీ అటార్నీ, డిప్యూటీ అటార్నీ జనరల్, అటార్నీ జనరల్ ఆఫ్ కాలిఫోర్నియాగా సేవలు అందించింది. అమెరికాలోని అత్యంత శక్తివంతమైన 20 మహిళలు, 100 అత్యంత ప్రభావితమైన నల్లజాతి అమెరికన్ మహిళల జాబితాల్లో చోటు దక్కించుతుంది. 2014లో డగ్లస్ ఎం హాఫ్ను వివాహమాడారు. 2017లో కాలిఫోర్నియా నుంచి సెనేటర్గా, 2021 నుంచి ఉపాధ్యక్షురాలిగా సేవలు అందించారు. 05 నవంబర్ 2024న జరుగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో డెమొక్రాటిక్ అభ్యర్థిగా తన సత్తా నిరూపించుకోనున్నారు. 05 నవంబర్ 2024 జరగనున్న ఎన్నికల్లో కమల హారిస్ విజేతగా నిలిస్తే అమెరికా చరిత్రలో తొలి అధ్యక్షురాలిగా రికార్డు సృష్టించబడుతుంది. భారత సంతతికి చెందిన కమల హారిస్ అభ్యర్థిత్వానికి పలు అనుకూలతలతో పాటు కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. ఉపాధ్యక్షురాలిగా సేవలందించిన పాలన అనుభవంతో పాటు తన విద్యార్హతలు కూడా తనకు అనుకూలంగా నిలుస్తున్నాయి. తొలి మహిళా అధ్యక్షురాలిగా పని చేసే అవకాశం, నల్లజాతి ప్రతినిధిగా నిలవడం కూడా కమలకు బలాన్ని చేకూర్చనున్నాయి. మైనారిటీ వర్గాలు, ఇంకా నిర్ణయం తీసుకోని తటస్థ యువత, ముఖ్యంగా మహిళలు కూడా కమల విజయావకాశాలకు తోడు కానున్నాయి. జో బైడెన్ ప్రభుత్వంలో బలమైన పాలకురాలిగా అధ్యక్షుడి వెంట నడవడం కూడా నేడు ఓట్లను రాల్చవచ్చు. అమెరికా తొలి నల్లజాతి అధ్యక్షుడు ఒబామా, తొలి కాథలిక్ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీలు కమల హారిస్కు ఆదర్శంగా నిలువనున్నారు. తన ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్ వయస్సు 78 ఏండ్లు కావడం కూడా 59 ఏండ్ల కమల హారిస్కు అనుకూలంగా మారనుందని విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు. కమల అనుభవాన్ని వివరిస్తూ ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోని ఓటర్ల మనోగతాన్ని తన వైపు మార్చుతునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎన్నికల్లో కమల అభ్యర్థిత్వం చర్చకు రాగానే ఒకే వారం వ్యవధిలో 17,000 మంది స్వచ్ఛంద పౌరుల నుంచి ఎన్నికల కోసం 200 మిలియన్ డాలర్ల విరాళాలు అదనంగా అందడం, మరి కొంత మంది క్యూలో నిలవడం కూడా కమల గెలుపుకు అనుకూలంగా మారుతున్నాయి. కమల రాజకీయ జీవితం ఆసాంతం సిలికాన్ వ్యాలీతో బలమైన బంధాన్ని కలిగి ఉండడం ప్రత్యేక ఆకర్షణ కానుంది. కమల హారిస్ అధ్యక్షురాలిగా నిలువడంతో తన ఉపాధ్యక్ష పదవికి ఎంపిక చేసుకునే అభ్యర్థి వ్యక్తిత్వం కూడా తన గెలుపుకు సహకరించనుంది. డెమొక్రటిక్ అభిమానుల పూర్తి సహకారంతో పాటు నాన్-అమెరికన్ ఆరిజిన్ ఓటర్లు కూడా కమల వెంట నడవ వచ్చు. బైడెన్ స్వచ్ఛందంగా తప్పుకోవడం పట్ల సంతోషంగా ఉన్న మెజారిటీ అమెరికన్లు కమల వెంట నిలవవచ్చని నమ్ముతున్నారు. ట్రంప్పై జరిగిన హత్యాయత్నంతో జనించిన అపార సానుభూతి కూడా హారిస్కు వ్యతిరేకంగా నిలువనున్నాయి. తటస్థ ఓటర్ల నాడిని తెలుసుకొని ఓటు పొందడానికి సరైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. మెజారిటీ శ్వేతజాతేతర మైనారిటీ వర్గాల ఓటర్లు కమలకు బాసటగా నిలువనున్నట్లు తెలుస్తున్నది. పోటీ గట్టిగా ఉన్నది. గతంలో బైడెన్కు 43 శాతం, ట్రంప్కు 45 శాతం ఓటర్ల సపోర్టు ఉందనే సర్వే ఫలితాలు నేడు ట్రంప్ పక్షాన 47 శాతం, కమల పక్షాన 45 శాతంగా ఉండడం గమనించారు. కాని ఓటరు నాడీ రోజు రోజుకు కమల పక్షాన నిలుస్తున్నది. రానున్న 100 రోజుల్లో కమల హారిస్ డెమొక్రాట్లు ఐక్యతతో నిలబడి, తటస్థ ఓటర్లతో పాటు కన్జర్వేటర్లను కూడా ప్రభావితం చేయడంలో సఫలమైతే కమల గెలుపు సులభం కావచ్చని అంచనా వేస్తున్నారు. కమల హారిస్ నల్లజాతి దక్షిణ ఏసియా ప్రాంత అభ్యర్థి కావడం కూడా ట్రంప్ ప్రచారాస్త్రంగా నిలువనుంది. రాజకీయ అనుభవం అంతగా లేని కమల హారిస్ అధ్యక్షురాలిగా విఫలం అవుతుందనే డొనాల్డ్ ట్రంప్ వాక్కులను కూడా డెమొక్రాట్లు దృష్టిలో పెట్టుకోవాలి. కమల హారిస్పై చక్కర్లు కొడుతున్న వ్యక్తిగత అంశాలు తనకు ప్రతికూలంగా నిలువనున్నాయి. కమల హారిస్ లక్ష్యాలు కఠినమైనవి, ఉన్నతమైనవి. సమయం పరిమితంగా ఉంది. పోటీ గట్టిగా ఉండవచ్చు. ప్రత్యర్థి అమెరికన్లను రెచ్చగొట్టవచ్చు. నల్లజాతి వారంటూ చులకన చేయవచ్చు. అమెరికా భవిష్యత్తును ఒక నాన్-వైట్ అభ్యర్థి చేతిలో పెట్టవద్దని ట్రంప్ మైకుల్లో ఊదరగొట్టవచ్చు. గత 48 గంటల్లో నిర్వహించిన సర్వేల ప్రకారం ట్రంప్ కన్న కమల హారిస్ కొంత ముందంజలో ఉన్నట్లు (46 శాతం కమల వైపు, 44 శాతం ట్రంప్ వైపు), దినదినం తన అభ్యర్థిత్వం బలపడుతున్నట్లు తెలుస్తున్నది. బైడెన్ అభ్యర్థిత్వంతో పోల్చితే కమల అభ్యర్థిత్వాన్ని అధికులు ఇష్టపడుతున్నట్లు స్పష్టం అవుతున్నది. న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం అమెరికన్ అధ్యక్షురాలిగా కమల హారిస్ ఎన్నిక కావచ్చని, ఆమె "కఠిన పోరాట యోధురాలి"గా ఖ్యాతిని పొందారని తెలుస్తున్నది.

# ఎస్సీ వర్గీకరణ వెనర్స్ రాజ్యాధికారం

● ఆయా జనాభా దగ్గ వాటా కేటాయించాలన్నది ప్రజాస్వామ్య బద్ధమైన డిమాండ్ ● భారతదేశ జనాభాలో ఎస్సీలు దాదాపుగా 20 శాతం తెలంగాణ రాష్ట్రంలో 18-20 శాతం ఉన్న ఎస్సీ లు ● ఎక్కువగా ఉన్న మాదిగలకి 11 నుండి 12% రిజర్వేషన్లు కి అభ్యర్థన ● ప్రభుత్వ విద్యా, ఉద్యోగ రంగాల్లో ఎస్సీల్లో కొన్ని సామాజిక వర్గాలకే ప్రాధాన్యం

బి పుల్లెంల గణేష్
9553041549



భారతీయ సామాజిక వ్యవస్థలో కులానికి ఉన్న ప్రాధాన్యత ఏంటో జగమెరిగిన సత్యం. భారతీయ సామాజిక వ్యవస్థలో వర్ణ వ్యవస్థ తదనంతరం కులాలుగా విభజితమైనది. ఐతే కొంతమంది అప్రజాస్వామికవాదులు విభేదించిన భారతదేశంలో సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అభివృద్ధి పథంలో ఉన్నది 10% ఉన్న అగ్రకులాలు ఐతే అన్ని రంగాల్లో వెనుకబాటుకి గురవుతున్నది 90% బీసీ ఎస్సీ ఎస్టీ లేనని ఒప్పుకోక తప్పదు. ఐతే మొన్న సుప్రీంకోర్టు ధర్మసనం ప్రధాన న్యాయమూర్తి డివై. చంద్రచూడ్ ఆధ్వర్యంలో 7 బెంచ్ న్యాయమూర్తులలో ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకోవలసిన అవసరత సత్యమేనని ఆరుగురు న్యాయమూర్తులు సమర్థించగా, జస్టిస్ బేలా యం త్రివేది వ్యతిరేకించారు.

పాత పద్ధతుల వలె మాదిగ,ఇతర ఉప కూలకు 7% రిజర్వేషన్లు, మాల, ఇతర ఉప కులాలకు 6% రిజర్వేషన్లు కేటాయిస్తే, నేడు ఆయా కులాల జనాభా పెరిగిన అందున ఎస్సి లో ఎక్కువగా ఉన్న మాదిగలు నష్టపోతారని ఆయా కులాల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ లో ఎక్కువగా ఉన్న మాదిగలకి 11 నుండి 12% రిజర్వేషన్లు కేటాయించాలని మిగతా ఉప సంఘాలకి ఆయా జనాభా దగ్గ వాటా కేటాయించాలని ప్రజాస్వామ్య బద్ధమైన డిమాండ్ ని కోరుకుంటున్నారు.

తద్వారానే ఎస్సీ ల్లోని అన్ని కులాలకు సమన్యాయం జరుగుతదని ఆయా కులాల మేధావులు, కుల సంఘాల నాయకులు భావిస్తున్నారు. భారతదేశ మొత్తం జనాభాలో ఎస్సీలు దాదాపుగా 20 శాతం ఉండడం, తెలంగాణ రాష్ట్రానికి వస్తే 18బి20 శాతం ఎస్సి లు ఉండగా అందులో మాదిగలు యాభై లక్షల పైగా, మాలలు 30 లక్షలు, ఎస్సి ఉప కులాలతో సహా మొత్తంగా దాదాపు తొంభై లక్షల నుండి ఒక కోటి వరకు ఎస్సి జనాభా ఉండటం గమనర్హం.

అయితే ఈ ఎస్సీల్లో కూడా భారత రాజ్యాంగం ఏర్పడిన సమయం నుండి రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ విద్యా, ఉద్యోగ రంగాల్లో ఎస్సీల్లో కొన్ని సామాజిక వర్గాలే ఎక్కువ లబ్ది పొందుతున్నాయని మరెన్నో ఉపకులాలు అనేక విధాలుగా వెనుకబాటు గురవుతున్నారని ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మూడు దశాబ్దాలుగా జరుగుతున్నది అయితే ఈ ఎస్సీ వర్గీకరణ మూలంగా పొందే ముఖ్యమైన ప్రయోజనాలు ఏంటంటే ఎస్సీ సామాజిక వర్గాల్లో బాగా వెనుకబాటుకి గురవుతున్న ఉప కులాలకి ఈ యొక్క ఉప వర్గీకరణ ద్వారా రాజ్యాంగబద్ధమైన హక్కులని ప్రభుత్వ విద్యా,ఉద్యోగ రంగాల్లో పొందవచ్చును. అయితే దేశంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ లు గమనించవలసిన విషయం ఏంటంటే ఎస్సీ ఉపవర్గీకరణ తో ప్రభుత్వ విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ పొందడం ద్వారా మాత్రమే ఆయా కులాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని ఒప్పుకోలేము. ఎందుకంటే దేశంలో మరియు రాష్ట్రంలో రాజ్యాధికారంలో ఉన్న కులాలు మాత్రమే అన్ని రంగాల్లో గొప్పగా అభివృద్ధి చెందుతున్నాయని నిరూపణ కాపాడుతున్నది. అందుకే భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ %జూశీశ్రీఱఝశ్రీ జూశీషవతీ అర్ ష్ట్రవ ఝుర్వతీ నెవ, ఎఎ ఖ్షఅష్ట్ర ఎశీబ ఝఅ శీజూవఅ ముఏష్ట్ర ఖఅఎ వజవతీఎ శ్రీశీబఎ౧%(అణగారిన వర్గాల సకల సమస్యలకు రాజ్యాధికారమే అంతిమ పరిష్కరం) అన్నారు. అంటే ఇక్కడ అర్థం చేసుకోవాల్సిన విషయం ఏమిటంటే రాజ్యాధికారంలో ఉన్న కులాలు మాత్రమే సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అభివృద్ధి చెంది అల్పులైన వారికి సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారు.

ఇగో అందుకే అంబేద్కర్ చెప్పిన రాజ్యాధికారమే అంతిమ పరిష్కారమనే సూత్రాన్ని గ్రహించిన మాన్యశ్రీ కాన్షీరాం ఉత్తరప్రదేశ్ వేదికగా దాదాపు 20 ఏళ్ల పాటు సామాజిక రాజకీయ సాంస్కృతిక పోరాటం చేసి దళితుల నాయకత్వంలో రాజ్యాధికారాన్ని సాధించాడు. మరి తెలంగాణ వేదికగా మెజార్టీ ప్రజల రాజ్యాధికారం కోసం ఎంత మంది పోరాటం చేస్తున్నారో మేధావులు, విద్యావంతులు గ్రహించాల్సిన సత్యం. ఇగో ఆ అంబేద్కర్, కాన్షీరాం లు చూయించిన రాజ్యాధికార పోరుబాటలో తెలంగాణ కేంద్రంగా ధర్మ సమాజ్ పార్టీ(డిఎస్పి) వ్యవస్థాపక అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ ఒకపక్క ప్రజాస్వామ్య బద్ధమైన ఎస్సీ ఉప వర్గీకరణ అంశాన్ని సమర్థిస్తూనే మరోపక్క బడుగు బలహీన వర్గాల జీవితాలు గొప్పగా మెరుగుపడాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు పరిపాలిస్తేనే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తన సాధ్యమని గ్రహించి డా.విశారదన్ మహరాజ్ 2009 సంవత్సరం నుండి నేటి వరకు అలుపెరగకుండా మెజార్టీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్నారని విషయాన్ని మేధావులు, విద్యావంతులు గ్రహించాలి.


ఎందుకంటే దేశ పరిపాలన ఏ విధంగా కొనసాగలో దిక్సూచి వలె భారత రాజ్యాంగం అందించిన అంబేద్కర్ తన స్వగృహానికి "రాజ గృహ" అనే పేరు పెట్టుకున్నాడు. అందుకే తాను అగ్రవర్ణాలతో పోరాడి అణగారిన వర్గాలకి కూడా ఓటు హక్కును సాధించిన మరుక్షణమే అణగారిన సమాజంతో ఈ విధంగా చెప్పాడు ఓ నా అణగారిన సమాజమా మీరు తరతరాలుగా అగ్రవర్ణ సమాజం చేత అన్ని విధాలుగా అనచివేతకి గురవుతున్నారు కాబట్టి మీకు ఓటు అనే వజ్రాఆయుధాన్ని ఇచ్చాను. ఇకపై ఆ ఓటుని మీ స్వప్రయోజనాల కోసం వేసుకొని ఈ దేశానికె రాజులుగా,నాయకులుగా, పాలకులు కాబోతున్నారని మీ గుడిసెల్లో ఉన్న గోడలపై రాసుకోమ్మని అణగారిన సమాజానికి సందేశాన్ని ఇచ్చాడు.

మరి అంబేద్కర్ చెప్పిన మార్గంలో నేడు ఆ మెజార్టీ ప్రజలు వెళ్తున్నారా లేదా అనేది స్వీయ ప్రశ్న వేసుకొని ఇకనైనా మెజార్టీ ప్రజలైన బీసీ, ఎస్సి, ఎస్టీ లు రాజ్యాధికార పోరాటం చేయకుంటే మళ్లీ పది శాతం లేని పాలక వర్గాలైన అగ్రకుల సమాజం ఇచ్చే సంక్షేమ పథకాల కోసమే ఎదురు చూడాల్సిన పరిస్థితి తప్పదు. అలాకాకుండా ఈ ఎస్సీ ఉప వర్గీకరణ ద్వారా ప్రభుత్వ విద్య, ఉద్యోగ రంగాల్లో లబ్ధి పొందుతూ వాటితోనే ఆత్మసంతృప్తి చెందకుండా రాజకీయ పోరాటం కూడా చేసినట్లయితే 10% లేని అగ్రకుల సమాజం వలె 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లు కూడా సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అభివృద్ధి చెందుతారని సత్యాన్ని గ్రహించాల్సిన అవసరత ఉన్నది. ఎందుకంటే రాజ్యాధికార రుచి ఎలా ఉంటుందో తతరలుగా పాలక వర్గాలైన అగ్రకుల నాయకులని చూసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 90% శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు కూడా రాజకీయ పోరాటం చేసి రాజ్య సింహాసనం మీద కూర్చున్నప్పుడు మాత్రమే అంతిమ గమ్యాన్ని చేరినట్టు తప్ప,ఒక్క ప్రభుత్వ విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ ద్వారా లబ్ధి పొందుతూ ఎన్నికల సమయంలో అదే అగ్రకుల పార్టీ నాయకులని తమ భుజాన మోయడమే సంప్రదాయంగా పెట్టుకుంటే లక్షల కోట్ల జనాభా ఉండి కూడా జనాభా దామాషా ప్రకారం బీసీ,ఎస్సి,ఎస్టీ లు నాయకులు కాకుంటే బానిసత్వాన్ని ఎంజాయ్ చేయడమే అవుతాది. అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా మాలలు ఎక్కువ లబ్ధి పొందుతున్నరు, మాదిగలు తక్కువ లబ్ది పొందుతున్నారు. ఇతర ఎస్సి ఉప కులాలకు ఎలాంటి న్యాయం జరగడం లేదు అనే చిన్న సమస్యలని ఆయా మాల మాదిగ ఉపసంఘాల నాయకులు సమన్వయపరచుకొని అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యంగా భావించాలి తప్ప, ప్రభుత్వ విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం తమలో తాము ఎస్సీ కులాలు కొట్లాడితే ఫలితం శూన్యమని భావించాలి. అంబేద్కర్ కోరుకున్న విధంగా మెజార్టీ ప్రజలు పాలకులు కాకుంటే అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారానే లబ్ధి పొంది ఆయన మార్గంలో నడవని వారు ఒక విధంగా ద్రోహులుగా మిగిలిపోతారనే సత్యాన్ని అంగీకరించక తప్పదు. అంతిమంగా మెజార్టీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీ లు కొంత ఆదాయ, అసమానతలని దూరం చేసే రిజర్వేషన్లు ద్వారానే సంతృప్తి పొందకుండా పాలకులు కాడమే అంబేద్కర్ కి ఇచ్చే ఘనమైన నివాలని అణగారిన వర్గాల నాయకులు,మేధావులు, విద్యావంతులు,సామాన్యులు గ్రహించాలి.

# జనాభా లెక్కలతోనే అభివృద్ధి - సంక్షేమం


● మానవ వనరులను అందించడంలో జనాభా దే బహుముఖ పాత్ర ● 'ఆర్థిక అసమానతలు ఆదాయ అసమానతలు స్త్రీ 'పురుష అసమానతలపై స్పష్టత ● కరోనా మహమ్మారి కారణంగా జనాభా లెక్కల సేకరణ ఆలస్యం ● ఎన్నడూ లేని విధంగా 35 కంటే ఎక్కువ సామాజిక ఆర్థిక కొలమానాలు ● జనగణన పైననే జన సంక్షేమం అభివృద్ధి కి ఆధారం

నేదునూరి కనకయ్య
9440245771



దేశ అభివృద్ధికి కావలసిన మానవ వనరులను అందించడంలో దేశ జనాభా బహుముఖ పాత్ర పోషిస్తుంది. జనగణన చట్టం ప్రకారం భారత దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు సేకరిస్తారు.ప్రతి పది ఏళ్ళకు ఒక సారి లెక్కించే జనాభా లెక్కల సేకరణ.వల్ల జనాభా ఎంత మేరకు పెరిగిందో తెలుసుకోవచ్చు. జన గణన ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అభివృద్ధి ప్రణాళిక, అభివృద్ధి పథకాలు ప్రాజెక్టుల నిర్మాణం విద్య వైద్య రంగాల అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుంది. జనాభా లెక్కలు సకాలములో చేపట్టక పోవడం వల్ల పేదరికం' నిరుద్యోగం' ప్రాంతీయ అసమానతలు 'ఆర్థిక అసమానతలు ఆదాయ అసమానతలు స్త్రీ 'పురుష అసమానతలు 'లింగ వివక్ష 'బాల కార్మికులు ' శ్రామికుల వలస వికలాంగుల సంక్షేమం మున్నగు సమస్యల పరిష్కారం పై ప్రత్యక్ష పరోక్ష ప్రభావం ఉంటుంది. జనాభా పెరిగిన దేశం (నిష్పత్తిలో) ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు పెరగక పోవడం వల్ల రాజ్యాంగ లక్ష్యమైన ఆర్థిక న్యాయం పంపిణీ న్యాయం ఎండమావిగానే మారింది. జాతీయ శాంపిల్ సర్వే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఆర్థిక సర్వే మొదలగు కీలక అధ్యయనాలకు జనాభా లెక్కలు కీలకం అయినప్పటికీ జనాభా గణన 3 యేళ్లు ఆలస్యమైంది.కరోనా మహమ్మారి కారణంగా జనాభా లెక్కల సేకరణ ఆలస్యమైంది. పరిస్థితులు చక్కబడినప్పటికి కేంద్ర ప్రభుత్వం జనాభా గణన పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం జనాభా గణన నిర్వహణ పట్ల స్పష్టత ఇవ్వడం లేదు. జనాభా లెక్కలను వాయిదా వేయడం మీద చూపించే శ్రద్ధ నిర్వహణ పట్ల దృష్టి పెట్టని స్థితి నెలకొనడం వల్ల ప్రజా సంక్షేమం అటకెక్కింది. జనాభా గణన బి చరిత్రమన దేశంలో బ్రిటిష్ వారు తొలి జన గణన 1881 సం" లో నిర్వహించారు. బ్రిటిష్ వాళ్ళ పాలన కాలంలో దేశంలో కొన్ని విపత్తులు సంభవించినప్పటికి జనాభా గణన వాయిదా పడలేదు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జనాభా లెక్కలు సేకరించారు .వాయిదా వేయలేదు. దేశంలో 1918 లో దేశవ్యాప్తంగా స్పానిష్ ఫ్లూ ఏర్పడి ప్రజారోగ్యం దెబ్బతిన్న జనగణన ఆగిపోలేదు. 1921 లో రిజిస్ట్రార్ జనరల్ జనాభా లెక్కల కమిషనర్ కార్యాలయం జన గణన సకాలములో పూర్తి చేసింది. 1947 లో దేశ విభజన జరిగి పాకిస్థాన్ భారత దేశంగా విడిపోయినప్పటికీ జనాభా లెక్కలు ఆగిపోలేదు. బ్రిటిష్ వారి నుండి భారతీయులకు అధికార బదిలీ గందరగోళ పరిస్థితులు ఉన్నప్పటికీ 1951 లో జన గణన యదా విధంగా జరిగింది.జనాభా లెక్కలు సేకరణ నిర్వహణకు ఒక సంవత్సరం ముందు నుండే ప్రణాళికలు రూపొందించి ఆ ప్రణాళిక ప్రకారం 2020 ఏప్రిల్ సెప్టెంబర్ మధ్య దేశం లోని అన్ని గృహాలకు వెళ్లి గృహాల లో నివాసం ఉంటున్న వ్యక్తుల వివరాలు సేకరించి తర్వాత సంవత్సరం ఫిబ్రవరిలో దేశము లోని మొత్తం జనాభా లెక్కిస్తారు కాని దేశంలో విజృంభించిన కరోనా మహమ్మారి వల్ల జన కదలిక మీద విధించిన నిబంధనలు అమలు వల్ల జనాభా గణన వీలు పడలేదు. కరోనా అనంతరం జనాభా గణన వాయిదా పడుతూనే వుంది. గతంలో జనాభా గణన సరిగ్గా జరుగలేదని సేకరించిన వివరాలు కచ్చితంగా లేవని జనాభా గణన కొత్త పద్ధతిలో చేపడతామని నూతన సాంకేతిక ఎలక్ట్రానిక్ పద్ధతిలో చేపట్టనున్నట్లు దేశ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడించారు ఈ సారి జనాభా గణనలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా 35 కంటే ఎక్కువ సామాజిక ఆర్థిక కొలమానాల ఆధారంగా జనాభా లెక్కలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జన గణన ఆధారంగా జనాభా రిజిస్టర్ ఎలక్టోరల్ రోల్ రిజిస్టర్ 'ఆధార్ కార్డు రేషన్ కార్డు 'పాస్ పోర్ట్ ' డ్రైవింగ్ లైసెన్స్ కు సంబంధించిన వివరాలను డాటాను అప్డేట్ చేసి నవీకరించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చెప్పడం గమనార్హం.దేశంలో 2024 న లోకసభకు సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి .ఎన్నికల వల్ల జనాభా లెక్కల సేకరణ చేపట్టే అవకాశాలు లేవు. దేశంలో లోక్ సభ 'రాష్ట్ర విధాన సభల్లో మహిళా రిజర్వేషన్ బీసీ రిజర్వేషన్ జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ బలంగా వున్నందున 2027 లో జరిగే జనాభా లెక్కల్లో పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. జనాభా లెక్కల ప్రకారం లోకసభకు రాష్ట్ర విధాన సభలకు ఎస్సీ 'ఎస్టీ 'మహిళా' బీసి రిజర్వేషన్ నిర్ధారించడం లోక్ సభ 'విధాన సభ నియోజక వర్గాల పరిధిని నిర్ణయించడం జరుగుతుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా ప్రవేశ పెట్టే వార్షిక బడ్జెట్ లో ఎస్సీ ఎస్.స్టీల బీ.సీ ల సంక్షేమానికి వ్యవసాయ '' పారిశ్రామిక ' సేవా రంగాలకు నిధుల కేటాయింపు జనాభా నిష్పత్తి ప్రకారం చెయ్యాలి .జన గణన తో ఆర్థిక వ్యవస్థలో వృధి' అభివృద్ధి స్థాయిలను అంచనా వేయవచ్చును. దేశంలో వెనుక బడిన ప్రాంతాలు పర్వత ప్రాంతాల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం జనాభా గణన దిక్సూచి లాగా పనిచేస్తుంది. ప్రభుత్వం జనాభా లెక్కలను నిర్దిష్ట కాలంలో నిర్వహించకపోవడం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి.దొంగ ఓట్ల బెడద ప్రభుత్వం జనాభా లెక్కలను సకాలంలో నిర్వహించి వుంటే జనాభా జాబితా తో ఓటర్ల జాబితాను సరిచుకునేది. దీని వల్ల దొంగ ఓటర్ల బెడద నమోదును అడ్డుకునే అవకాశం ఉండేది. దేశవ్యాప్తంగా అనేక నియోజక.వర్గాలలో ఒకే ఓటరు గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతాల నియోజక వర్గాలలో ఓటర్లుగా నమోదైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ లో నకిలీ ఓటర్లు అధిక సంఖ్యలో రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. ఇంటి నెంబర్ "నో " అనే పేరు మీద వందల ఓటర్లు నమోదు అయినట్లు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరో వైపు నకిలీ ఆధార్ కార్డులు పెరిగి పోతున్నాయి. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ జన్ దన్ ఖాతాలు ఆధార్ కార్డుతో అనుసంధానించడం వల్ల అనేక ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ప్రయోజనాలు అసలు లబ్ధిదారులకు అందడం లేదు. నకిలీ వ్యక్తులు ప్రయోజనం పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో జనాభా లెక్కలు సేకరిస్తే ఇలాంటి నష్టాలను అరికట్టవచ్చును. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అటవీ కొండ ప్రాంతాల్లో నివసించే వారికి ఆధార్ కార్డ్ ను అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా వున్న వారిని అభివృద్ధి సంక్షేమ పథకాలలో భాగస్వాములను చేయాలంటే జనాభా లెక్కలు సేకరించాలి.ఇప్పటికీ దేశంలో 2011లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారమే రేషన్ కార్డులు జారీ చేయడం వల్ల 10 కోట్ల మంది అసలైన లబ్దిదారులు నష్ట పోతున్నారు ఒక అధ్యయనంలో వెల్లడైంది. జనాభా గణన ఆలస్యం అయితే కోట్లాది లబ్ది దారులు నష్టపోయే ప్రమాదం వుంది. ప్రభుత్వం త్వరిత గతిన సకాలములో జనాభా లెక్కలు పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలి. జనగణన పైననే జన సంక్షేమం అభివృద్ధి ఆధారపడి వుంది.

# నరకాలుగా మారుతోన్న నగరాలు



ఢిల్లీ నడిబొడ్డున పేరు మోసిన ఒక కోచింగ్ సెంటర్ లో వరద నీటిలో మునిగి ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. సివిల్ సర్వీసు పరీక్షలకు మంచి కోచింగ్ సెంటర్ గా ఆ సంస్థకు దశాబ్దాల చరిత్ర ఉంది. రాజధాని నగరంలో ఉన్న ఆ సెంటరు నిబంధనలకు వ్యతిరేకంగా భవనం బేస్ మెంట్ లో లైబ్రరీ నిర్వహిస్తోంది. విద్యార్థులు ముగ్గురూ అందులో చిక్కుకుని మరణించిన వారే. ఎన్నో ఆశలతో, ఎంతో ధనం ఫీజుల రూపంలో వెచ్చించి ఆ సంస్థలో చేరిన విద్యార్థులు, సంస్థ నిర్వాహకుల అత్యాశ, అధికారుల అలసత్వం, అవినీతి, ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల జీవితాల్ని కోల్పోయారు. బేస్ మెంట్ ని పార్కింగు కోసం, లేదా స్టోర్ రూమ్ గా మాత్రమే వినియోగించాలని ఒక నిబంధన. దాన్ని లైబ్రరీగా మార్చి సొమ్ము చేసుకోవడం ఆ సంస్థ కక్కుర్తి. అలా ప్రాణాపాయం కలిగే అవకాశం ఉన్నా, నిబంధనల్ని అతిక్రమించినా పట్టనట్టు వ్యవహరించడం, లేదా లంచాలు తిని ఉపేక్షించడం నగర పాలక సంస్థ నిర్వాకం. ఆ సెంటరులోకి వరద నీరు ఒక్క ఉదుటున చేరడానికి కారణం యధేచ్ఛగా అక్రమ కట్టడాల్ని అనుమతించడం. డ్రయిన్ వ్యవస్థ పూడుకున్నంత వరకూ వదిలేయడం. అయితే ఈ సమస్య ఆ ఒక్క కోచింగ్ సెంటర్ కో, ఆ ప్రాంతానికో పరిమితం కాదు. పుట్టగొడుగుల్లా నగరమంతా వ్యాపించిన కోచింగ్ సెంటర్లు, వాణిజ్య సముదాయాలు, అక్రమ కట్టడాలు.. ఇలా పట్టణ ప్రణాళికల్ని తుంగలో తొక్కివి కోకొల్లలు. అలాగే ఢిల్లీ ఒక్కటే ఇలా దయనీయంగా లేదు. దేశంలో ప్రతీ పట్టణమూ ఇలా అఘోరిస్తున్నవే. కొంచెం ఎక్కువ వర్షం పడితే చాలు. డ్రయినేజి పొంగి మునిగిపోయేవే. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థలు వారు చేయాల్సిన పనులు వారు చేస్తే చాలు. ప్రమాద రహిత పట్టణాలు తయారవుతాయి. పట్టణ ప్రణాళికలు ఎట్టి పరిస్థితిలోనూ అతిక్రమించ కూడదు. దురదృష్ట వశాత్తూ నిబంధనల్ని అతిక్రమించడానికి రాజకీయాలు ప్రాతిపదిక అవుతున్నాయి. వాటి సాకు చెప్పి అధికారులు తప్పించుకోవడమో, సొమ్ము చేసుకుని పరిస్థితిని వాడుకోవడమో జరుగుతూ వస్తోంది. ఈ పరిస్థితి మారనంత వరకూ నగరాలు నరకాలుగానే ఉంటాయి. స్మార్ట్ నగరాలు, ఆధునిక నగరాలు అన్నవి ఆదర్శంలోనే మిగిలి పోతాయి. కేంద్రం రాష్ట్రాలకు పెరుగుతున్న వత్తిడి మేరకు నిధులు, మార్గదర్శకాలు ఇవ్వాలి. రాష్ట్రాలు పట్టణాల అభివృద్ధిని దగ్గరగా పర్య వేక్షించాలి. నగర పాలక సంస్థలు సమర్థవంతంగా వ్యవహరించాలి. దురదృష్టవశాత్తూ అలాంటి రోజులు దగ్గరలో కనబడడం లేదు. ఢిల్లీ విషాదానికి స్పందనగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం రాజకీయ దాడులు చేసుకుంటున్నాయి. ఒక వ్యక్తిని అరెస్టు చేశారట. ఆయన ఆ కోచింగు సెంటరు ముందు కారు నిలిపి ఉంచడం వల్ల వరద నీరు అటువైపు మళ్లి బేస్ మెంట్ లో చేరి ప్రమాదానికి కారణమైనందుకు. సంస్థ నిర్వాహకులైన పెద్ద తలకాయల జోలికి ఎవరూ వెళ్ళలేదు. ఇదీ ప్రస్తుత స్థితి.

డా. డి వి. జి. శంకర రావు, మాజీ ఎంపీ,
పార్వతీపురం,విజయనగరం, 944083691.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# యు.ఎన్ చార్టర్ ను గౌరవించాలి

క్వాడ్ దేశాలు అయిన ఆస్ట్రేలియా భారత్, జపాన్, అమెరికా దేశాల విదేశాంగ మంత్రులు ఇటీవల టోక్యో లో కలుసుకుని ఏ దేశం అయినా సుస్థిరతకు, శాంతి కి ప్రయత్నం చేయాలి అని అభిప్రాయపడ్డారు. దాదాపు రెండు సంవత్సరాల నుంచి జరుగుతున్న రష్యా, ఉక్రైన్ దేశాలు శాంతి బాట పట్టాలని, అక్కడ హింస ఆగాలని, మైన్మార్ లో కూడ హింస, ఉద్రిక్త తలు పెచ్చరిల్లకుండా చూడాలని పిలుపు నిచ్చాయి. మరియు గాజ లో జరుగుతున్న మారణ కాండ ఆగాలని, అక్కడ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని క్వాడ్ దేశాలు కోరాయి.ముఖ్యంగా ఉక్రైన్ సార్వ బౌమత్వం, సమగ్రత కోసం, యుద్ధం నిలుపుదల కోసం, శాంతి కి క్వాడ్ దేశాలు కృషి చేస్తాయని వక్కాణించారు. యుద్ధాలా వలన రాజకీయ అస్థిరత, భద్రతా లోపం ఏర్పడుతుందని, ప్రధానంగా మానవ సంక్షోభం కు దారి తీస్తాయని, నిరంతరం మానవతా సహాయం పై ఈ దేశాలు ఉమ్మడి ప్రకటన చేశాయి. క్వాడ్ దేశాలు మరో అడుగు ముందుకేసి యు. యన్. చార్టర్ లోని అంతర్జాతీయ చట్టాలను, సిద్ధాంతాలను గౌరవించాలి. ప్రతి దేశం వీటిని గౌరవించాలి.యు. ఎన్. చార్టర్ లోని అంశాలు గౌరవించాలన్నా దేశాల అంగీకారం ముఖ్యం. అంతర్జాతీయ చట్టలలో, వాటి అమలులో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదు. ఐక్యరాజ్య సమితి కూడ క్వాడ్ దేశాల పిలుపుకు అభినందనలు తెలిపింది. విశ్వంలో ఎక్కడా యుద్ధం అనే మాట వినపడకూడదు. సుస్థిర శాంతి కి ప్రయత్నాలు జరగాలి. అందుకు ప్రతి దేశం చిత్త శుద్ధి తొ వ్యవహరించాలి. క్వాడ్ దేశాల పిలుపు బాగానే ఉంది. అయితే ఆచరణలో ఏ దేశం అంతర్జాతీయ చట్టాలను గౌరవిస్తుందో చెప్ప శక్యం కావడం లేదు. దేశాలు సిద్ధాతాల కంటే తమ అధిక్యత ధోరణి కే విలువ నిస్తున్నాయి. శాంతి అనే మాటే ప్రపంచంలో వినపడటం లేదు. ప్రతి దేశం ప్రతికార జ్వాలతొ రగిలి పోతున్నాయి. ఇప్పుడు యుద్ధం లో లెబ నాన్ కూడ తెరపైకి వస్తోంది. ఇరాన్, లెబ నాన్ కు మద్దతు పలుకుతోంది. ఇజ్రాయెల్ పైకి, ఇరాన్, లెబ నాన్ సంయుక్తంగా మాటల యుద్ధం ప్రకటించాయి. ఇక చార్టర్ సిద్ధాంతాలు ఎలా గౌరవిస్తాయి. ఒక వేళ ఇజ్రాయెల్ పై దాడి విషయంలో మా ప్రమేయం లేదు అని లెబ నాన్ ప్రకటించినా ఇజ్రాయెల్ నమ్మదు. ఇక చార్టర్ ప్రకటన ఏ మేరకు ఫలితం ఇస్తుంది. ఇప్పుడు కావలసింది ప్రతీకారం కాదు సయోధ్య. నిజానిజాలు తెలుసుకుని దేశాది నేతలు ప్రవర్తించాలి.అంతే కాని తగిన మూల్యం చెల్లించుకుంటారు అనే మాట రాకూడదు. ప్రసుతం ఇజ్రాయెల్, ఇరాన్ ప్రతీకార పగలతో రగిలిపోతున్నాయి. ఈ దిశలో క్వాడ్ దేశాల పిలుపు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

## స్పోర్ట్స్ టూరిజంలో దేశ విద్యార్థులకు ఆస్ట్రేలియా లో శిక్షణ

విజయవాడ ... స్పోర్ట్స్ టూరిజంలో వంద మంది విద్యార్థులకు ఆస్ట్రేలియాలో శిక్షణ కు అవకాశం కల్పించినట్లు హాప్ ఆన్ కంగారు సంస్థ ఫౌండర్ హరీష్ బీసం తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో వస్తున్న వివిధేత్మక మార్పుల నేపధ్యంలో విద్యార్థులకు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింద న్నారు.ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రియల్ మాడ్రిడ్ స్పోర్ట్స్ క్లబ్, కార్లోస్ అల్కరాజ్ క్లబ్, క్రికెట్ విక్టోరియా, మెల్బోర్న్ యూనివర్సిటీల సహకారంతో ఆస్ట్రేలియాలో భారతదేశానికి చెందిన విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారన్నారు. మానసికంగా శారీరకంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఆస్ట్రేలియా కు చెందిన హాప్ ఆన్ కంగారు సంస్థ ఫౌండర్ హరీష్ బీసం ఒక యూనిక్ కాన్సెప్ట్ తో ముందుకు వచ్చారన్నారు.దీనివల్ల పిల్లల్లో ఒక మంచి పాజిటివ్ ఆలోచన వస్తుందని, స్పోర్ట్స్ టూరిజం, మెల్బోర్న్ యూనివర్సిటీలో ప్రొఫెసర్లతో ఒక ట్రైనింగ్ క్లాస్, క్రికెట్ విక్టోరియాతో మరో ట్రైనింగ్ క్లాస్ , భారతదేశ విద్యార్థులు ఆస్ట్రేలియా విద్యార్థుల మధ్య ఒక గెట్ టుగెదర్ నిర్వహించడం జరుగు తుందని హరీష్ బీసం చెప్పారు.ఈ శిక్షణ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు. రియల్ మాడ్రిడ్ క్లబ్, కార్లోస్ అల్కరాజ్, క్రికెట్ విక్టోరియా , మెల్బోర్న్ యూనివర్సిటీ నుండి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం అంటే వాళ్ళకి ఒక మంచి గుర్తింపు, జ్ఞాపకంగా ఇది వాళ్ళ జీవితంలో ఉంటుందని హరీష్ తెలిపారు.15 రోజుల పాటు నిర్వహించే ఈ టూర్ లో విద్యార్థులకు ప్రయాణం టికెట్లు, వసతి, భోజనం అన్ని తామే అతి తక్కువ ఖర్చులో ఏర్పాటు చేస్తామని హరీష్ చెప్పారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈమెయిల్ registrations @hokangaroo.com.au తమ పేర్లను నమోదు చేయించుకోవాలసారు.



## దేశపు తొలి క్రాస్ఓవర్ యుటిలిటీ వెహికల్ “విండ్సర్”




జెఎస్డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా తన రాబోయే మోడల్, భారతదేశపు మొట్టమొదటి క్రాస్ఓవర్ యుటిలిటీ వెహికల్ పేరు “విండ్సర్”ని ప్రకటించింది. ఇంటెలిజెంట్ సియువి ఐకానిక్ ఆర్కిటెక్చరల్ మాస్టర్ పీస్ మరియు రాయల్ హెరిటేజ్ చిహ్నం - విండ్సర్ కాజిల్ నుండి ప్రేరణ పొందింది. పురాణ కోట మాదిరిగానే, ఎంజి విండ్సర్ ఖచ్చితమైన నైపుణ్యానికి మరియు శ్రేష్ఠ మరియు రాయల్టీకి నిదర్శనం ఉదాహరణగా చూపుతుంది. దాని గంభీరమైన డిజైన్, కారు యొక్క ప్రతి అంశం విండ్సర్ కాజిల్ పొందుపరిచే అదే స్థాయి ప్రీమియం నాణ్యత మరియు లగ్జరీని ప్రతిబింబించేలా ఖచ్చితంగా రూపొందించబడింది.ఈ సందర్భంగా ఎంజి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ బజ్వా మాట్లాడుతూ, “మా రాబోయే సియువి ఎంజి విండ్సర్ పేరును వెల్లడించడానికి మేము సంతోషిస్తున్నాము. విండ్సర్ కాజిల్ రాచరిక మరియు కీర్తికి చిహ్నంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది, ఇది అద్భుతమైన నైపుణ్యం, ప్రీమియం మరియు విలాసాన్ని వెదజల్లుతున్న ఈ సియువి యొక్క ప్రతి వివరాలు ప్రతిబింబిస్తుంది. అధునాతన టెక్ ఫర్ మరియు ఫ్యూచరిస్టిక్ ఏరోడైనమిక్ ఎక్స్టీరియర్ కారు ఆకర్షణను మరింతగా పెంచుతాయి. ఎం.జి విండ్సర్ రెండు ప్రపంచాలలో నూ ఉత్తమమైన వాటిని కోరుకునే వినియోగదారులను అందిస్తుంది. సియువి లు ఏరోడైనమిక్ డిజైన్ మరియు విశాలమైన ఇంటీరియర్ యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందిస్తాయి, ఇవి చిన్న పట్టణాలలో సందడిగా ఉండే పట్టణ రోడ్లు మరియు గట్టి ప్రదేశాలను నావిగేట్ చేయడానికి అనువైనవిగా చేస్తాయి. వారి బహుముఖ ప్రజ్ఞ మరియు అనుకూలత కారణంగా, సియువి లు కుటుంబాలు ఎల్లప్పుడూ శైలి మరియు సౌకర్యంగా ప్రయాణించగలవని నిర్ధారిస్తాయి.


## నెల్లూరులో రేలా హాస్పిటల్ మెడికల్ సెంటర్ ప్రారంభం

నెల్లూరు : చెన్నైలోని ప్రముఖ మల్టీస్పెషాలిటీ మరియు క్వాటర్నరీ హెల్త్కేర్ సెంటర్ అయిన రేలా హాస్పిటల్, నెల్లూరు మరియు పొరుగు జిల్లాల ప్రజలకు నిపుణుల కన్సల్టేషన్స్ మరియు ఇతర ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి నెల్లూరులో రేలా మెడికల్ సెంటర్ను ప్రారంభించింది. రెలా హాస్పిటల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రొ. మొహమ్మద్ రేలా మరియు రెలా గ్రూప్లోని ప్రముఖ సర్జన్లు మరియు హెల్త్కేర్ నిపుణుల సమక్షంలో హాస్పిటల్ను తమిళనాడు మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ మరియు వాస్కులర్ సర్జన్ ప్రొఫెసర్ సి.ఎం.కె. రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా చిత్తూరు జిల్లాకు చెందిన 8 ఏళ్ల జ్ఞాన సాయి



హాజరయ్యారు. చిన్నతనంలోనే ప్రాణాంతక కాలేయ వ్యాధిని ఆమె అధిగమించింది. జ్ఞాన సాయి 2016లో రేలా హాస్పిటల్లో ప్రాణాలను రక్షించే కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స ను పొందారు, ఆమెకు కేవలం తొమ్మిది నెలల వయస్సులో ఈ చికిత్సను ప్రొఫెసర్ మహమ్మద్ రేలా నిర్వహించారు. మొదట్లో తమ బిడ్డ పై ఆశను కోల్పోయిన ఆమె తల్లిదండ్రులు తమ బిడ్డను మెర్సీ కిల్లింగ్ చేయాల్సిందిగా కోర్టును సైతం ఆశ్రయించారు. అయితే, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని ప్రొఫెసర్ రేలాకు కేసును రిఫర్ చేశారు. ఇప్పుడు, ట్రాన్స్ప్లాంట్ చేసిన ఎనిమిదేళ్ల తరువాత , జ్ఞాన సాయి వైద్య కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొంది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రేలా వద్ద చికిత్స పొందిన ముగ్గురు పెద్ద వయసు రోగులు కూడా హాజరయ్యారు.

## టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లో వాక్-ఇన్ రిక్రూట్మెంట్ డ్రైవ్




హైదరాబాద్ : భారతదేశంలోని ఏరోస్పేస్ %డ% డిఫెన్స్ సొల్యూషన్స్లో ప్రముఖ ప్రైవేట్ ప్లేయర్లలో ఒకటైన టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ టిఏఎస్ఎల్ 2024 ఆగస్టు 4 ఆదివారం నాడు 10.00 గంటల నుండి సా. ఆరు గంటల వరకు హైదరాబాద్లో బహుళ స్థానాల కోసం వాక్-ఇన్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. వద్ద హోటల్ అభినంద్ గ్రాండ్, మూసాపేట్ వై జంక్షన్, చెన్నై సిల్క్స్ బిల్డింగ్, . ఒబేద్కర్ మెట్రో స్టేషన్ సమీపంలో, పిల్లర్ నెం ఏ 866, హైదరాబాద్, తెలంగాణ – 500072. ఓపెన్ పొజిషన్లలో నియమాకాలకోసం టిఏఎస్ఎల్ చూస్తోంది. ప్రతిభావంతులైన మరియు నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు వారి డైనమిక్ బృందంలో చేరడానికి. ఆపరేటర్ అసెంబ్లీ, మెథడ్స్ ఇంజనీర్/ప్రాసెస్ ఇంజనీర్, ఎన్సి ప్రోగ్రామర్, టూల్ డిజైనర్ తదితర ఉద్యోగాలులో చేరాలి. ఈ వాక్-ఇన్ డ్రైవ్ సంబంధిత అర్హతలు మరియు అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రముఖ ఏరోస్పేస్ సంస్థలో కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. టిఏఎస్ఎల్ సమాన అవకాశాల యజమాని. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అత్యాధునిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఉద్యోగులు వారి జ్ఞానాన్ని మరియు అనుభవాన్ని ఉపయోగించుకుంటుంది.ప్రముఖ గ్లోబల్ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ సంస్థలతో భాగస్వామ్యాలు మరియు జాయింట్ వెంచర్ల యొక్క బలమైన పోర్ట్ఫోలియోతో, టిఏఎస్ఎల్ అంతర్జాతీయ సరఫరా గొలుసులో ఒక సమగ్ర భాగస్వామిగా మరియు కొన్ని సందర్భాల్లో, ప్రముఖ రక్షణ ఓఈఎం ల కోసం గ్లోబల్ సింగిల్ సోర్స్ ప్రొవైడర్గా పనిచేస్తుంది.

## సోనీ పిక్చర్స్ నెట్ వర్క్స్ ఇండియా జనరల్ కౌన్సెల్గా రితేష్ ఖోస్లా



సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా (ఎస్పీఎన్ఐ) కొత్త జనరల్ కౌన్సెల్గా రితేష్ ఖోస్లా నియమితులయ్యారు. సెప్టెంబర్ 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. సంస్థలో విశిష్టమైన కెరీర్ తర్వాత పదవీ విరమణ చేస్తున్న అశోక్ నంబిసన్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఎస్పీఎన్ఐలో చేరడానికి ముందు రితేష్ ఒక న్యాయ సంస్థలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ తన వృత్తిని ప్రారంభించాడు, అక్కడ అతను స్థిరంగా అభివృద్ధి చెందాడు, గత ఆరేళ్లుగా డిప్యూటీ జనరల్ కౌన్సెల్గా పనిచేశాడు. రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న ఆయన అనుభవంలో విలీనాలు, కొనుగోళ్లు (ఎంఅండ్ ఏ), జాయింట్ వెంచర్స్ (జేవీ), రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్, కాంప్లయన్స్, కార్పొరేట్ గవర్నెన్స్, కాంప్లెక్స్ లిటిగేషన్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్) ప్రొటెక్షన్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఉన్నాయి. తన కొత్త పాత్రలో రితేష్ ఎస్పీఎన్ఐ కార్పొరేట్ రిలేషన్స్, లీగల్ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్, సెక్రటేరియల్ అండ్ స్టాండర్డ్స్ అండ్ ప్రాక్టీసెస్ విధులను పర్యవేక్షిస్తారు. అతను రిస్క్ లు మరియు చట్టపరమైన మార్గదర్శకత్వం అందిస్తాడు, కంపెనీ యొక్క లీగల్ రిస్క్ లను నిర్వహిస్తాడు మరియు కంపెనీ యొక్క అంబుడ్స్ పర్సన్ గా పనిచేస్తాడు. ఆయన నేరుగా సోనీ పిక్చర్స్ నెట్వర్క్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈవోకు రిపోర్ట్ చేస్తారు.

## ఎన్ఎఫ్సి కార్డ్ సౌండ్ బాక్స్ విడుదల చేసిన పేటీఎం




భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు క్యూఆర్ మరియు మొబైల్ చెల్లింపుల మార్గదర్శకుడు పేటీఎం బ్రాండ్ను కలిగి ఉన్న వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ , భారతదేశపు మొట్టమొదటి పేటీఎం ఎన్ఎఫ్సి కార్డ్ సౌండ్బాక్స్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ తదుపరి తరం చెల్లింపు పరికరం ఎన్ఎఫ్సి సాంకేతికతను మొబైల్ క్యూఆర్ చెల్లింపులతో మిళితం చేస్తుంది, మిలియన్ల కొద్దీ ఆఫ్లైన్ వ్యాపారులకు కార్డ్ చెల్లింపుల కోసం సరసమైన పరికరాన్ని అందిస్తోంది.పేటీఎం కొత్త ఎన్ఎఫ్సి కార్డ్ సౌండ్బాక్స్ ఎన్ఎఫ్సికార్డ్ చెల్లింపు సాంకేతికతతో మొబైల్ చెల్లింపులలో తదుపరి అధ్యాయాన్ని సూచిస్తుంది. ఇది చిన్న షాపుల కోసం సురక్షితమైన ఎన్ఎఫ్సి కార్డ్-రీడింగ్ టెక్నాలజీకి యాక్సెస్ను ప్రజాస్వామ్యం చేస్తుంది, క్రెడిట్ లేదా డెబిట్ కార్డు మరియు యుపిఐతో సహా సమగ్ర చెల్లింపు అంగీకారం కోసం సరసమైన పరికరాలతో వారికి సాధికారత కల్పిస్తుంది. చెల్లింపులు చేయడానికి కస్టమర్లు కేవలం కార్డ్ని నొక్కవచ్చు లేదా క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయవచ్చు.10 రోజుల వరకు మెరుగైన మరియు ఎక్కువ కాలం ఉండే బ్యాటరీ లైఫ్తో, వ్యాపారులు తరచుగా ఛార్జింగ్ చేయకుండానే పేటీఎం ఎన్ఎఫ్సి కార్డ్ సౌండ్బాక్స్ నుండి ప్రయోజనం పొందవచ్చు. తక్షణ ఆడియో నిర్ధారణ మరియు లావాదేవీ మొత్తాల కోసం డిస్ప్లే స్క్రీన్ వంటి దాని ప్రధాన లక్షణాలతో పాటు, ఈ ఆవిష్కరణ వ్యాపారులు వారి రోజువారీ లావాదేవీలను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది, వారి వ్యాపార కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా మరియు ఖర్చుతో కూడుకున్నదిగా చేస్తుంది.పేటీఎం ప్రతినిధి మాట్లాడుతూ, “భారతదేశంలోని చిన్న వ్యాపారులకు సరసమైన ధరలో అన్ని రకాల చెల్లింపులను అంగీకరించడానికి సరికొత్త సాంకేతికతను అందించడం ద్వారా వారికి సహాయం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఎన్ఎఫ్సి కార్డ్ సౌండ్బాక్స్' యొక్క నేటి ప్రారంభం, భారతదేశం యొక్క అత్యంత ఇష్టపడే మరియు విజయవంతమైన చెల్లింపు పరికరం అయిన పేటీఎం సౌండ్బాక్స్ యొక్క ఆవిష్కరణలో తదుపరి అధ్యాయాన్ని సూచిస్తుంది. పేటీఎం ఎన్ఎఫ్సి కార్డ్ సౌండ్బాక్స్తో, వ్యాపారులు ఏదైనా యుపిఐయాప్ నుండి మొబైల్ చెల్లింపులను సజావుగా స్వీకరించగలరు మరియు ఎన్ఎఫ్సి ఆధారిత డెబిట్ మరియు క్రెడిట్ కార్డును ఒకే పరికరం ద్వారా ఆమోదించగలరు. ఇది పేటీఎం ఎన్ఎఫ్సికార్డ్ సౌండ్బాక్స్ని దేశవ్యాప్తంగా ఆఫ్లైన్ వ్యాపారులకు అంతిమ ఆఫర్గా చేస్తుంది.

## వంధ్యత్వం పై ఫెర్టీ9 టుగేదర్ ఐవిఎఫ్ ప్రచారం

ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం 2024 ను పురస్కరించుకుని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించిన వినూత్నమైన ఒటుగేదర్ ఐవిఎఫ్ ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో నిర్వహించిన ఈ ప్రచారం ద్వారా ప్రజలలో అవగాహన మెరుగుపరచడం మరియు ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్ ) పట్ల అంగీకారాన్ని పెంచడం లక్ష్యంగా చేసుకుంది. అదే సమయంలో వంధ్యత్వానికి సంబంధించిన అపోహలను పోగొట్టడం మరియు తమ సంతానోత్పత్తి చికిత్స గురించి తగిన సమాచారం తో నిర్ణయాలు తీసుకునేలా జంటలను ప్రోత్సహించటం చేసింది.ఈ ప్రచారం కింద, ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవ వారంలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణా అంతటా 15 వేర్వేరు ప్రదేశాలలో వీధి నాటకాలు లేదా నుక్కడ్ నాటకాలను ప్రదర్శించింది. తద్వారా అధిక సంఖ్య లో ప్రజలకు చేరువైంది. ఈ ప్రదర్శనలు అనుకూలమైన మరియు ప్రభావవంతమైన పద్ధతిలో సాధారణ ప్రజల కోసం వంధ్యత్వం మరియు ఐవిఎఫ్ పట్ల ఉన్న అపోహలను నిర్వీర్యం చేయడంలో సహాయపడ్డాయి. సంగీతం మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని నిరూపించబడింది, ఇది ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గిస్తుంది. ప్రశాంతత మరియు విశ్రాంతి యొక్క భావాన్ని కలిగిస్తుంది. ఈ ప్రచారంలో భాగంగా, ఫెర్టీ9 మ్యూజిక్ ఆఫ్ హోప్ను ప్రారంభించింది, ఇది వంధ్యత్వానికి చికిత్స చేసే ప్రయాణంతో సంపూర్ణత మరియు ప్రశాంతతను అనుసంధానించడానికి రూపొందించబడిన ఒక మధురమైన సంగీతం. ఈ ట్యూన్ విడుదల సమయంలో, ప్రేక్షకులు శాంతియుత వాతావరణంలో ట్యూన్ని విన్నారు, దాని ప్రశాంతత ప్రభావాలను పూర్తిగా అనుభవించడానికి ఇది వీలు కల్పించింది. ఈ విశ్రాంతి సంగీతాన్ని జోడించడం ద్వారా, ఫెర్టీ9 తమ రోగులకు అదనపు సౌకర్యం మరియు మద్దతును అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా ఒకేసారి 3000 మంది గైనకాలజిస్టులకు ఈ ట్యూన్ని చేరవేశారు. మొత్తం 9 ఫెర్టీ9 కేంద్రాలలో జరిగిన వేడుకల సందర్భంగా, ముఖ్య అతిథులు, ఐవిఎఫ్ పిల్లలు మరియు వారి కుటుంబ సభ్యులు ఫెర్టీ9 ట్యూన్ను ఆయా కేంద్రాలలో విడుదల చేశారు. వారి హాజరు ఐవిఎఫ్ చికిత్స యొక్క సంతోషం మరియు విజయాన్ని వెల్లడి చేసింది, లెక్కలేనన్ని కుటుంబాలకు తీసుకురాగల ఆనందానికి నిదర్శనంగా ఐవిఎఫ్ ఉపయోగపడుతుంది. ఈ హృదయపూర్వక పునఃకలయిక ఒటుగేదర్ ఐవిఎఫ్ప్రచారం లో ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది, ఇది



ఐవిఎఫ్ తీసుకురాగల విజయాలు మరియు ఆనందాలను వేడుక జరుపుకునేటప్పుడు అవగాహన కల్పించడానికి మరియు సమాచారం తెలియజేయడానికి ప్రయత్నించింది. “మా ఐవిఎఫ్ శిశువులలో ఒకరి పునఃకలయిక సాక్షిగా, కుటుంబాలపై మా పనితనం చూపే ప్రభావాన్ని గుర్తుచేసింది. ఒటుగేదర్ ఐవిఎఫ్ప్రచారం కేవలం అవగాహన పెంచడం కంటే ఎక్కువది ఇది జంటలు మద్దతు మరియు ఆశాజనకంగా భావించే సంఘాన్ని నిర్మించడం. మేము సాధించిన పురోగతికి మేము గర్విస్తున్నాము మరియు ఐవిఎఫ్ ని అందుబాటులోకి తీసుకురావటం తో పాటుగా అర్థం చేసుకోవాలనే మా మిషన్ను కొనసాగించడానికి ఎదురు చూస్తున్నాము” అని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ , సీఈఓ శ్రీ వినేష్ గాధియా అన్నారు. ప్రచారం విజయవంతంగా ముగిసిన సందర్భంగా, ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్. జ్యోతి సి. బుడి మాట్లాడుతూ, “వంధ్యత్వానికి సంబంధించి అవగాహన పెంచేందుకు మరియు అపోహలను పోగొట్టేందుకు చేయడానికి కొనసాగుతున్న మా ప్రయత్నాల్లో ఒ టుగేదర్ ఐవిఎఫ్ ప్రచారాన్ని పూర్తి చేయడం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మా వీధి నాటకాలు మరియు ఫెర్టీ9 ట్యూన్ విడుదల ఐవిఎఫ్ గురించి బహిరంగ చర్చను ప్రారంభించటం తో పాటుగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చూపించాయి, నాణ్యతలో రాజీ పడకుండా వంధ్యత్వ చికిత్సలను అందుబాటు ధరలకు అందిస్తున్నప్పుడు మా రోగులందరికీ కారుణ్య సంరక్షణ మరియు మద్దతు అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.ఈ నిబద్ధతకు అనుగుణంగా, మేము ఐవిఎఫ్ విధానాలపై ప్రత్యేక 25% తగ్గింపును అందిస్తున్నాము” అని అన్నారు.

## కోటక్ - గోక్యూ స్మార్ట్ వైటల్ ప్లస్ స్మార్ట్ వాచ్ లాంచ్



ముంబై : కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ గోక్యూ తో జతకట్టి కోటక్ - గోక్యూ స్మార్ట్ వైటల్ ప్లస్ స్మార్ట్వాచ్ను లాంచ్ చేసింది, కస్టమర్లు చెల్లింపులు చేసే విధానంలో విప్లవాత్మక మార్పులు చేసింది. ధర %×%రూ 3499, ఈ వినూత్న ధరించగలిగే పరికరం ఆరోగ్య పర్యవేక్షణ ఫీచర్లతో కాంటాక్ట్లెస్ చెల్లింపులను మిళితం చేస్తుంది. రూ పే ఆన్-ది-గో ద్వారా ఆధారితం, స్మార్ట్ వాచ్ పిన్ అవసరం లేకుండా రూ 5000 వరకు అతుకులు లేని లావాదేవీలను అనుమతిస్తుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ రిటైల్ బాధ్యతల ఉత్పత్తి మరియు చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ హెడ్ రోహిత్ భాసిన్ మాట్లాడుతూ, “డిజిటల్ చెల్లింపుల పెరుగుదలతో, వినియోగదారులు తరచుగా, తక్కువ-విలువ లావాదేవీల కోసం వేగంగా మరియు నగదు రహిత చెల్లింపులను కోరుకుంటారు. కోటక్ – – గోక్యూ స్మార్ట్ వైటల్ ప్లస్ స్మార్ట్వాచ్ నగదు, కార్డు లేదా స్మార్ట్ఫోన్ల అవసరాన్ని తొలగిస్తుంది, ప్రయాణంలో సురక్షితమైన మరియు అతుకులు లేని బ్యాంకింగ్ని అనుమతిస్తుందన్నారు.– గోక్యూ వ్యవస్థాపకుడు %డ% సిఈఓ విశాల్ గొండాల్ మాట్లాడుతూ, “ఆరోగ్యమే సంపద అనేది కలకాలం నిలిచిపోయే సామెత. %+ాుఅఱ% వద్ద, మేము ఎల్లప్పుడూ నివారణ ఆరోగ్య సంరక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను విశ్వసిస్తున్నాము.– గోక్యూ యొక్క అధునాతన ఆరోగ్య పర్యావరణ వ్యవస్థతో అనుసంధానించబడిన కాంటాక్ట్లెస్ చెల్లింపులను కస్టమర్లకు అందించడానికి కోటక్ మహీంద్రా బ్యాంక్తో భాగస్వామ్యం చేయడం దీనిని నిజం చేసే దిశగా ఒక అడుగు. ఈ ఏకీకరణ చాలా ముఖ్యమైనది, ఎందుకంటే ఇది సౌలభ్యాన్ని పెంచుతుంది, ఆరోగ్యం మరియు భద్రతను ప్రోత్సహిస్తుంది, సురక్షిత లావాదేవీలను నిర్ధారిస్తుంది మరియు రోజువారీ జీవితంలో పెరుగుతున్న సాంకేతిక ఏకీకరణ ధోరణికి అనుగుణంగా ఉంటుంది. ఈ ఫంక్షనాలిటీ అతుకులు లేని, ఆరోగ్యకరమైన మరియు సమర్థవంతమైన జీవనశైలి యొక్క దృష్టికి మద్దతు ఇస్తుంది, ఇది నేటి వేగవంతమైన ప్రపంచంలో చాలా కీలకమైనదని వివరించారు.%చీూజ×% యొక్క చీఫ్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ రజిత్ పిళ్లై మాట్లాడుతూ, “%చీూజ×% యొక్క వినూత్నమైన %=బూఖుఎ% ఆన్-ది-గో శ్రేణిలో కాంటాక్ట్లెస్ చెల్లింపుల కోసం %ూఝుతీ ఎఖుశ్రీ ూశ్రీబం% స్మార్ట్వాచ్ను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ సహకారం వినియోగదారులకు వారి రోజువారీ లావాదేవీలను నిర్వహించడానికి అధికారం ఇస్తుంది. ప్రయాణంలో ఉన్నప్పుడు సౌకర్యవంతంగా మరియు సురక్షితంగా చెల్లింపు పరిష్కారాల కోసం వినూత్న ఫారమ్ కారకాలు చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను పునర్నిర్వచించాయి, మెరుగైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తాయి మరియు స్పర్శరహిత చెల్లింపు పరిష్కారాల కోసం డిమాండ్ను వేగవంతం చేస్తుంది సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వినియోగదారులతో పెరగడానికి.కోటక్ బ్యాంక్ కస్టమర్లు స్మార్ట్ వాచ్ని బ్యాంక్ మొబైల్ యాప్ లేదా వెబ్సైట్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఈ సదుపాయాన్ని పొందేందుకు నాన్-కోటాక్ కస్టమర్లు కోటక్ ఖాతాను తెరవాలి.

## అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఫిక్కీ క్యాస్కేడ్ ఆటో ర్యాలీ




న్యూఢిల్లీ : ఫిక్కీ క్యాస్కేడ్ (స్మగ్లింగ్ మరియు కల్తీలకు వ్యతిరేకంగా ఆర్థిక వ్యవస్థను నాశనం చేసే కమిటీ, అక్రమ వ్యాపారం వల్ల కలిగే హానికరమైన మరియు విస్తృత పర్యవసానాలపై ప్రజలతో మమేకమై అవగాహన కల్పించేందుకు ఈరోజు ‘ఆటో ర్యాలీ’ని నిర్వహించింది. ఆటో ర్యాలీని ఫ్లాగ్ ఆఫ్ చేస్తూ, పార్లమెంటు సభ్యుడు ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, “స్మగ్లింగ్ మన ఆర్థిక వ్యవస్థపై వికలాంగ ప్రభావాన్ని చూపుతుంది మరియు చాలా మంది అక్రమ ఆటగాళ్ళు తీవ్రవాద నిధులను పెంచడానికి ఆ వనరుల నుండి నిధులను ఉపయోగిస్తున్నారు. మన గౌరవప్రదమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీ గారికి ధన్యవాదాలు, ఉగ్రవాద కార్యకలాపాల పునాదులు నిర్మూలించబడ్డాయి మరియు మన దేశంలో ఇకపై ఎలాంటి ఉగ్రవాద దాడులను చూడలేము. అయినప్పటికీ, ఉగ్రవాద నెట్వర్కు ఇప్పటికీ ఈ స్మగ్లింగ్ నెట్వర్క్ల ద్వారా డబ్బును వెదజల్లడం ద్వారా ఆపరేట్ చేయడానికి మరియు చురుకుగా ఉండటానికి ప్రయత్నిస్తాయి. స్మగ్లింగ్ వ్యతిరేక కార్యకలాపాల గురించి అవగాహన కల్పించడం మాకు చాలా ముఖ్యం మరియు పౌరులుగా, అక్రమ రవాణా మరియు నకిలీ వస్తువులు మా మార్కెట్లలోకి ప్రవేశించకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనం తీసుకోవాలి. “ప్రతి రాష్ట్రంలో ఈ తరహా అవగాహన డ్రైవ్లను నిర్వహించాలని నేను ఎఫ్ఐసిసిఐ ని అభ్యర్థిస్తున్నాను మరియు ఈ కార్యక్రమాలలో హృదయపూర్వకంగా పాల్గొనాలని నేను రిటైలర్ కమ్యూనిటీని ప్రోత్సహిస్తాను. ఈ విపత్తును నిర్మూలించే దిశగా మనం ఎలా ముందుకు వెళ్లవచ్చో చూడడానికి నేనుఎఫ్ఐసిసిఐ కాస్కార్డ్ బృందంతో కూడా చర్చిస్తాను, ”అన్నారాయన.ఎఫ్ఐసిసిఐ కాస్కార్డ్ ఛైర్మన్ అనిల్ రాజ్పుత్ మాట్లాడుతూ, “మేము అన్ని వస్తువులను చట్టబద్ధమైన పద్ధతిలో కొనుగోలు చేయడం మరియు వాటిపై నిర్ణీత పన్నులు చెల్లించడం ద్వారా మన దేశం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇది లేకుండా, ప్రభుత్వం తన పౌరులకు అవసరమైన సేవలను అందించడం కష్టమవుతుంది. స్మగ్లింగ్ కార్యకలాపాలు ఉద్యోగ నష్టాలు మరియు ఆదాయ లీకేజీల రూపంలో ఆర్థిక వ్యవస్థపై బలహీనపరిచే ప్రభావాన్ని కలిగి ఉండటమే కాకుండా జాతీయ భద్రత మరియు భద్రతపై కూడా ప్రభావం చూపుతాయి. “కొన్నిసార్లు, అక్రమ ఆటగాళ్ళు భారతీయ మార్కెట్లలోకి ప్రవేశించడానికి స్మగ్లింగ్ను ఒక మార్గంగా ఉపయోగిస్తారు, అక్రమంగా రవాణా చేయబడిన వస్తువులు మన మార్కెట్లలోకి చొరబడకుండా చూసుకోవాలి. ఆటో డ్రైవర్ల విస్తృత నెట్వర్క్ ద్వారా, స్మగ్లింగ్ మరియు ఇతర సంబంధిత అక్రమ వ్యాపార కార్యకలాపాలను సమర్థవంతంగా ఎదుర్కోగల సామర్థ్యం ఉన్న మా సందేశాన్ని విస్తరించడంలో మేము విజయవంతమవుతామని నేను హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను, ”అన్నారాయన.

## టాటా మోటార్స్ ‘విద్యాధన్’ మరియు ‘ఉత్కర్ష’ కార్యక్రమాలు



ముంబై : ఆకాంక్షలు మరియు యాక్సెసిబిలిటీ మధ్య అంతరాన్ని తగ్గించే ప్రయత్నంలో, భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ టాటా మోటార్స్, ఉన్నత విద్యను సులభతరం చేసేందుకు ‘విద్యాధన్’ మరియు ‘ఉత్కర్ష’ అనే రెండు ప్రత్యేక నిధుల కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. పూణే, లక్నో, జంషెడ్పూర్, ధార్వాడ్, సనంద్ మరియు పంత్నగర్ ప్రాంతాల్లోని ప్లాంట్లతో సహా భారతదేశం అంతటా తయారీ సౌకర్యాలలో పనిచేస్తున్న దాని సాంకేతిక నిపుణుల పిల్లలు.‘విద్యాధన్’ కార్యక్రమం కింద, 10వ మరియు 12వ తరగతి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించిన పిల్లల ఉన్నత విద్యకు మద్దతుగా రాయితీ ధరలకు విద్యా రుణాలు అందుబాటులో ఉంచబడ్డాయి. ‘ఉత్కర్ష’, బాలికలు, ట్రాన్స్జెండర్లు మరియు ప్రత్యేక సామర్థ్యం ఉన్న పిల్లలు అదనంగా అందించే వార్షిక స్కాలర్షిప్ల నుండి ప్రయోజనం పొందుతారు.విద్యాధన్ మరియు ఉత్కర్ష ప్రారంభిస్తున్నట్లు ప్రకటిస్తూ, టాటా మోటార్స్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీతారాం కంది మాట్లాడుతూ, “ప్రగతి మరియు అభివృద్ధికి నాణ్యమైన విద్య చాలా ముఖ్యమైనది. ఈ కార్యక్రమాలతో మేము ఉన్నత విద్యను మరింత అందుబాటులోకి తెస్తున్నాము మరియు కష్టపడి పనిచేసే మా తరువాతి తరం సాంకేతిక నిపుణులు వారి స్వంత కలలను అలాగే వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చుకునేలా చేస్తున్నాము. పిల్లలు తమకు నచ్చిన ఏ రంగంలోనైనా 10 మరియు 12 తరగతులకు మించి చదువుపై దృష్టి పెట్టగలిగినప్పటికీ, తల్లిదండ్రులు దానికి అవసరమైన ఆర్థిక సహాయం గురించి ఇకపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సరైన అర్హతలు మరియు నైపుణ్యాలతో విజయవంతమైన కెరీర్ మరియు జీవితాన్ని నిర్మించుకోవడానికి వారికి మంచి అవకాశాలు లభిస్తాయి.

**విద్యాధన్:** బ్రైటర్ ఫ్యూచర్స్ బిల్డింగ్‘విద్యాధన్’, ఒక విద్యా రుణ కార్యక్రమం తదుపరి తరానికి వారి సామర్థ్యాన్ని సంపూర్ణంగా గ్రహించడానికి సాధికారత కోసం ఉన్నత విద్యకు పరివర్తన వారధిగా పనిచేస్తుంది. అర్హత కలిగిన సాంకేతిక నిపుణులు రూ. వరకు రుణాలను పొందవచ్చు. 7.5 లక్షలు, దేశీయ విద్య కోసం 95% వరకు లేదా అంతర్జాతీయ విద్య ఫీజుల కోసం 85% వరకు కవర్ చేస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ఈ రుణాలు అందించబడుతున్నాయి మరియు టాటా మోటార్స్ ఎస్బిఐ వసూలు చేస్తున్న వడ్డీ రేటుపై రాయితీలను అందిస్తుంది – అబ్బాయిలకు 50% తక్కువ వడ్డీ రేటు మరియు బాలికలు, లింగమార్పిడి వ్యక్తులు మరియు ప్రత్యేక సామర్థ్యం ఉన్నవారికి 70% తక్కువ. పిల్లలు. అర్హత సాధించడానికి, విద్యార్థి తప్పనిసరిగా పూర్తి-సమయం గ్రాడ్యుయేట్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులో కనీసం 2-సంవత్సరాల వ్యవధిలో నమోదు చేయబడాలి మరియు భారతదేశంలో లేదా విదేశాలలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు లేదా ఏఐసిటిఈ- సమానమైన సంస్థలతో అనుబంధించబడి ఉండాలి.

**ఉత్కర్ష స్కాలర్షిప్:**

‘ఉత్కర్ష’ కార్యక్రమం ద్వారా రూ. 10వ తరగతి లేదా 12వ తరగతి విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత బాలికలు, లింగమార్పిడి వ్యక్తులు మరియు ప్రత్యేక సామర్థ్యం ఉన్న పిల్లల ఉన్నత విద్యకు మద్దతుగా ప్రతి సంవత్సరం 25,000/-. అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు కనీసం 60% స్కోర్ చేసి ఉండాలి మరియు భారతదేశంలో లేదా విదేశాలలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా ఏఐసిటిఈ- సమానమైన సంస్థలో ప్రవేశాన్ని పొంది ఉండాలి.

## ఎల్ఎన్జి ప్రాజెక్ట్ జాయింట్ వెంచర్లోకి స్పేస్నెట్ ఎంటర్ప్రైజెస్ ఇండియా లిమిటెడ్

Spacenet Enterprises India Ltd.

హైదరాబాద్ : లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్జి)ని అమలు చేయడానికి ఉద్దేశించిన జాయింట్ వెంచర్ను ప్రకటించడం పట్ల రష్యాకు చెందిన ప్రముఖ కంపెనీ అయిన మోడరన్ ఫ్యూయల్ టెక్నాలజీస్, ఎన్ఎస్ఈపై హైదరాబాద్ ఆధారిత లిస్టెడ్ కంపెనీ స్పేస్నెట్ ఎంటర్ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ హర్షం వ్యక్తం చేస్తోంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించి, రాబోయే 10-15 ఏళ్లలో మూడు అగ్రగామి ఆర్థిక శక్తులలో ఒకటిగా అవతరించడంతో, ఇంధన డిమాండ్ విపరీతంగా పెరగనుంది. ఈ వృద్ధికి క్లీన్ ఎనర్జీ వైపు గణనీయమైన మార్పుతో పాటు, అధిక కాలుష్య కారకాలు సహజ వాయువు వైపు కదులుతున్నాయి. ప్రతిపాదిత ఈ జాయింట్ వెంచర్ దేశవ్యాప్తంగా ఎల్ఎన్జి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా ఈ ట్రెండ్ను ఉపయోగించుకోవడానికి ఉంచబడింది. స్పేస్నెట్ ఎంటర్ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రకాష్ దాసిగి మరియు మోడరన్ గ్యాస్ టెక్నాలజీస్ జనరల్ డైరెక్టర్ అలెగ్జాండర్ సోరోకిన్ ఈ వెంచర్ పట్ల ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. “ఈ భాగస్వామ్యం భారతదేశం యొక్క ఎల్ఎన్జి అవస్థాపనను పెంపొందించడానికి మరియు క్లీనర్ ఎనర్జీ సొల్యూషన్లను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది” అని దాసిగి చెప్పారు. సోరోకిన్ జోడించారు, “మా సంయుక్త నైపుణ్యం భారతదేశంలోని వివిధ రంగాలలో ఆధునిక ఎల్ఎన్జి పరిష్కారాలను అభివృద్ధి చేస్తుంది.” అన్నారు.

## బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్వర్క్ రెడీ

### కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్వర్క్ రెడీ.. ప్రైవేట్ ఆపరేటర్ల నుంచి పెరుగుతున్న బీఎస్ఎన్ఎల్ కేంద్ర ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ సబ్స్క్రైబర్ల పునాది క్రమంగా పెరుగుతున్నదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ పరిధిలో 4జీ సేవలు అందుబాటులో ఉన్నాయని, దాన్ని 5జీ లోకి కన్వర్ట్ చేసే ప్రక్రియ ప్రారంభమైందని కేంద్ర టెలికం శాఖ మంత్రి సింధియా శనివారం మీడియాతో చెప్పారు. ఆత్మ నిర్భర్ భారత్ ఇన్షియేటివ్ కింద స్వదేశీ టెక్నాలజీతో రూపుదిద్దుకున్న 4జీ నెట్వర్క్ అందుబాటులో ఉందని తెలిపారు. త్వరలో బీఎస్ఎన్ఎల్ ద్వారా 4జీ సేవలు అందరికీ లభిస్తాయన్నారు.‘రిలయన్స్ జియో, భారత్ ఎయిర్టెల్, వొడాఫోన్ ఐడియా 4జీ నెట్ వర్క్ సేవలు అందుబాటులోకి తెస్తున్నప్పుడు బీఎస్ఎన్ఎల్ లో 4జీ నెట్వర్క్ ఎందుకు తేవడం లేదని పలువురు ప్రశ్నించారు. చైనా, ఏ ఇతర విదేశీ కంపెనీ పరికరాలు



వాడకుండా దేశీయంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నెట్ వర్క్ అభివృద్ధి చేయాలని ప్రధాని నిర్ణయం తీసుకున్నారు’ అని సింధియా పేర్కొన్నారు. అందుకే స్వదేశీ పరిజ్ఞానంతోనే 4జీ నెట్వర్క్ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.తేజాస్ నెట్ వర్క్, సీ-డాల్, టీసీఎస్ వంటి భారతీయ సంస్థలతో కలిసి దేశవ్యాప్తంగా టవర్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టినట్లు సింధియా తెలిపారు. అక్టోబర్ కల్లా 80 వేలు, మరో 21 వేలు వచ్చే ఏడాది మార్చి కల్లా ఇన్ స్టాల్ చేస్తామని తెలిపారు. 2025 మార్చి కల్లా లక్ష ‘4జీ నెట్ వర్క్’ టవర్లు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తద్వారా ఇంటర్నెట్ ద్వారా వేగంగా డేటా డౌన్ లోడ్, వాచింగ్ టెలివిజన్ తేలికవుతుందన్నారు. 4జీ నెట్వర్క్ పరిధిలోనూ 5జీ సేవలు వినియోగించుకోవచ్చునన్నారు. 5జీ సర్వీసుల కోసం టవర్లలో కొన్ని మార్పులు చేపట్టాల్సి ఉందని, త్వరలో ఈ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.

## రాహుల్.. అశోక్‌నగర్‌కు రండి

● మీ హామీని ఎలా నిలబెట్టుకుంటారో యువతకు చెప్పండి
● రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. రాహుల్ గాంధీ జీ.. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మీ మాటలు నమ్మి తెలంగాణ యువత కాంగ్రెస్కు ఓటేశారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలైనా ఇప్పటివరకు ఇచ్చిన ఉద్యోగాలు సున్నా. ఎన్ని ఉద్యోగాలో చెప్పకుండా జాజ్లెస్ క్యాలెండర్ ఇచ్చారు. మరోసారి హైదరాబాద్లోని అశోక్ నగర్కు వచ్చి యువతను కలిసి మీ హామీని ఎలా నిలబెట్టుకుంటారో చెప్పండి?.. అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ.. అశోక్నగర్కు వచ్చి యువతతో మాట్లాడుతున్న వీడియోను షేర్ చేశారు. కాగా, శుక్రవారం రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ను ప్రకటించిన విషయం తెలిసిందే. పోస్టుల సంఖ్య లేకుండా జాబ్ క్యాలెండర్ను విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్పార్క్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తొమ్మిది నెలల కిందట ఉద్యోగాల పేరిట ఎంత డ్రామా చేసింద్రు..కేసీఆర్ అసలు ఉద్యోగాలే ఇవ్వలేదన్నట్టు తప్పుడు ప్రచారం చేసింద్రు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలని పత్రికల్లో ఊదరగొట్టే విధంగా అక్రమ సంపాదనతో కాంగ్రెస్ నాయకులు ప్రకటనలిచ్చింద్రు. రాహుల్ గాంధీని అడుగుతున్న, నువ్వు ప్రామిస్ చేసిన రెండు లక్షల ఉద్యోగాలేవీ? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. క్యాలెండర్లో తేదీలు మారుతున్నాయని, మరి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఏవని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ వాళ్లు బయట కనబడితే నిరుద్యోగులు తన్నితరిమేసే పరిస్థితి ఉన్నదని దుయ్యబట్టారు.
అందుకే నాలుగు కాగితాల మీద ఏది పడితే అది రాసుకొచ్చారని, అది జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారని ఆక్షేపించారు. జాబ్ క్యాలెండర్ నిజమైతే అందులో రెండు లక్షలు కాదు రెండు ఉద్యోగాలు కూడా ఎందుకు పెట్టలేదని నిలదీశారు. దమ్ముంటే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్నగర్కు రావాలని, తామంతా అక్కడికి వస్తామని కేటీఆర్ వారికి సవాల్ విసిరారు



## ప్రపంచ ఆహార భద్రతకు

# భారత్‌దే బాధ్యత

● ఆర్థిక వేత్తల 32వ అంతర్జాతీయ సదస్సును ప్రారంభించిన ప్రధాని ● ఆర్థిక వేత్తల 32వ అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోడీ ● పాలు, పప్పు దినుసులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారత్ ● సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం : మోడీ



డిల్లీ: ఆహార నిల్వలు భారత్లో సమృద్ధిగా ఉన్నాయని, ప్రపంచ ఆహార భద్రతకు దేశం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. దిల్లీలో నిర్వహిస్తున్న 32వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చర్ ఎకనామిక్స్ (ఐసీఏఈ) సదస్సుని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2024- 25 బడ్జెట్లో సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించామన్నారు. ప్రస్తుతం పాలు, పప్పుదినుసులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర, తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించిందన్నారు. రసాయన రహిత, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పెట్రోల్లో 20 శాతం ఇథనాల్ను కలిపి వినియోగించాలనే లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. భారత్ గత 10 ఏళ్లలో వాతావరణ పరిస్థితులు తట్టుకునే 1,900 కొత్త వంగడాలను మన వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించినట్టు తెలిపారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకానమిస్ట్ స్ ఆధ్వర్యంలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పాటయ్యే ఈ సమావేశాన్ని 2024 ఆగస్టు 2 7 తేదీల మధ్య జరుగుతున్న విషయం విదితమే. ఐసిఎఇకి భారతదేశం 65 సంవత్సరాల తరువాత వేదిక కావటం విశేషం. ఈ సంవత్సరంలో నిర్వహించనున్న సమావేశానికి ట్రాన్స్ఫర్మేషన్ టువార్డ్స్ సస్టేనబుల్ అగ్రి-ఫుడ్ సిస్టమ్స్ (స్థిరమైన వ్యవసాయ-ఆహార వ్యవస్థ వైపునకు మళ్ళడం) ఇతివృత్తంగా ఉంది. వాతావరణంలో మార్పులు, ప్రాకృతిక వనరుల క్షీణత, ఉత్పత్తి ఖర్చులు ఎగబాకుతూ ఉండడం, సంఘర్షణల వంటి ప్రపంచ సవాళ్ళ నేపథ్యంలో స్థిర వ్యవసాయం సంబంధ ముఖ్యావసరాన్ని తీర్చుకోవాలనేది ఈ సమావేశం లక్ష్యంగా చేసుకుంది. . ప్రపంచంలో వ్యవసాయ రంగానికి ఎదురవుతున్న సవాళ్ళను గురించి ముందస్తు ఆలోచనలను చేస్తూ, వాటి పరిష్కారానికి తగిన దృష్టి కోణాన్ని అనుసరిస్తున్న భారతదేశ వైఖరితో పాటు వ్యవసాయ సంబంధ పరిశోధనలు, వ్యవసాయ సంబంధ విధానాలలో దేశం సాధిస్తున్న పురోగతిని ఈ సమావేశం ప్రముఖంగా చాటిచెప్పనుంది. యువ పరిశోధకులు, అగ్రగామి వృత్తి నిపుణులు వారి కృషిని వెల్లడించేందుకు ప్రపంచంలో తమ సమకాలికులతో సంబంధాలను ఏర్పరచుకొనేందుకు ఒక వేదికగా ఐసిఎఇ 2024 ఉంటుంది. ఈ సమావేశం పరిశోధక సంస్థలకు, విశ్వవిద్యాలయాలకు మధ్య భాగస్వామ్యాలను బలపరచడం, జాతీయ, ప్రపంచ స్థాయిలలో విధాన రూపకల్పనను ప్రభావితం చేయడంతో పాటు భారతదేశంలో డిజిటల్ అగ్రికల్చర్, స్థిరమైన వ్యవసాయ-ఆహార వ్యవస్థల పరంగా నమోదైన పురోగతి లు సహా వ్యవసాయ రంగంలో భారతదేశం సాధిస్తున్న పురోగతిని కళ్ళకు కట్టడం సమావేశం లక్ష్యం కాగా ఇందులో . సుమారు 75 దేశాల నుంచి సుమారు ఒక వేయి మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సు ఈ నెల 7 వరకు జరుగనుంది. సుస్థిర వ్యవసాయం-ఆహార వ్యవస్థల దిశగా పరిమాణం అనే థీమ్తో ఈ ఏడాది సదస్సు నిర్వహిస్తున్నారు. భారత్లో ఈ సదస్సు 65 ఏళ్ల తర్వాత నిర్వహించడం గమనార్హం. వ్యవసాయ రంగానికి సంబంధించి శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన వాటిని ప్రదర్శించనున్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని బలపరచడమే దీని ముఖ్య ఉద్దేశం.

## పెండింగ్ కేసుల పరిష్కారమే లక్ష్యంగా

# సుప్రీం ప్రత్యేక లోక్ అదాలత్‌లు

● 29 జూలై 2024 నుండి ఆగస్టు 3, 2024 వరకు సాగిన సామరస్య పరిష్కారాలు ● సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు ● తొలిసారిగా కోర్టు రూముల్లోకి మీడియాను, కెమెరాలకు అనుమతి ● పాల్గొన్న సర్వోన్నత న్యాయస్థానంలోని తొలి ఏడు ధర్మాసనాలు



న్యూఢిల్లీ ... పెండింగ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారాలను సులభతరం చేయడానికి భారత సుప్రీంకోర్టు 29 జూలై 2024 నుండి ఆగస్టు 3, 2024 వరకు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక లోక్ అదాలత్ను నిర్వహిస్తున్న విషయం విదితమే ఎన్నో ఏళ్లుగా లక్షలాది కేసులు వాయిదాలు పడటమో? ఇతర కారణాల వల్ల పెండింగ్లో ఉన్న విషయాన్ని గమనించిన సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 3వరకు వారం రోజుల పాటు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లు ఏర్పాటు చేసింది. కేసులను తగ్గించడమే దీని లక్ష్యంగా సాగిన ఈ అదాలత్లో పెండింగ్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి ఉద్దేశించినట్టు కుటుంబ సమస్యలు, ఆస్తుల వివాదాలు వంటి కేసులను పరిష్కరించుకున్నారు. అలాగే . సుప్రీం కోర్టులో పెండింగ్లో ఉన్న వివాహ, ఆస్తి వివాదాలు, మోటారు ప్రమాద క్లెయిమ్లు, భూసేకరణ, పరిహారం, సర్వీస్ మరియు లేబర్కు సంబంధించిన కేసులతో సహా సెటిల్మెంట్ అంశాలను కలిగి ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు వీలు కల్పించాయి. సర్వోన్నత న్యాయస్థానంలోని తొలి ఏడు ధర్మాసనాలు ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలను వేగవంతం చేయడం మరియు సామరస్యపూర్వక పరిష్కారాలను ప్రోత్సహించే సాధనంగా మెరుగుపరచడం లోక్ అదాలత్ను నిర్వహించడం అనేది సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే మరియు సమర్థవంతమైన న్యాయాన్ని అందించాలనే నిబద్ధతకు అనుగుణంగా ఉంటుందని న్యాయమూర్తులు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కాగా తొలిసారిగా కోర్టు రూముల్లోకి మీడియాను, కెమేరాలను అనుమతించడం విశేషంగా చెప్పక తప్పదు.



# విదేశాలకు సీఎం రేవంత్ రెడ్డి

● అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించనున్న సీఎం ● 14 రోజుల పాటు విదేశీ పర్యటన ● పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి టూర్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ప్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. సీఎం బృందం శుక్రవారం నేరుగా న్యూయార్క్ వెళ్లనుంది. 4వ తేదీన న్యూజెర్సీలో కార్యక్రమం జరగనుంది. 5 వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్తో భేటీ కానుంది. 14న హైదరాబాద్కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలభై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈసారి యాభై వేల కోట్లు టార్గెట్గా సీఎం ఫారెన్ టూర్ కొనసాగనుంది. ప్రైనికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా.. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు పయనమయ్యారు. పద్నాలుగ రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలో ఆయన పర్యటించనున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి న్యూయార్క్ రేవంత్ బయలుదేరనున్నారు. అమెరికాలో ఆరు రోజుల పర్యటన తర్వాత దక్షిణ కొరియాకు వెళ్తారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

## తెలంగాణలో 8 మంది ఐఏఎస్‌ల బదిలీ

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పట్నుంచి చిన్నస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారులు వరకూ భారీగా బదిలీలు జరిగిపోతున్నాయి.. దీంతో పాటు ప్రమోషన్స్ కూడా గట్టిగానే ఉన్నాయి. ఇక ఐఏఎస్, ఐపీఎస్ల బదిలీలు కూడా ఉన్నాయి. తాజాగా ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.
రవాణా, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్రాజ్
ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్గా టి.కె.శ్రీదేవి
కమర్షియల్ టాక్స్ కమిషనర్గా రిజ్వీకి అదనపు బాధ్యతలు
రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా హరీష్
మార్కెటింగ్ శాఖ డైరెక్టర్గా ఉదయ్కుమార్కు అదనపు బాధ్యతలు
పురపాలకశాఖ ఉపకార్యదర్శిగా ప్రియాంక
హెచ్ఎసీఏ ఎండీగా చంద్రశేఖర్రెడ్డి
మార్కెట్ ఫెడ్ ఎండీగా శ్రీనివాస్రెడ్డి బదిలీ అయ్యారు.
కాగా.. ఇటీవలే పలు జిల్లాల్లో కలెక్టర్ల బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. 20 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం, కరీంనగర్, నారాయణపేట, సూర్యాపేట జిల్లాలతో సహా 20 జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఆ తరువాత, లోక్ సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. అయితే ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.

# మార్పు కోసం అడుగులు

● భూపాలపల్లి ప్రాంతంలో 200 పరిశ్రమలు ● రాబోయే తరానికి వేలాది ఉద్యోగాలు ● వృత్తి నైపుణ్య కోర్సులు చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ● ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు ● వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం ● ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క,ఎంపీ కడియం కావ్య ● వన మహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం ఆగస్టు 03 మేజర్ న్యూస్:మార్పు కోసం అడుగులు వేస్తున్నామని భూపాలపల్లి ప్రాంతంలో 200 పరిశ్రమలు ఏర్పాటు చేసి రాబోయే తరానికి వేలాది ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామని మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలు అన్నారు. గణపురం మండలం గాంధీనగర్ సమీపంలోని మైలారం గుట్టపై ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు రూపాయలు 50 కోట్లు మంజూరు కాగా శనివారం మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దనసరి అనసూయ సీతక్క,ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు,ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు హాజరయ్యారు. మొదట కేటిపిపి తెలిపాడుకు మంత్రులు చేరుకొని నేరుగా రోడ్డు మార్గం ద్వారా గాంధీనగర్ చేరుకొని మొదట మొక్కలు నాటారు. ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన అనంతరం మంత్రులు మాట్లాడుతూ మా బాధ్యతల్లో భాగంగా ఎక్కడ కూడా విస్మరించకుండా 7 నెలల నుండి ఒక్క అడుగు తరువాత ఒక్క అడుగు వేస్తూ అభివృద్ధి చేస్తున్నామని భూపాలపల్లి జిల్లా లో నీటి వనరులు,ఖనిజ సంపద ఉందని భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం పరిధిలో రెండు బ్యారేజీలు ఉన్నాయని,గత ప్రభుత్వం వాటి ద్వారా భూపాలపల్లి ,మంథని నియోజక వర్గానికి ఒక్క ఎకరానికైనా నీరందించారా అని ప్రశ్నించారు.అశాస్త్రీయంగా బ్యారేజి కడితే కుంగిపోవడం మీరందరూ చూశారని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేశారని మాట్లాడుతున్నారని డిసెంబర్ 7 న ప్రమాణ స్వీకారం చేసి అధికారులను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం క్యాబినెట్ ముందుకు సాగిందని 9న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేశామని తెలిపారు. 63 కోట్ల ప్రయాణాలు మహిళా సోదరి మణులు చేశారని మహిళలను లక్షలాది కారులను చేస్తామంటే ప్రతి పక్షాలు నవ్వారని గుర్తు చేశారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభులు గా చేర్చి మహిళలను లక్షాధికారులను చేయడానికి ప్రణాళికలు రూపొందించామని ఈ సందర్భంగా మంత్రులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. మీ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డాడని గాంధీనగర్ వద్ద ఇండస్ట్రియల్ పార్కు కోసం కలెక్టర్ తో మాట్లాడి భూమి ఏర్పాటు చేసి నన్ను సంప్రదించారని ఆయన సంకల్పం తో మేము ఈరోజు శంకుస్థాపన చేసి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు.
భూపాలపల్లి ప్రాంతంలో 200 పరిశ్రమలను ఏర్పాటుకు చేస్తామని మొట్టమొదటి పరిశ్రమ శంకుస్థాపన ఇక్కడే ఉంటుందన్నారు.
ఐటీ రంగ ఉద్యోగులు కూడా సాఫ్ట్ వేరే కంపెనీలు కావాలని కోరుతున్నారని ఐటీ నిపుణులతో సంప్రదించి కార్యాచరణ రూపొందిస్తామని వారన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని మంత్రులు హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రులకు పలు వినతులు సమర్పించారు.

## సిద్దిపేట జిల్లాలో అడుగంటుతున్న ప్రాజెక్టులు

● మిడ్‌మానేరు నుంచి నీటిని ఎత్తిపోయండి ● మంత్రి ఉత్తమ్‌కు హరీశ్ లేఖ



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైలు ఉన్నారని చెప్పాడు. మిడ్మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయి.
గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక సాగర్లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నాను. అని లేఖలో పేర్కొన్నారు.



# దళిత బంధు పథకం దారి మళ్ళితే సహించేదే లేదు

● దళిత బంధు కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల వద్ద ఉన్నాయా?లేదా? ● వారంలోపు దారి మళ్ళిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలి ● చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి సాచురేషన్ మోడల్‌లో ఎంపిక ● 3462 మంది లబ్ధిదారులుగా గుర్తింపు ● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, సూర్య బ్యూరో ఆగస్టు 3: దళిత బంధు పథకం దారి మళ్లీతే సహించేది లేదని, వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం చింతకాని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండల దళిత బంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులతో దళిత బంధు పథక అమలుపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చింతకాని మండలంలో అర్హులైన లబ్ధిదారులందరికి దళిత బంధు పథక లబ్ధి మంజూరు అయినట్లు తెలిపారు. దళిత బంధు దుర్వినియోగంలో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో, ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర ఉంటుందన్నారు. మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తామని ఆయన అన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, అన్ని గ్రామాలను ప్రత్యేక అధికారులు సందర్శన చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరించాలన్నారు. దళిత బంధు కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా విచారణ చేయాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా గుర్తించి, వాటన్నిటిని వారంలోగా తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలన్నారు. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం కానీ, బదిలీ చేయడం నేరమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తామని ఆయన అన్నారు. డెయిరీ,మేకలు, గొర్రెలు యూనిట్లకు ఇన్సూరెన్స్ చేయించింది, చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పించారా అని అధికారులను ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యతని ఆయన అన్నారు. డెయిరీ యూనిట్లలో గేదెలు ఏమయ్యాయి? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు? విచారించాలన్నారు. జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ పనులలో ఉపయోగించాలన్నారు. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చర్యలు చేపెట్టాలన్నారు. దళితబంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలని, దళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలా ఉపయోగించుకుంటున్నారు అనే సమాచారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడంగాని, వెరొక్కరికి ధారాదత్తం చేయడానికి వీల్లేదని అన్నారు. దళిత బంధు పథకం లబ్ధిదారులు ఆ పథకం ఎలా నిర్వహిస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని, నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్ధిదారులు వ్యాపారం చేయాల్సిందేనని, వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన యూనిట్లు ఉండాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి సాచురేషన్ మోడ్ లో ఎంపిక కాగా, 3462 మంది లబ్ధిదారులని గుర్తించినట్లు తెలిపారు. 1888 మంది లబ్ధిదారులకు వంద శాతం దళిత బంధు లబ్ధి చేకూర్చగా, మిగిలిన 1574 మందికి మొదటి దఫా యూనిట్లు మంజూరు చేసి, గ్రౌండింగ్ చేశామన్నారు. మొదటి దఫా యూనిట్ల మొత్తం పోనూ, రూ. 28 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో, రూ. 2 కోట్లు గేదెలు, గొర్రెల యూనిట్ల కొనుగోలుకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఖాతాలో నిల్వ ఉన్నాయన్నారు. వారం రోజుల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామాల సందర్శన చేసి, మంజూరు యూనిట్ల స్థితిగతులు ఆరా తీస్తారని, దళిత బంధు పథకం పక్కదారి పట్టించిన చోట, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విజయవంతంగా నడుస్తున్న యూనిట్లకు సంబంధించి, లబ్ధిదారులకు రెండో దఫాలో ఏ తరహా యూనిట్లు మంజూరు చేయాలి, వారి ఆర్థికాభివృద్ధికి ఎలా చేస్తే బాగుంటుందనే దారిపై సమగ్రంగా పరిశీలన చేసి, నివేదిక సమర్పిస్తారని కలెక్టర్ అన్నారు. సమీక్ష లో గ్రామ ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల్లో మంజూరు యూనిట్లు, వాటి స్థితిగతులను వివరించారు. ఉప ముఖ్యమంత్రి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఇడి ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సహకార చైర్మన్ నాయుడు సత్యనారాయణ, చింతకాని మండల ఎంపిపి కె. పూర్ణయ్య, జెడ్పిటిసి పి. తిరుపతి కిషోర్, గ్రామ ప్రత్యేక అధికారులు/వివిధ శాఖల జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ఆఫీసు కూల్చేయండి

### అధికారులకు మంత్రి కోమటిరెడ్డి హుకుం



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః నల్లగొండ జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్ను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి.. మున్సిపల్ కౌన్సిల్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కమిషనర్, అడిషనల్ కలెక్టర్ను పిలిచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్కు ఇవాళ వ్యక్తిగతంగా నోటీసులు అందజేసి, తాను అమెరికా వెళ్లి వచ్చే లోగా అంటే ఈ నెల 11వ తేదీలోగా పార్టీ ఆఫీసును కూల్చేయాలని కమిషనర్ను ఆదేశించారు. లేదంటే కమిషనర్పై కేసు పెట్టి ఎందుకు కూల్చడం లేదో విచారించి జైలుకు పంపించాలని అడిషనల్ కలెక్టర్ను ఆదేశించారు. కమిషనర్ ఈ విషయంలో స్పందించకపోతే దగ్గరుండి బీఆర్ఎస్ ఆఫీసు కూల్చే విధంగా బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సూచించారు.
ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆఫీసు రేకులను విప్పి పార్టీ అధ్యక్షుడి ఇంటి దగ్గర పెట్టేసి వెంటనే కూల్చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ సమీప కాలనీలకు మంచినీటి సరఫరా నిమిత్తం 20 లక్షల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నివేదిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అదేవిధంగా స్త్రీ నిధి భవనం సైతం అక్కడ నిర్మించి పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.



## అక్బరుద్దీన్ ఓవైసీని చూసి గజగజలాడుతున్నారు.. ఎందుకు..?

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం ఏమీ చేయలేదని ప్రతి పక్షంలో కూర్చో పెట్టారు. రేవంత్ సర్కార్ ఏమి చేస్తామో చెప్పకుండా గత ప్రభుత్వాన్ని విమర్శించడం పనిగా పెట్టుకుంది.. విధ్వంసం, అప్పుల పాలు అయిన తెలంగాణలో 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఎలా జరుగుతుంది.. లక్ష 50 వేల కోట్ల రూపాయలతో మూసి ప్రక్షాళన ఎలా అవుతుంది.. అక్బరుద్దీన్ ఓవైసీకి రూ. 300 కోట్లు ఎలా ఇస్తారని అన్నారు అంటూ ప్రశ్నించారు. ఇక, కేంద్ర ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదంటే చెప్పమని అడిగితే చెప్పరు.. అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడితే సినిమా చూసినట్టు చూస్తారు.. బీజేపీకి టైమ్ ఇవ్వమంటే ఇవ్వరు.. అసెంబ్లీలో బూతు పురాణం మాట్లాడుతున్నారు.. అప్పుడే అప్పులు అంటారు.. అప్పుడే శంకుస్థాపనలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు.. రిటైర్ అధికారులతో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు.. వారి తర్వాత ఉద్యోగులు అనుమానాలు అని ఎమ్మెల్యే కే.వీ రమణ రెడ్డి అన్నారు. ఇక, మంత్రుల పేషీలో 20 మంది ఉన్నారు.. తమ వాళ్లను పెట్టుకుంటున్నారు.. దీని వల్ల ప్రజాధనం వృధాగా అవుతుందని వెంకట రమణ రెడ్డి పేర్కొన్నారు. ఒక్కో ఐఏఎస్ కు 8 డిపార్ట్ మెంట్ లు ఇస్తున్నారు.. ఐఏఎస్ లు బదిలీ అయితే అయినతో పని చేసిన వారిని తీసుకు పోతున్నారు.. ఆంధ్ర కేడర్ కు చెందిన అధికారులను అడ్డిఇస్తూ ముఖ్యమంత్రి పెట్టుకున్నారు.. తెలంగాణ పేరు చెప్పుకొని బతకడమే తప్ప చేసేదేమీ లేదు అని ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీలో వర్షం దెబ్బలు జీహెచ్ఎంసీ పరిధిలోనే పెట్టాలి అని డిమాండ్ చేశారు. కొడంగల్, మధిరకు ఎందుకు పోతుంది అని కాటేపల్లి వెంకట రమణ రెడ్డి ప్రశ్నించారు. కాగా, బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేయాల్సి వస్తుందని కలలో కూడా అనుకొని ఉండరు అని బీజేపీ ఎమ్మెల్యే కే.వీ రమణ రెడ్డి అన్నారు. వాళ్లు ఎగిరెగిరి పడితే వారి పరిస్థితి ఏందో అర్థం కావడం లేదా మీకు.. నిజాం అక్బరుద్దీన్ మీకు గుర్తుకు రావడం లేదా రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. అక్బరుద్దీన్ ఓవైసీని చూస్తే గజగజలాడుతున్నావ్.. నయా నిజాం లెక్క మాట్లాడుతున్నావ్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరు, ఒళ్ళు ఉందని ఇష్టమొచ్చినట్టు అసెంబ్లీలో మాట్లాడిన వారిని ఐదు సంవత్సరాలు పోటీ చేయకుండా సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీలో 500 కోట్ల రూపాయల యాడ్ స్కాం జరిగింది అని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి ఆరోపించారు

# నిబంధనల ప్రకారమే భూముల క్రమబద్ధీకరణ



- మూడు నెలల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ఎల్ఆర్ఎస్‌పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : లక్షలాది కుటుంబాలకు లబ్దిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వ భూమి మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. పై శనివారం నాడు జిల్లా కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఆ జిల్లా కలెక్టర్ ఆఫీసు నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆగస్టు 31 నుండి అక్టోబర్ 31, 2020 వరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను స్వీకరించింది, ఆమోదించింది. ఈ సమయంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. మొత్తం 25.70 లక్షల దరఖాస్తుల్లో హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు మరియు గ్రామ పంచాయతీల్లో 6 లక్షలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో 1.35 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తు దారులు సమస్య పరిష్కారం కొరకు నాలుగు సంవత్సరములు నుండి ఎదురుచూస్తున్నారు. ఈ దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతాక్రమములో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులను కలిపి మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటు చేయాలి. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్ లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్క్ లు) వెంటనే ఏర్పాటు చేసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు శిక్షణ కార్యక్రమం చేపట్టాలి, ఎల్ఆర్ఎస్ విధివిధానాలను వివరించే సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను చేపట్టాలని, జిల్లా కలెక్టర్ లు ఈ ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లేఅవుట్ ల క్రమబద్ధీకరణ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించబడిన లేఅవుట్ ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. ఆమోదించబడిన లేఅవుట్ యజమానులకు ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపూరి సోమన్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కవి, గాయకుడు ఏపూరి సోమన్న సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయనను ఏపూరి సోమన్న ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపూరి సోమన్న మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ అసెంబ్లీ వేదికగా దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందు ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ చేపడతామని ప్రకటించడం అభినందనీయ మన్నారు. ఎస్సీ వర్గీకరణను బలపరుస్తూ సుప్రీంకోర్టు తీర్పు రావడానికి గత కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉషా మెహర కమిషన్ రిపోర్టును సుప్రీంకోర్టులో మాదిగ, మాదిగ ఉపకులాల తరవున న్యాయ శాస్త్రంలో నిష్ణాతులైన న్యాయవాదుల ద్వారా ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ముందు చట్టబద్ధమైన వాదనలు వినిపించి అనుకూలమైన తీర్పు రావడానికి తెలంగాణ ప్రభుత్వం తరవున పూర్తి సహాయ సహకారాలు అందించి కృాఎషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహల కృషి ఉందని గుర్తు చేశారు. మాదిగ ఉపకులాల జాతులు ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఉంటుందన్నారు. 30 ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు న్యాయమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పు ను మాదిగ, మాదిగ ఉపకులాల విజయంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుప్రీం తీర్పును అనుసరించి వర్గీకరణ ఫలాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా ప్రకటించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఏపూరి సోమన్న తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు తదితరులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహలను సన్మానించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తాం

- రాష్ట్ర వ్యాప్తంగా 5700 విత్తన ఉత్పత్తి దారులు
- ఖమ్మం మార్కెట్‌లో 72 వేల బ్యాగుల నిల్వ సామర్థ్యం
- ప్రభుత్వ గోదాములు ఖాళీ - ప్రైవేటు గోదాములు ఫుల్
- ఆయిల్ పాం విస్తీర్ణం పెంచాలని సూచన
- నర్సరీల్లో నాణ్యమైన మొక్కలు పెంచాలని ఆదేశాలు
- ఖమ్మం మార్కెట్‌ను దేశంలోనే అగ్రగామి మార్కెట్‌గా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ చైర్మన్‌లతో భేటీలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ బ్యూరో , ప్రతినిధి : సెక్రటేరియట్ లో శనివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ, కోపరేటీవ్, మార్కెటింగ్, జౌళి శాఖల అధికారులు, అనుబంధ కార్పోరేషన్ల చైర్మన్లతో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడ్ కార్పోరేషన్ లో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి చేసి రైతులకు సరఫరా చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 5700 విత్తన ఉత్పత్తిదారులు ఉన్నారని, వారంతా సీడ్ సర్టిఫికేషన్ నాణ్యతా ప్రమాణాల ప్రకారం విత్తనాల ఉత్పత్తి చేస్తున్నారని, ఆగ్రోస్, డిసిఎం ఎస్ , పిఎసిఎస్ ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని సీడ్ కార్పోరేషన్ చైర్మన్, అధికారులు తెలపగా, మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో వరి విత్తనాల ఉత్పత్తితో పాటు, మిగతా పంటల ఉత్పత్తిని పెంచాలన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు రావాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం మీద ఆధారపడకుండా, టెక్నాలజీని ఎలా వాడుకోవచ్చో తెలుసుకోవా లన్నారు. రైతాంగానికి మేలు జరుగుతుందనే భావన అన్ని కార్పోరేషన్లు కల్పించాలని, కార్పోరేషన్లన్ని బలోపేతం చేయాలన్నారు. మనం అధికారంలో ఉన్నవుడు రైతులకు ఎంతవరకు సేవ చేయగలం అన్నది మనందరి బాధ్యత అని కార్పోరేషన్ చైర్మన్ లు అందరికి దిశానిర్దేశం చేశారు. మన గోదాములు ఖాళీ ఉంటే ప్రైవేట్ గోదాములు అన్ని నిండుగా ఉంటున్నాయంటే లోపం ఎక్కడుందో గమనించాలి. మన గోదాములన్ని 100 శాతం కెపాసిటీతో నిండుగా ఉండాలి. వివిధ సంస్థల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములన్నీ పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలి. వాటిని వినియోగంలోకి ఎలా తేవాలో ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. బోర్డులలో సభ్యుల నియామకం కూడా ముఖ్యమంత్రి వచ్చిన తర్వాత చేపట్టాలి. ఆగ్రోస్ కు పునర్వైభవం తీసుకురావాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేది, రైతులకు మేలు జరిగేది ఏ నిర్ణయమైన ప్రభుత్వం ఆమోదం ఇస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో ఆయిల్ పాం విస్తీర్ణం పెంచడానికి తగు చర్యల తీసుకోవాలని మంత్రి వర్యులు ఆయిల్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పాం నర్సరీలలో నాణ్యమైన మొక్కలను పెంచాలని, నర్సరీలలో ఎప్పటికప్పుడు పనికిరాని మొక్కలను ఏరివేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. 2024-25 సంవత్సరంలో నిర్దేశించిన ఆయిల్ పాం లక్ష్యం ఒక లక్ష ఎకరాలను సాగు చేయుటకు రైతులతో సమావేశాలు ఏర్పాటుచేసి ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృాఎష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పాం సాగు, వివిధ ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కోసం రాయితీలు ఇస్తు, పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని మంత్రివర్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆధునీకరించడానికి చేపట్టాల్సిన చర్యల మీద మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం మార్కెట్ లో ప్రస్తుతం సుమారు 72 వేల బ్యాగుల నిల్వ సామర్థ్యం ఉండగా, ఆధునికరించడంతో ఈ సామర్థ్యాన్ని 1.37 లక్షల బ్యాగుల వరకు పెంచుకోవచ్చని, అంతేకాకుండా ఒపెన్ ఏరియాలలో నిల్వ ఉంచే అవకాశాన్ని కూడా కలిగించవచ్చని, దాని వలన మరో 1.20 లక్షల బ్యాగుల సామర్థ్యాన్ని కలిగించవచ్చు అని పేర్కొన్నారు. ఖమ్మం మార్కెట్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో డిజైన్ చేసి, నూతన సాంకేతికతతో దేశంలోనే అగ్రగామి మార్కెట్ గా తీర్చిదిద్దేలా ప్రణాళికలను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా రైతులకు మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు పర్యావరణహితంగా మార్చి సౌరపానెల్ ఏర్పాటు చేసే విధంగా, నీటి సేకరణ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ రైతులకు ఉత్తమ వాణిజ్య సదుపాయాలు అందించే స్థాయిలో అభివృాఎద్ధి చేసే విధంగా ప్రణాళికలను రూపొందించాలని, రైతులకు లాభం చేకూరే విధంగా పరిష్కారాలను రూపొందించాలని, ఖమ్మం మార్కెట్ ను దేశంలోనే ఆదర్శవంతమైన మార్కెట్ గా తీర్చిదిద్దాలని, ఆధునికరణ పనులు వేగంగా మొదలుపెట్టాలని అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, తెలంగాణ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, తెలంగాణ స్టేట్ కోఆపరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగ రాఘవ్ రెడ్డి, తెలంగాణ స్టేట్ కోఆపరేటీవ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి, తెలంగాణ స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ మార్క్ ఫెడ్ చైర్మన్ గంగారెడ్డి , వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, టెస్కో మేనేజింగ్ డైరెక్టర్ శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి గారు, వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ ఉదయ్ , హార్టికల్చర్ సంచాలకులు యాస్మిన్ , తెలంగాణ స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ ఎండీ కొర్ర లక్ష్మీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నడిబొడ్డున తిరుగుతున్నా

# ఎక్కడికి రమ్మంటావ్

### దానం నాగేందర్‌కు కౌశిక్ రెడ్డి సవాల్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: దేశంలో 2లక్షల 2 వేల ఉద్యోగాలు భర్తీ చేసింది కేసీఆర్ మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆయన తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన సవాలుకు కాంగ్రెస్, బీజేపీ నోరు మెదపడం లేదని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. అసెంబ్లీలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్పైనా కౌశిక్ రెడ్డి విమర్శలు గుప్పించారు. జాబ్ క్యాలెండర్లో ఉద్యోగ ఖాళీల వివరాలు లేవని ఆయన అన్నారు. జాబ్ క్యాలెండర్పై ఎవరి సంతకం లేదని పేర్కొన్నారు. తేదీలు, ఉద్యోగ ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై ఇష్టమొచ్చినట్లుగా అసభ్య పదజాలంతో దూషించిన దానం నాగేందర్పైనా కౌశిక్ రెడ్డి సీరియస్ అయ్యారు. దానం నాగేందర్కు ముఖ్యమంత్రి మైక్ ఇప్పించి తమను తిట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో దానం నాగేందర్ సంస్కారం లేకుండా మాట్లాడారని మండిపడ్డారు. నిరుద్యోగుల కోసం తాము కొట్లాడుతుంటే.. దానం నీచమైన మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. దానం మాటలన్నీ నిరుద్యోగులను ఉద్దేశించినవేనని చెప్పారు. ఎక్కడికి రమ్మంటావో చెప్పు అంటూ సవాలు విసిరారు. లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి ఉప్పల్లో ఉరికించింది మరిచిపోయావా అని ప్రశ్నించారు. దానం నాగేందర్ రెడ్డికి ఎమ్మెల్యే పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని కౌశిక్ రెడ్డి తెలిపారు. దానం నాగేందర్కు సిగ్గుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ముదిరాజ్‌ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం విజప్తి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో ఉండబడే ముదిరాజుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా ముదిరాజ్ కులస్తులను డి గ్రూవు నుండి ఏ గ్రూవులోకి మార్చాలని తెలిపారు., గత ప్రభుత్వం ఇచ్చిన 6 జీవోను అమలుపరిచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ముదిరాజ్ మత్స్యకారులకు కొత్త సొసైటీలు మరియు ఉన్న సొసైటీలో సభ్యత్వం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తున్న కార్పొరేషన్ లో చైర్మన్/ డైరెక్టర్స్ గా ముదిరాజులకు అవకాశం కల్పించాలని కోరారు. నియమించిన ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కి పదిమంది డైరెక్టర్స్ ను నియమించి పదివేల కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒకే ఒక్క నియోజకవర్గం మక్తల్ నియోజకవర్గం నుంచి గెలిచిన వాకిడి శ్రీహరి ముదిరాజ్ కు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్యులుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉండబడే మత్స్యకారులకు మత్స్యకారుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. నీటి విస్తీర్ణంతో సంబంధం లేకుండా మత్స్యకార కుటుంబాలలోని 18 సంవత్సరాలు నిండిన యువతి/ యువకులకు మత్స్యకారులుగా సహకార సంఘాల లో సభ్యత్వం కల్పించాలని కోరారు. గిరిజన ప్రాంతాలలో 1/70 యాక్ట్ మూలముగా ఇతర కులం వృాఎత్తులు చేసుకునేవారు సులువుగా చేసుకున్నప్పటికిని మత్స్యకారులకు సొసైటీలో చేయకుండా గిరిజనులు అడ్డుతగులుతుండడంతో గిరిజన ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులకు ఉపాధి కోల్పోవుచున్నారు కావున ఇతర కులాలు తమ కులవృాఎత్తులు చేసుకున్నట్టు మత్స్యకారులు కూడా కులవృాఎత్తులు చేసుకునే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా కోరుచున్నాము. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రాజెక్టులలో మల్టీ నేషనల్ కంపెనీలతో సోలార్ ప్లాంటు కేజీ కల్చర్ పెట్టాలని చేసుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు పరచాలి దీని మూలంగా మత్స్యకారుల జీవితాలకు ఉపాధి లేకుండా పోతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముదిరాజులు వివిధ స్థాయిలలో శక్తి వంచన లేకుండా కృాఎషి చేసినందున కాంగ్రెస్ పార్టీ సమస్త గత నిర్మాణంలో మరియు లోకల్ బాడీ ఎన్నికల్లో వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ జెడ్పిటిసి జిల్లా పరిషత్ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండోమెంట్ చైర్మన్ గ్రంథాలయ చైర్మన్ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ తో పాటు అన్ని స్థానాలలో పోటీ చేసే అవకాశం తో పాటు నామినేటెడ్ అవకాశాలు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం కోకాపేటలో ముదిరాజ్ భవన్ కు కేటాయించిన ఐదు ఎకరాల స్థలమును బండ ప్రకాష్ ముదిరాజ్ కుల పెద్దలకు సంబంధం లేకుండా తన ముగ్గురు అనుసరులతో ట్రస్ట్ చేసుకోవడం జరిగింది ఆ ట్రస్టును వెంటనే రద్దు చేయాలన్నారు. ముదిరాజ్ కులస్తుల అందరిని కలిపి ట్రస్ట్ వేసి ఆ ట్రస్టు ద్వారా భవన నిర్మాణం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భవన నిర్మాణానికి కావలసిన నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.


# ములుగులో పరిశ్రమ ఏర్పాటు చేస్తాం : మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ములుగులో పరిశ్రమ ఏర్పాటు చేస్తామని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. అభివృద్ధి. అంత పట్టణాలకు కేంద్రం అవుతుందన్నారు. పట్టణీకరణతో వలసలు పెరిగాయన్నారు. దీనికి కారణం గ్రామాల్లో ఉపాది లేకపోవడంతో పట్టణాలకు వెళుతున్నారని తెలిపారు. పల్లెల్లో ఉపాధి అవకాశం కలిపించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. అందులో భాగంగా.. గ్రామాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ములుగులో కూడా పరిశ్రమ ఏర్పాటు చేస్తామని శుభవార్త చెప్పారు. ప్రజల కోసం కాదు బీఆర్ఎస్ వాళ్ళు అన్నారు. అధికారం పోయింది అనే అక్కస్సు తోనే కొలువుల కోసం ధర్నాలు అంటున్నారని తెలిపారు. 10 ఏళ్ల అధికారం లో ఉండగా ఒక్క ఉద్యోగం ఇవ్వని వాళ్ళు ఇప్పుడు ఉద్యోగాల కోసం అంటూ ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ ఇచ్చామన్నారు. డీఎస్సీ పెట్టినం ఇవి తట్టుకోలేక.. మొన్నటి వరకు అధికారం లో ఉన్నవాళ్లు యువతను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొన్న పడ్డా వర్షాలకు దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులకోసం మరిన్ని నిధులు ఇస్తామన్నారు.

# సీఎంను, నన్ను కించపరచడం వల్లే సహనం కోల్పోయా




తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: అసెంబ్లీలో తనను కావాలని భారాస ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శించారు. హైదరాబాద్ ఆదర్శ్నగర్లోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శాసనసభలో హైదరాబాద్ అభివృద్ధిపై తనకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆటంకం కలిగించారన్నారు. బయటకు చెప్పలేని పదాలతో దూషించారని ఆరోపించారు. వారు మాట్లాడింది మైక్లో రికార్డు కాలేదని పేర్కొన్నారు. సీఎంను, తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేశానని తెలిపారు. నేను చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్ వాడుక భాషలోవే... అవి ఎవరికైనా బాధ కలిగిస్తే క్షమాపణ చెబుతున్నా. అధికారం కోల్పోవడం వల్ల బీఆర్ఎస్ నేతలు ఆవేదనతో రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి వారు సభను సజావుగా జరగకుండా అడ్డంకులు సృాఎష్టించారు. గత పదేళ్లుగా ఏనాడూ నా లాంటి వారికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రాలేదు. బీఆర్ఎస్ఎమ్మెల్యేలు అభివృద్ధికి సహకరించి తమ పద్ధతిని మార్చుకోవాలి దానం నాగేందర్ తెలిపారు.



## నాగార్జున సాగర్‌కు 4.94లక్షల క్యూసెక్కుల భారీ వరద

తెలంగాణ బ్యూరో|ప్రతినిదిః నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యాముకు ఇన్ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 1418, ఎల్ఎల్బీసీ (ఏఆర్ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. డ్యాముకు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.

# బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వెంటనే సమగ్ర కుల జనగణన జరిపి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జనసభ వివిధ కుల సంఘాలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్, ఇతర బీసీ, కుల సంఘాలతో కలిసి, ఈనెల 10న ఇందిరా పార్క్ దగ్గర తలపెట్టిన బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్ ను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామరెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కి కట్టుబడి వెంటనే సమగ్ర కులజనగణన చేయాలని స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ఏ సంఘాలు కూడా కాంగ్రెస్ పార్టీని అడగలేదని, తమకు తాము కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను బీసీ జన సభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ ప్రశ్నించారు. కేవలం ఓట్ల కోసమే సమగ్ర కులజనగణన చేస్తామని, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మరోసారి బీసీలను గొంతు కోయాలని చూస్తుందని ఆరోపించారు. బీసీల సత్యాగ్రహ దీక్షను కుల సంఘాలు, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, పార్టీల కతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని రాజారాం యాదవ్ పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వరులు, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు పిడికిలి రాజు, అల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, టీ.జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృాఎష్ణ, అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీకృాఎష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు వుట్ల వీరేశం యాదవ్, నవ సంఘర్షణ సమితి నాయకులు శ్రవణ్ గౌడ్, లింగస్వామి గౌడ్, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ బొడ్డుపల్లి లింగం, ఓయూ జెఏస్ నాయకుడు మన అశోక్ యాదవ్, జక్కుల మధు యాదవ్, హిందూ బీసీ ఆజాదీ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు దేశం మహేష్ గౌడ్, అంబేద్కర్ ఆజాదీ సంఘ్ కొంగర నరహరి, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి ముదిరాజ్, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్, బి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్, ఆల్ ఇండియా ఓ బి సి స్టూడెంట్స్ స్టూడెంట్స్ నేషనల్ ప్రెసిడెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉన్నత విద్యకై తెలంగాణ ప్రభుత్వం ఫెలోషిప్‌తో చేయూత



- ప్రతిభావంతులైన విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఫెలోషిప్‌తో ఆర్థిక సాయం
- అమెరికాలో ఉన్నత విద్య కోసం నలుగురు విద్యార్థులు ఎంపిక
- బ్యాచ్‌కు ఇద్దరు చొప్పున నలుగురు విద్యార్థులను ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- నలుగురు విద్యార్థులకు రెండేళ్లకు 2.22 కోట్లు విడుదల
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, తల్లిదండ్రులు

తెలంగాణ బ్యూరో , ప్రతినిధి : అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించడానికి (మాస్టర్స్), తెలంగాణ ప్రభుత్వం తరవున ప్రతిభావంతులైన నలుగురు విద్యార్థులను రాష్ట్ర వ్యవసాయ శాఖ ఫెలోషిప్ తో ఎంపిక చేసి అన్ని ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలోని ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ, కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీల నుండి 2023-24, 2024-25, 2025-26 సంవత్సరాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు, ఆబర్న్ యునివర్సిటీ, అలాబామా స్టేట్, అమెరికాలో ఉన్నత విద్య (మాస్టర్స్) చదవాలని భావించే విద్యార్థులను ఒక్కో యూనివర్సిటీ నుండి బ్యాచ్ కు ఇద్దరు విద్యార్థుల చొప్పున నలుగురు విద్యార్థులను పైలట్ పద్దతిలో ఈ ఫెలోషిప్కు ఎంపిక చేసి నందులకు విద్యార్థులు, వారి తల్లితండ్రులు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని కలిసి మంత్రివర్యులకు, ముఖ్యమంత్రివర్యులకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఈ విద్యా సంవత్సరం 2023-24 లో పి జె టి ఎస్ ఏ యు ఎస్ కె ఎల్ టి ఎస్ హెచ్ యు ల నుండి డిగ్రీ పూర్తి చేసి ఆబర్న్ యునివర్సిటీ , అలాబామా స్టేట్, అమెరికాలో ఉన్నత విద్య కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులలో నలుగురు విద్యార్థులకు ఎంపిక చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఫెలోషిప్ కు ఎంపికయిన విద్యార్థులకు అయ్యే ఖర్చు ను కూడా ప్రభుత్వమే భరిస్తుందని, ఒక్కో విద్యార్థికి రెండు సంవత్సరాలకు గాను రూ. 55.50 లక్షల చొప్పున మొత్తం నలుగురు విద్యార్థులకు రెండు సంవత్సరాల కాలానికి రూ. 2.22 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఎంపికయిన అభ్యర్థులు యొక్క అభిప్రాయాలు, విజయ గాధలు అందరికీ ఆదర్శప్రాయం అని, మా ప్రభుత్వం రాష్ట్రంలోని పేద విద్యార్థులు, ఆయా రంగాల్లో ప్రతిభ చూవుతున్న అభ్యర్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఉద్యోగాల కల్పన, ఉన్నత విద్యను అభ్యసించాలనే వారికి అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎంపికయిన విద్యార్థులను అభినందించారు. ఫెలోషిప్ అభ్యర్థుల అభిప్రాయాలు సేకరించగా 1. కుమారి ప్రవల్లిక వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం, గోపనపల్లి గ్రామానికి చెందిన అయిలయ్య, రేణుకల కుమార్తె. సాధారణ వ్యవసాయకుటుంబంలో జన్మించిన కారణాన తల్లిదండ్రులు పడే కష్టాన్ని చూస్తూ పెరిగి, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనే ఉన్నతాశయంతో బిఎస్ సి అగ్రికల్చర్ కోర్సును ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ నుండి పూర్తి చేసి అమెరికాలో బయో సిస్టమ్ ఇంజనీరింగ్ లో ఎంఎస్ చేయడానికి అడ్మిషన్ సాధించింది. 2. కుమారి పావని కరీంనగర్ జిల్లా వీణవంక మండలం, మామిడాలపల్లి గ్రామానికి చెందినకుమారి పావని, సంపత్రెడ్డి, రమా దంపతుల కుమార్తె. తన సోదరి ఇంజనీరింగ్ విభాగంలో పట్టభద్రురాలు. వ్యవసాయ కుటుంబానికి చెందిన కారణంగా ఆ రంగంలో చిన్నప్పటి నుండి అభిరుచి కలిగి ఆమె బి ఎస్ సి హార్టికల్చర్ కోర్సును కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుండి పూర్తి చేయడం జరిగింది. ప్రస్తుతం అమెరికాలో హార్టికల్చర్ లో ఎం.ఎస్ చేయడానికి అడ్మిషన్ లభించింది.

3. కుమారి ఐశ్వర్య హైదరాబాద్ కు చెందిన గోలి రాజేశ్వర్, సంగీత దంపతుల కుమార్తె కుమారి ఐశ్వర్య. ఆమెకు ఎలాంటి వ్యవసాయ సంబంధమైన పరిజ్ఞానం లేకున్న ఇంటర్మీడియట్ లో బి పి సి తీసుకున్నప్పటి నుండి, క్రమేపీ వ్యవసాయంపైన మక్కువ పెరుగుతూ వచ్చింది. అంతే కాకుండా వ్యవసాయరంగంలో విస్తృాఎతమౌతున్న అవకాశాలను దృాఎష్టియందుంచుకొని బి ఎస్ సి అగ్రికల్చర్ కోర్సును ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ నుండి పూర్తి చేసి అమెరికాలో క్రాప్ , సాయిల్,ఎన్విరాన్మెంటల్ సైన్స్ లో సీటు సంపాదించుకుంది. 4. కుమారి నిధా బేగం హైదరాబాద్ నగరానికి చెందిన మహమ్మద్ రియాజుద్దీన్,నాజియా బేగం దంపతుల కుమార్తె. చిన్నప్పటి నుండి నిధా బేగం ఎం బి బి ఎస్ అభ్యసించాలని అనుకునేది. కానీ తానొక్కటి తలిస్తే దైవమొకటి నిర్ణయించిందన్న విధంగా ఇంటర్మీడియట్ తర్వాత బి ఎస్ సి హార్టికల్చర్ విభాగంలో ఆమెకు సీటొచ్చింది. తరువాత బి ఎస్ సి హార్టికల్చర్ కోర్సును కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుండి పూర్తి చేయడం జరిగింది. ఇప్పుడు అమెరికాలో హార్టికల్చర్ లో ఎం.ఎస్ చేయడానికి అడ్మిషన్ లభించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్, వ్యవసాయ, ఉద్యాన యూనివర్సిటీ ఇన్ ఛార్జి కులపతులు పాల్గొన్నారు.



# స్నేహ బంధమూ....

# ఎంత మధురము....

స్నేహం... ఓ మధురం
స్నేహం... ఓ ధైర్యం
స్నేహం... ఓ త్యాగం
స్నేహం... ఓ సంబరం
షరతులేమి లేనిదే...స్నేహం
కష్ట సుఖాల్లో తోడుండేదే...స్నేహం
హొదా, కులమతాలు లేనిదే...స్నేహం
వయస్సు, లింగబేధాలు లేనిదే...స్నేహం
మంచిని బోధించి దారి చూపేదే...స్నేహం
మందిలించి బాగోగుల్ని చూసేదే...స్నేహం
కలత చెందిన మనసుకి దివ్య ఔషధమే...స్నేహం
కంటికి దూరమైనా మనసుకు దగ్గరుండేదే..స్నేహం
బాల్యం నుంచి జీవితకాలం తోడుండేదే...స్నేహం
భగవంతుడు కుటుంబ బంధాన్ని సృష్టిస్తే...
మనిషి స్నేహ బంధాన్ని సృష్టించాడు.
అదృష్టమైన అనుబంధమే... ఈ స్నేహం

**స్నేహ బంధాన్ని జరుపుకోవడానికి సరిహద్దులు, దేశాలు మరియు నేపథ్యాలకు అతీతంగా ఉండే ప్రత్యేక స్మారక చిహ్నం. ఈ అద్భుతమైన రోజును ఐక్యరాజ్యసమితి స్థాపించినప్పటి నుండి ప్రతి సంవత్సరం మాదిరిగానే, స్నేహితుల దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీగా వస్తోంది. మానవ అనుబంధానికి పునాది స్నేహం. పరస్పర గౌరవం, విశ్వాసం, మద్దతు మరియు భాగస్వామ్య అనుభవాలు ఈ కనెక్షన్కి మూలస్తంభం అని చెప్పక తప్పదు. ఈ సృష్టిలో మనిషి సృష్టించుకున్న ఏకైక అనుబంధమే...స్నేహబంధం అనటంలో సందేహం లేదు. మరి ఈ స్నేహం చివరి వరకు అండగా ఉంటుంది... మరిన్ని వివరాలలోకి వెళితే...**



స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం... స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా కడదాక నీడలాగ నిను వీడి పోదురా... అంటూ కవులు రాసిన కవితాసుధ స్నేహానికి ఉన్న విశిష్టతను ఎన్ని విధాలుగా కొనియాడినా కూడా ఆ స్నేహబంధంలోని మధురానుభూతి వర్ణింప శక్యం కానిది. స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని ఇతివృత్తంగా తీసుకుని నిర్మించిన అనేక చలన చిత్రాలు ఘనవిజయాలను సాధించి, కనకవర్షాన్ని కురిపించ దానికి ప్రధాన కారణం సమాజంలో స్నేహ బంధంపై ఉన్న ఉన్నతమైన భావనే. కృష్ణకుచేలులు, కర్ణదుర్యోధనులు, అన్నదమ్ములైనా స్నేహితులుగా కడదాకా జీవితాన్ని సాగించిన రామలక్ష్మణులు మన పురాణ ఇతిహాస స్నేహితులు.

**నియమ నిబంధనలు, ప్రణాళికలు, ఎల్లలు లేనిదే... స్నేహం:**

స్నేహం అనేది ఇలా ఉండాలి, అలా ఉండకూడదు అనే నిర్దిష్టమైన నియమ నిబంధనలు, ప్రణాళికలు, అంచనాలు ఏమి స్నేహితుల మధ్య ఉండవు. స్నేహానికి వయసుతో, కులమతాలతో, స్థితిగతులతో, లింగభేదంతో, ఎల్లలతో సంబంధం ఉండదు. ఎవరి మధ్యనైనా స్నేహం చిగురించవచ్చు. అలా చిగురించిన స్నేహాన్ని ఎలాంటి వ్యత్యాసాలను, తారతమ్యాలను చూపించి మాన్పించలేము. ఒకసారి ఏర్పడ్డ స్నేహం చిన్నచిన్న కష్టాలు, కలతలు, అపార్థాలు వచ్చినా కూడా తిరిగి మరింత పటిష్టమై జీవితాంతం కొనసాగుతూనే ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు కులమతాల తారత మ్యాలు, స్థితిగతుల వ్యత్యాసాలను చూపి స్నేహాన్ని వదులుకో మన్నా కూడా వదలకుండా కొనసాగించిన అనుభవాలు, జ్ఞాపకాలు మన మధ్యనే ఎన్నో ఉన్నాయి.

**ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క బంధంలా మారగలిగే శక్తి**

స్నేహబంధం ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క బంధం లాగా తన రూపాన్ని మార్చుకుని ప్రవర్తించగల శక్తివంతమైనది. ఒకసారి గురువులా మారి మంచిని బోధించి మంచి మార్గాన్ని చూపిస్తుంది. మరొకసారి తల్లిదండ్రుల్లాగా మారి మంచి చెడులను విశ్లేషించి వివరంగా చెప్పి, మందిలించి మన బాగో గుల్ని చూస్తుంది. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి ప్రశాంతతను కలిగించి ధైర్యాన్నిచే దివ్య ఔషధంగా మారుతుం ది. మన సంతోషంలో నవ్వుగా మారి మనల్ని నవ్విస్తుంది. బాధలో దుఃఖంగా మారి మన దుఃఖంలో సగపాలు పంచుకుంటుంది. చివరికి ఎంత త్యాగానికైనా సిద్ధపడే మరువలేని అనుబంధంగా మారుతుంది ఈ స్నేహం.



**కంటికి దూరమైనా మనసుకు దగ్గరుండేదే... స్నేహం:**

బాల్యంలో, ప్రాథమిక విద్యలో, తెలిసి తెలియని వయసులో ప్రారంభమైన స్నేహం కట్టె కాలే వరకు మనతోనే నడుస్తుంది. మరి ఇన్ని సంవత్సరాల జీవిత ప్రయాణంలో మన కంటికి దగ్గరగా లేకపోయినా... మన మనసుకు దగ్గరగా ఉంటూ... అండగా ఉంటూ... మనకు ధైర్యం చెప్పేదే స్నేహం. బాధకైనా... సంతోషానికైనా... విషయం తెలిసినంతలోనే ఎంత దూరాన ఉన్నా కూడా సమయం తీసుకోకుండా మన ముందుండే ఆత్మీయ బంధమే ఈ స్నేహం. బాల్యంలో పరిచయమైన స్నేహితులందరూ వృద్ధాప్య ఛాయలు వచ్చినా కూడా ఎన్ని పనులున్నా ఆపుకుని " పూర్వ స్నేహితుల కలయిక" లను ఏర్పాటు చేసుకునే ఉన్నతమైన సంప్రదాయాన్ని సమాజంలో మనం తరచుగా చూస్తూనే ఉంటాం. అదే స్నేహానికి ఉన్న విడదీయలేని అనుబంధం. అలాంటి కలయికలు సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తాయి.

**మనసిప్పి మాట్లాడుకునే ఆత్మీయ బంధమే... స్నేహం:**

ఈ సృష్టిలో బాల్యం నుండి యుక్త వయసు వరకు ధైర్యంగా ఆప్యాయంగా మనసులోని సంతోషాలను బాధలను వ్యక్త పరచుకునే ఆత్మీయ బంధం అమ్మ. యుక్త వయసులో మన చుట్టూ కుటుంబ బంధాలు ఎన్ని ఉన్నా కూడా మనం ఎవరికీ చెప్పుకోలేని బాధలను మొట్టమొదటిగా ధైర్యంగా ఏమి దాచుకోకుండా వ్యక్తపరచుకునే ఏకైక బంధం ఈ సృష్టిలో ఏదైనా ఉందంటే అది తప్పకుండా స్నేహమే అయ్యింటుంది. మన సంతోషంలో సంతోషమే బాధలో బాధై మన అడుగులో అడుగు నడిచేదే ఈ స్నేహం.

**దేవుడు కుటుంబాన్ని సృష్టిస్తే... మనిషి స్నేహితుడిని సృష్టించుకున్నాడు:**

మనం ఈ భూమి మీద జన్మించిన తర్వాత అనేక బంధాలు మన చుట్టూ ఏర్పడతాయి. తల్లి, తండ్రి, అన్నదమ్ములు, అక్కచెల్లెలు ఇలా చెప్పుకుంటూ వెళితే అనేక బంధాలను, బంధుత్వాలను మన ప్రయత్నం, ప్రమేయం, ఇష్టం, ఎంచుకునే వెలుసుబాటు లేకుండానే ఆ భగవంతుడే మనకు కల్పిస్తాడు. అంతేకాదు, మన గురువులు, జీవిత భాగ స్వాములు కూడా తల్లిదండ్రులే నిర్ణయాల మేరకే మనకు పరిచయం అవుతారు. కానీ, మనకు ఉగ తెలిసిన తర్వాత మన అభిరుచులకు, మనస్తత్వానికి దగ్గరగా ఉండి, మన మనసుకు నచ్చిన స్నేహితుడిని మాత్రం మనమే ఎంచుకుం టాము. ఈ భూమి మీద మనకు మనమే సొంతంగా ఎంచుకునే బంధం ఏదైనా ఉందంటే... అది తప్పకుండా స్నేహబంధమే. అందుకే ప్రతి మనిషికి అతని స్నేహితుడు ఎప్పుడూ ప్రత్యేకమే.

**కుటుంబ బంధాల్లో కూడా స్నేహబంధం :**

స్నేహం అనేది కొత్తగా పరిచయమైన ఇద్దరు వ్యక్తుల మధ్య, విద్యార్థుల మధ్య లేదా సహోద్యోగుల మధ్య మాత్రమే ఏర్పడే బంధమే కాదు. భార్య భర్తలు, కుటుంబ సభ్యులు, బంధుల మధ్య కూడా మంచి స్నేహం ఏర్పడుతుంది. స్నేహం అనేది ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల మధ్య పొరపచ్చాలు తగ్గి ఒకరినొకరు అర్థం చేసుకుని మసులుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. కుటుంబ బంధాల మధ్య స్నేహబంధం ఉంటే, సమస్యలు తీవ్ర రూపం దాల్చక ముందే పరిష్కారమై, ఆ కుటుంబం మరింత పటిష్టంగా ఉంటుంది. అందుకే కుటుంబ బంధాలు స్నేహబంధంతో పెనవేసుకొని ఉండాలి.



**మనిషి సృష్టించిన సామాజిక విప్లవ బంధమే... స్నేహ:**

మనిషి సృష్టించుకున్న స్నేహ బంధాన్ని ఒక సామాజిక విప్లమని చెప్పవచ్చు ఎందుకంటే, ఒక కుటుంబంలో ఉన్న సమస్యలను ఆ కుటుంబానికి చెందిన స్నేహితులు, ఒక వీధిలో ఉన్న వైశ్యామ్యాలను ఆ వీధిలో స్నేహబంధం ఉన్న యువకులు , రెండు రాష్ట్రాల మధ్య ఉన్న వైరాలను ఆ ఇరు రాష్ట్రాలలో స్నేహం కలిగిన నాయకులు , రెండు దేశాల మధ్య ఉన్న యుద్ధ మేఘాలను, ఆ దేశాలను పరిపాలించే నాయకుల మధ్య ఉన్న స్నేహభావం పరిష్కరించిన సంఘటనలు చరిత్ర పుటలలో ఎన్నో ఉన్నాయి. ఒకసారి మనం క్రీస్తు పూర్వం చరిత్రను గుర్తు చేసుకున్నా కూడా స్నేహ సంబంధాలను కలిగి ఉన్న రాజ్యాలు, ప్రజలు సుఖ సంతోషాలతో శాంతియుతంగా జీవించారని చదువుకున్న చరిత్ర పాఠాలను మనం మర్చిపోలేము. అందుకే స్నేహం అనేది మనిషి సృష్టించుకున్న ఒక సామాజిక విప్లవ బంధం.

**రక్తసంబంధం కాకపోయినా... రక్తం చిందించడానికైనా...**

వెనుకాడనిదే...ఈ స్నేహం. స్నేహంలో నిజమైన స్నేహం, అబద్ధమైన స్నేహం అనే రెండు రకాల స్నేహాలు ఉండవు. స్నేహమంటేనే... నిజమైనది, స్వచ్ఛమైనది మరియు కపటం లేనిది. అసత్యమైనది, కపటమైనది మరియు అస్వచ్ఛమైనది స్నేహమే కాదు. కొందరి జీవితాలలో బాల్యంతో మొదలైన స్నేహం జీవితపు చివరి అంచుల వరకు కొనసాగుతూనే ఉంటుంది. మరికొందరి జీవితాలలో వృద్ధాప్యంలో కొత్త స్నేహాలు చిగురించి, భరోసాగా నిలుస్తాయి. ప్రతీ రోజు మాట్లాడుకోకున్నా అవసరమైనప్పుడు మనకు ధైర్యం చెప్పి ఓదార్చే నేస్తం ఉన్నాడనే నమ్మకమైన ఆలోచన మనకు కొండంత ధైర్యాన్ని, ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే స్నేహితుడు ఎంత దూరంగా ఉన్నా కూడా మనకు మాత్రం దగ్గరగానే ఉన్నాడనే అనుభూతి, అనుభవమే కలుగుతాయి. కష్టంలో, సుఖంలో, బాధలో మరియు సంతోషంలో నేనున్నానని నిలబడే స్నేహితుడు దొరకటం ఒక గొప్ప అదృష్టం. అందుకే స్నేహబంధం అదృష్టమైన అనుబంధం. ఇంత విశిష్టతను కలిగి ఉన్న ఈ స్నేహ బంధానికి గుర్తుగా జరుపుకునే "స్నేహితుల దినోత్సవం" సందర్భంగా స్నేహితులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.

**ననుబోలు రాజశేఖర్, 9885739808**

## స్నేహితుల దినోత్సవం మూల చరిత్ర



1930లో యునైటెడ్ స్టేట్స్ కి చెందిన హాల్ మార్క్ గ్రీటింగ్ కార్డుల వ్యవస్థాపకుడు జాయిస్ హాల్ మొదటిసారిగా ఫ్రెండ్షిప్ డే భావనను ప్రతిపాదించారు. అయితే, దీని వెనుక వ్యాపార దృక్పథం ఉండటంతో ఈ ప్రతిపాదన అంతగా ప్రాచుర్యం చెందలేదు. 1935వ సంవత్సరం ఆగస్ట్ మొదటి శనివారం రోజున అమెరికా ప్రభుత్వం చేతిలో హతమైన తన స్నేహితుడిని మర్చిపోలేని మరో స్నేహితుడు ఆ తరువాత రోజైన ఆదివారంనాడు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని"ఇంటర్నేషనల్ ఫ్రెండ్షిప్ డే" గా ప్రకటించిందనేది కొందరి వాదన. 1958లో, పరాగ్వే మనస్తత్వవేత్త మరియు విద్యావేత్త అయిన డాక్టర్ ఆర్టెమియో బ్రాచో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఆలోచనను ప్రతిపాదించిన తర్వాత ఫ్రెండ్షిప్ డేని జరుపుకునే సాంప్రదాయం గణనీయంగా పెరిగిందనేది మరికొందరి వాదన. ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 27, 2011న అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించింది. UN జనరల్ అసెంబ్లీ జూలై 30ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచంలో ఈ స్నేహితుల దినోత్సవాన్ని వివిధ దేశాలు వివిధ తేదీల్లో జరుపుకుంటున్నాయి. భారతదేశం అమెరికా ఆగస్టు నెలలో వచ్చే మొదటి ఆదివారం నాడు ఈ స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటాయి.



## స్నేహితుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం




ఈ విశ్వంలో అనేక వైవిధ్యాలు కలిగిన దేశాలు, రాష్ట్రాలు, జిల్లాలు, ప్రాంతాలు, నగరాలు, వీధులు, కుటుంబాలు ఉన్నాయి. వీటన్నిటికీ జీవన సరళిలో, కట్టుబొట్టులో, భాషలలో, యాసలలో, సంస్కృతిలో ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నింటా చూసినా అనేక భిన్నత్వాలు మనకు కనబడతాయి. అలాంటి భిన్నత్వాలలో ఏకత్వాన్ని తీసుకురాగల ఏకైక బంధమే ఈ స్నేహం. ప్రపంచ దేశాల ప్రజలకు స్నేహ బంధానికి ఉన్న ఔన్నత్యాన్ని తెలియజేసి వారిలో మనమందరం స్నేహితులమే అనే భావన కల్పించి ప్రపంచ శాంతిని నెలకొల్పడమే ఈ ప్రపంచ స్నేహితుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని గుర్తించడం ద్వారా శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహించడంలో స్నేహం యొక్క ఔచిత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. దేశాలు వివిధ సవాళ్లను ఎదుర్కొంటున్నందున, శాంతియుత సంబంధాలను కొనసాగించడం చాలా కీలకం. స్నేహ భావాలను పెంపొందించడం ద్వారా దేశాల మధ్య పరస్పర అవగాహన పెరిగి శాంతియుత వాతావరణం నెలకుంటుంది. ప్రపంచ శాంతి మరియు స్థిరత్వం యొక్క విస్తృత లక్ష్యానికి ఈ "స్నేహితుల దినోత్సవం" దోహదం చేస్తుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.



## 'ఆమె' తొమ్మిది సార్లు ఓడిపోయింది పదోసారి గెలిస్తే.. ఎందుకింత రచ్చ

### ఇమానె ఖెలిఫ్‌కు మాజీ ఛాంపియన్ మద్దతు

పారిస్: అల్జీరియా బాక్సర్ ఇమానె ఖెలిఫ్ లింగ వివాదంపై సోషల్ మీడియా వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లో ఇటలీకి చెందిన బాక్సర్‌పై కేవలం 46 సెకన్లలోనే బౌట్‌ను గెలిచింది. దీంతో పలు దేశాల ప్రజాప్రతినిధులు సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమెను పోటీల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే, ఇమానెకు ఐర్లాండ్ మాజీ ఛాంపియన్ అమీ బ్రాడ్‌హర్ట్ మద్దతుగా నిలిచింది. నెట్టింట ఇమానెను బెదిరించే ధోరణిని ఆపేయాలని కోరింది. గతంలో 'ఆమె' 9 సార్లు ఓడిపోయిందని అమీ గుర్తు చేసింది. "వ్యక్తిగతంగా ఆమె మోసం చేసిందని అనుకోవడం లేదు. ఇమానె పుట్టడమే అలా ఉంది. అది మన నియంత్రణలో ఉండని విషయం. గతంలో దాదాపు 9 పోటీల్లో ఆమె ఓడిపోయింది. విమర్శలు చేసేవారి మాటలే నిజమే అయితే ప్రతి బౌట్‌లోనే గెలవాలి కదా.. ఇకనైనా బెదిరింపులు ఆపాలి" అని అమీ పోస్టు చేసింది. బాక్సింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ 2022లో ఖెలిఫ్‌ను అమీ ఓడించడం గమనార్హం.

**నిరంతరం పర్యవేక్షిస్తున్నాం: ఐవోసీ**

అథ్లెట్లకు సంబంధించి సోషల్ మీడియాలో బెదిరింపులపై ఒలింపిక్ కమిటీ స్పందించింది. "ఆన్‌లైన్ చాలా వరకు దుర్వినియోగం అవుతోంది. అథ్లెట్ల పట్ల వేధింపులు ఎక్కువతున్నాయి. క్రీడాకారులతో నిరంతరం కాంటాక్ట్ అవుతూనే ఉన్నాం" అని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధికార ప్రతినిధి మార్క్ ఆడమ్స్ వెల్లడించారు.
ఖెలిఫ్‌ను హంగేరీ బాక్సర్ లుకా హమోరి క్వార్టర్ ఫైనల్స్‌లో ఢీకొట్టనుంది. ఈ క్రమంలో ఆమె స్పందిస్తూ.. "నా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తానని హామీ ఇస్తున్నా. విజయం సాధించే వరకూ పోరాడతా. మహిళల బాక్సింగ్‌లో ఆమె తలపడటం కరెక్టా? కాదా? అనేది నాకనవసరం. దాని గురించి ఆందోళన పడటం లేదు" అని హమోరి పేర్కొంది.

## హ్యాట్రిక్ మిస్..

# తృటిలో చేజారిన మూడో పతకం

పారిస్: భారత యువ షూటర్ మను బాకర్‌కు నిరాశ ఎదురైంది. పారిస్ ఒలింపిక్స్‌లో మూడు పతకాలు సాధించే అవకాశం చేజారింది. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో కొద్దిలో పతకంపై గురి తప్పింది. నాలుగో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇంతకుముందు మహిళల 10మీ మహిళల ఎయిర్ పిస్టల్‌లో, సరబ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి 10మీ ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కాంస్యాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే.
ఫైనల్‌లో స్టేజ్ వన్‌ను మను బాకర్ కాస్త నెమ్మదిగా ప్రారంభించింది. ఇక్కడ సిరీస్ 1లో కేవలం 2 షాట్లను మాత్రమే కొట్టింది. అయితే, ఆ తర్వాత నుంచి మెరుగైన ప్రదర్శన చేసింది. సిరీస్ 2లో 4, సిరీస్ 3లో 4 షాట్లు కొట్టి పైకి ఎగబాకింది. సిరీస్ 6 వరకు అత్యుత్తమంగా షూట్ చేసిన బాకర్ ఏకంగా రెండో స్థానానికి చేరుకుంది. అయితే, ప్రత్యర్థి షూటర్లు కూడా నాణ్యమైన ప్రదర్శనతో తీవ్ర పోటీని తప్పలేదు. ఎలిమినేషన్ చివర్లో సిరీస్ 8లో కేవలం రెండు షాట్లను మాత్రమే కొట్టడంతో మను బాకర్ రేసులో వెనుకబడిపోయింది.
అదే సమయంలో హంగేరీ అథ్లెట్ మేజర్ వెరోనికా 3 షాట్లతో థర్డ్ ప్లేస్‌లోకి దూసుకుపోయింది. దీంతో మను బాకర్ నాలుగో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కొరియాకు చెందిన యాంగ్ జిన్ స్వర్ణం గెలుచుకోగా.. ఫ్రాన్స్ షూటర్ కామెలీ రజతం, హంగేరీ క్రీడాకారణి మేజర్ వెరోనికా కాంస్య పతకం సొంతం చేసుకున్నారు.







## ఒలంపిక్స్‌లో నేడు

# భారత్‌కు బిగ్ డే

- బరిలో లవ్లీనా, లక్ష్యసేన్, హాకీ టీమ్
- అందరి కళ్లు ఇండియా పైనే ఫోకస్

పారిస్: ఒలంపిక్స్ 2024లో భారత అథ్లెట్ల నిరాశాజనక ప్రదర్శన కొనసాగుతోంది. శనివారం కూడా భారత్కు ఒక్క పతకం రాలేదు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత షూటర్ మను భాకర్ మరో పతకాన్ని తృూటిలో చేజార్చుకుంది. మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో పోటీ పడిన మను భాకర్.. శనివారం జరిగిన ఫైనల్లో నాలుగో స్థానంలో నిలిచి మూడో పతకాన్ని అందుకోలేకపోయింది. భారత ఆర్చర్లు దీపికా కుమారి, భజన్ కౌర్లు తీవ్రంగా నిరాశపరిచాడు. క్వార్టర్ ఫైనల్లో దీపికా కుమారి, ప్రీక్వార్టర్లో భజన్ కౌర్లు ఓటమిపాలయ్యారు. ఇప్పటి వరకు భారత్ 3 కాంస్య పతకాలు గెలవగా.. ఈ మూడు షూటింగ్లోనే వచ్చాయి. మను భాకర్ రెండు.. స్వప్నిల్ కుసాలే ఒక పతకం సాధించారు. ఆదివారం భారత్కు కీలక మ్యాచ్లు ఉన్నాయి. టోక్యో ఒలింపిక్ బ్రాంజ్ మెడలిస్ట్, మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహైన్.. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధిస్తే లవ్లీనాకు కాంస్య పతకం ఖాయం అవుతోంది. బ్యాడ్మింటన్ సింగిల్స్లో భారత్ స్టార్ లక్ష్యసేన్ సెమీఫైనల్ మ్యాచ్ ఆడనున్నాడు. ఈ మ్యాచ్లో విజయం సాధిస్తే లక్ష్యసేన్కు రజతం కన్ఫామ్ అవుతోంది. ఓడితే కాంస్య పోరు ఆడాల్సి ఉంటుంది. భారత హాకీ టీమ్ క్వార్టర్ ఫైనల్స్లో గ్రేట్ బ్రిటన్తో ఆడనుంది.

**రేపటి భారత పూర్తి షెడ్యూల్ ..**

షూటింగ్: 25 మీటర్ల ఫైర్ పిస్టోల్ పురుషుల క్వాలిఫికేషన్-స్టేజ్1: విజయ్వీర్ సిధు, అనిష్-12.30 గంటలకు ఆమె వల్లే ఒలింపిక్ మెడల్స్ సాధించాను: మను భాకర్ (వీడియో)ఆమె వల్లే ఒలింపిక్ మెడల్స్ సాధించాను: మను భాకర్ (వీడియో)
హాకీ: పురుషుల క్వార్టర్ ఫైనల్స్: భారత్ గ్రేట్ బ్రిటన్-మధ్యాహ్నం 1.30 గంటలకు
అథ్లెటిక్స్: మహిళలు 3000 మీటర్ల స్టీపుల్చేజ్ రౌండ్ 1: పారుల్ చౌదరి-మధ్యాహ్నం 1.35 గంటలకు
పురుషుల లాంగ్ జంప్ క్వాలిఫికేషన్-జెస్విన అల్డ్రిన్-మధ్యాహ్నం 2.30 గంటలకు
బాక్సింగ్: మహిళల 75 కేజీల క్వార్టర్ఫైనల్స్: లోవ్లినా బోర్గోహైన్ వర్సెస్ లి కియాన్ ఆఫ్ చైనా- మధ్యాహ్నం 3 గంటలకు
బ్యాడ్మింటన్: పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్: లక్ష్యసేన్ వర్సెస్ విక్టోర్ అక్సెల్సెన్(డెన్మార్క్)-- మధ్యాహ్నం 3.30 గంటలకు
సెయిలింగ్: పురుషుల డింగీ రేస్ 7, 8: విష్ణు శరవణన్-మధ్యాహ్నం 3.35 గంటలకు మహిళల డింగీ రేస్ 7, 8: నేత్ర కుమనన్- సాయంత్ర 6 గంటలకు

## ఆర్చరీ క్వార్టర్ ఫైనల్‌లో

# భారత్ ఓటమి



- వ్యక్తిగత విభాగంలో నిరాశపరచిన భారత మహిళా ఆర్చర్లు
- ప్రిక్వార్టర్స్‌లో వెనుదిరిగిన దీపికా కుమారి, భజన్ కౌర్

పారిస్: పారిస్ ఒలంపిక్స్‌లో మన ఆర్చర్ల పోరాటం ముగిసింది. ఈ సారి కూడా పతకం లేకుండానే ఇంటిముఖం పట్టారు. వ్యక్తిగత విభాగంలో భారత మహిళా ఆర్చర్లు నిరాశపర్చారు. క్వార్టర్ ఫైనల్‌లో దీపికా కుమారి 4-6 తేడాతో నామ్ సుహ్యెన్ (దక్షిణ కొరియా) చేతిలో ఓటమిపాలైంది. మరో ఆర్చర్ భజన్ కౌర్ ప్రిక్వార్టర్స్‌లోనే నిష్క్రమించింది. క్వార్టర్స్‌లో తొలి సెట్‌ను 28-26తో సొంతం చేసుకున్న దీపిక.. రెండో సెట్‌లో మొదటి బాణం విసిరి 10కి 10 పాయింట్లు సాధించింది. తర్వాత గురి తప్పి ఆరు పాయింట్లే సాధించడంతో సెట్‌ను కోల్పోయింది. మూడో సెట్‌లో పుంజుకుని 29-28తో నెగ్గింది. తర్వాత రెండు సెట్లలో దీపిక ఆశించిన మేరకు ప్రదర్శన చేయలేదు. నాలుగో సెట్‌లో రెండు బాణాలకు 10కి 10కి పాయింట్లు సాధించిన భారత ఆర్చర్.. ఒక దానికి మాత్రం 7 పాయింట్లే రాబట్టి మూల్యం చెల్లించుకుంది. ఈ సెట్‌లో ప్రత్యర్థి 29 పాయింట్లు సాధించి స్కోరు సమం చేసింది. చివరి సెట్‌లో దీపిక వరుసగా 9, 9, 9 పాయింట్లు చేయగా.. దక్షిణ కొరియా ఆర్చర్ 10, 9, 10 పాయింట్లు చేసి విజయం సాధించింది. దీంతో ఆర్చరీలో భారత్ పతక ఆశలకు తెరపడింది. అంతకుముందు ప్రిక్వార్టర్స్‌లో దీపికా కుమారి 6 - 4 తేడాతో రోపెన్ (జర్మనీ)పై విజయం సాధించింది. తొలి సెట్‌ను దీపిక సునాయసంగా దక్కించుకోగా.. సెట్ టై అయింది. మూడో సెట్‌లో దీపిక విజయం సాధించి 5-1తో ఆధిక్యంలో నిలిచింది. నాలుగో సెట్‌లో జర్మనీ ఆర్చర్ గెలిచింది. చివరి సెట్ కూడా టై కావడంతో ఇద్దరికి ఒక్కో పాయింట్ ఇచ్చారు. దీంతో రెండు పాయింట్ల తేడాతో దీపికా కుమారి గెలుపొందింది.

**ఒక్క పాయింట్‌తో ప్రిక్వార్టర్స్‌లో ఓడిన భజన్ కౌర్**



మహిళల వ్యక్తిగత విభాగం ప్రిక్వార్టర్స్‌లో భజన్ కౌర్ ఒక్క పాయింట్ తేడాతో ఓటమిపాలైంది. కౌర్‌పై 5 - 6 తేడాతో చోరునిసా (ఇండోనేసియా) విజయం సాధించింది. ఐదు సెట్లు ముగిసేసరికి స్కోర్లు సమం అయ్యాయి. దీంతో మ్యాచ్ షూట్ ఆఫ్ రౌండ్‌కు వెళ్లింది.
ఇందులో ఇండోనేసియా ఆర్చర్ మెరుగైన ప్రదర్శన చేసి ముందంజ వేసింది. భజన్ కౌర్ 28-29తో మొదటి సెట్‌ను చేజార్చుకుంది. తర్వాత పుంజుకున్న భారత ఆర్చర్ 27-25తో రెండో సెట్‌లో విజయం సాధించింది. మూడో సెట్‌లో కౌర్ 26-28తో ఓటమిపాలైంది. నాలుగో సెట్‌లో ఇద్దరూ సమానంగా స్కోర్లు సాధించారు. కీలకమైన ఐదో సెట్‌ను 18 ఏళ్ల భజన్ కౌర్ 27-26తో సొంతం చేసుకోవడంతో పాయింట్లు 5-5తో సమం అయ్యాయి.

# ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడల్‌తో గర్ల్‌ఫ్రెండ్‌కి లవ్ ప్రపోజల్

పారిస్: ఒలంపిక్స్ 2024లో ఇప్పటివరకు 7 రోజుల గేమ్స్ పూర్తయ్యాయి. ప్రతిదేశం వీలైనన్ని ఎక్కువ పతకాలు సాధించాలని ప్రయత్నిస్తోంది. అయితే ఈసారి ఒలంపిక్స్లో కొన్ని వివాదాలు కూడా కనిపిస్తున్నాయి. వీటన్నింటి మధ్య క్రీడాభిమానులకు ఓ కొత్త స్టోరీ కనిపించింది. ఈ ఒలంపిక్స్ చైనా క్రీడాకారుడికి అత్యంత ఎక్కువగా గుర్తుండిపోయే ప్రత్యేక క్షణంలా నిలిచింది. ఈసారి ఒలంపిక్స్లో గోల్డ్ మెడల్తో పాటు పెళ్లి ప్రపోజల్ కూడా తెచ్చుకోవడంలో ఈ క్రీడాకారుడు సక్సెస్ అయ్యాడు.

**మొదట బంగారు పతకం.. ఆపై పెళ్లి ప్రపోజల్..**

చైనీస్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు హువాంగ్, కియాంగ్ తమ జీవితంలో పారిస్ ఒలంపిక్స్ను ఎప్పటికీ మరచిపోలేరు. జెంగ్ సివేతో కలిసి మిక్స్ డబుల్స్లో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ చైనా క్రీడాకారులు దక్షిణ కొరియా జోడీ కిమ్ వాన్ హెూ, జియోంగ్ నా యున్ల జోడీని ఓడించారు. ఈ మ్యాచ్లో చైనాకు చెందిన చోయ్ 21-8, 21-11తో 41 నిమిషాల్లో దక్షిణ కొరియా జోడీని ఓడించింది.
మిక్స్ డబుల్స్ ఈవెంట్ ముగిసిన తర్వాత, పతకాల ప్రదానం వేడుక జరిగింది. ఇక్కడ హువాంగ్, కియోంగ్ బంగారు పతకాన్ని అందుకున్నారు. అనంతరం కూడా చాలా సంతోషంగా ఉంది. ఈ క్రమంలో బాయ్ఫ్రెండ్ ఆమెకు ప్రపోజ్ చేశాడు. ఇది చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇందుకు ఆమె నో చెప్పలేకపోయింది. బాయ్ఫ్రెండ్ లియూ యూచెన్ తన ప్రేమను తన స్టైల్లో ప్రపోజ్ చేశాడు. హువాంగ్ యాకియోంగ్కు ఉంగరాన్ని అందించాడు. లియూ యూచెన్ కూడా ఒక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి. చైనా తరపున ఆడుతుంది.

**గత పారిస్ ఒలింపిక్స్లోనూ ఇలాంటి దృశ్యమే..**

హువాంగ్ యా కియోంగ్, లియు యుచెన్ కంటే ముందు కూడా, ఒలింపిక్స్ ప్రారంభంలో ఇలాంటి దృశ్యం కనిపించింది. ఓపెనింగ్ వేడుక సందర్భంగా ఓ అర్జెంటీనా ఆటగాడు తన సహచర క్రీడాకారిణికి అందరి ముందు ప్రపోజ్ చేశాడు. అర్జెంటీనా పురుషుల హ్యాండ్బాల్ జట్టు ఆటగాడు పాబ్లో సిమోనెట్ అర్జెంటీనా మహిళల హాకీ జట్టు క్రీడాకారిణి, కాంపోయ్కు మోకాలిపై ప్రపోజ్ చేశాడు. ఇద్దరు ఆటగాళ్లు 2015 నుంచి డేటింగ్లో ఉన్నారు. ఈ క్రమంలో ఒలింపిక్ గేమ్స్ను ఓ స్పెషల్ మూమెంట్లా మార్చుకున్నారు. ఈ వీడియోను ఎక్స్ హ్యాండిల్లో షేర్ చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# ఒలంపిక్స్‌లో సాత్విక్-చిరాగ్ ఓటమి

### తాప్సీ భర్త మథియాస్ కీలక నిర్ణయం

పారిస్: ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ లో భారత్‌కు తొలి డబుల్స్ పతకాన్ని అందిస్తారని ఆశించిన సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి జోడీ నిరాశపర్చిన సంగతి తెలిసిందే. పారిస్ ఒలింపిక్స్ పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఈ జంట అనూహ్య రీతిలో ఓటమిపాలై విశ్వ క్రీడల నుంచి నిష్క్రమించింది. ఈ నేపథ్యంలో వీరికి కోచింగ్ ఇచ్చిన ప్రముఖ కోచ్, నటి తాప్సీ భర్త మథియాస్ బో కీలక నిర్ణయం తీసుకున్నాడు. కోచింగ్ బాధ్యతలకు వీడ్కోలు పలికాడు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఉద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. "నా కోచింగ్ రోజులు ముగిశాయి. ఇక భారత్‌లోనే గాక ప్రపంచంలో ఎక్కడా ఈ బాధ్యతలను కొనసాగించబోను. నా జీవితంలో సుదీర్ఘ సమయాన్ని బ్యాడ్మింటన్ హాల్‌లో వెచ్చించాను. కోచ్ బాధ్యత కొంత ఒత్తిడితో కూడుకున్నదే. ఇక అలసిపోయా. ఈ అవకాశం ఇచ్చిన భారత బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు. ఇక్కడ ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయి" అని మథియాస్ బో రాసుకొచ్చాడు. ఒలింపిక్స్‌లో పతకం రానప్పటికీ చివరి వరకు పోరాడిన సాత్విక్-చిరాక్ జోడీని ప్రశంసించాడు. "ఇప్పుడు మీలో ఎంత బాధ ఉందో అర్థం చేసుకోగలను. జీవితాన్ని ఉత్తమమైన మార్గంలో తీర్చిదిద్దుకునే క్రమంలో ఎంతో శ్రమపడినప్పటికీ.. ఇక్కడ ఆశించిన ఫలితం దక్కలేదు. భారత్‌కు పతకం తీసుకెళ్లాలని మీరు బలంగా కోరుకున్నారు. కానీ, ఈసారి అవకాశం రాలేదు. అయినప్పటికీ ఈ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. గాయాలను తట్టుకుని, అంకిత భావంతో ఆడినందుకు గర్వంగా ఉంది" అని మథియాస్ మెచ్చుకున్నాడు. డెన్మార్క్ బ్యాడ్మింటన్ ఆటగాడైన మథియాస్ బో.. లండన్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించాడు. టోక్యో ఒలింపిక్స్‌కు ముందు సాత్విక్-చిరాగ్ జోడీకి కోచ్‌గా చేరాడు. ఈ ఏడాది మార్చిలో నటి తాప్సీ ని వివాహం చేసుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలు అందుకున్న తన భర్త గురించి చాలా మందికి తెలియకపోవడం బాధాకరమని ఇటీవల తాప్సీ అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.



సూర్య cinema@suryaa.com

విజయవాడ
ఆదివారం
4 ఆగస్ట్ 2024

10

సూర్య సినిమా

# 'మిస్టర్ బచ్చన్' రొమాంటిక్ మెలోడీ జిక్కీ



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' పై ఎక్సయిట్మెంట్ నెక్ట్స్ లెవల్‌కి చేరుకుంది. రెండు పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. మేకర్స్ థర్డ్ సింగిల్- జిక్కీ సాంగ్‌ని రిలీజ్ చేశారు. మిక్కీ జె మేయర్ తన అద్భుతమైన ఆర్కెస్ట్రేషన్‌తో మెస్మరైజింగ్ నెంబర్‌ని కంపోజ్ చేశారు. సాంగ్‌లో మోడరన్, క్లాసిక్ టచ్‌ని అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఈ సాంగ్ వండర్ ఫుల్ మ్యూజికల్ గ్రాండియర్‌ని అందిస్తోంది. లిరిక్ రైటర్ వనమాలి పొయిటిక్ డెప్త్ తో ఎమోషన్‌ని కంప్లీట్ చేశారు. కార్తీక్, రమ్య బెహరా అందించిన వోకల్స్ టాప్ క్యాలిటీ, మెలోడీ ఇంటర్‌ప్లే సాంగ్ ఎసెన్స్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. విజువల్‌గా రవితేజ, భాగ్యశ్రీ బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకుంటారు. భాగ్యశ్రీ తన బ్యూటీ, డైనమిక్ హిప్ మూవ్‌మెంట్‌లతో ఆకట్టుకుంటుంది. ఈ పాటలో విజువల్స్ స్టన్నింగ్‌గా వున్నాయి. అద్భుతంగా వేసిన సెట్‌లు, రియల్ కాశ్మీర్ లోకేషన్స్ కట్టిపడేశాయి. కాశ్మీర్ సీనిక్ బ్యూటీ గ్రేట్ అంథంటసిటీ యాడ్ చేసింది. బృందా మాస్టర్ కొరియోగ్రఫీ ఎక్స్ ట్రార్డినరీగా వుంది. ఈ రొమాంటిక్ మెలోడీ నిజంగా మిమ్మల్ని మ్యూజికల్ పారడైజ్‌లోకి తీసుకువెళుతుంది. నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్



తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందున భరత్ భూషణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిగారిని కలిసి పుష్ప గుచ్ఛం అందించి తెలుగు సినీ ఇండస్ట్రీ సమస్యలు మరియు గద్దర్ అవార్డ్స్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు భరత్ భూషణ్ మాట్లాడుతూ : ఎంతో బిజీ షెడ్యూల్ ఉండి కూడా కలవడానికి అవకాశం ఇచ్చి ముచ్చటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇండస్ట్రీలో ఉన్న సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం నుంచి ఎప్పుడు సహాయం అందుతుందని ఆయన చెప్పడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ... తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు భరత్ భూషణ్‌కి అభినందనలు. నా అమెరికా పర్యటన తర్వాత తెలుగు సినీ ఇండస్ట్రీలో మీటింగ్ ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం తరపు నుంచి ఎలాంటి సపోర్ట్ కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు.

## 'తండేల్' టీం మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్

యువ సామ్రాట్ నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ "తండేల్". ఈ సినిమాకి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్



బర్త్ డే సందర్భంగా 'తండేల్' టీం ఆయనకు విషెస్ తెలియజేసింది. హీరో నాగ చైతన్య, డైరెక్టర్ చందూ మొండేటి, నిర్మాత బన్నీవాసు, దేవిశ్రీని కలిసి బర్త్ డే విషెస్ అందించారు. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'తండేల్'లో మ్యూజిక్ ఒక మేజర్ హైలెట్ గా వుండబోతుంది. సినిమా కోసం చార్ట్ బస్టర్ అల్బమ్ కంపోజర్ చేశారు దేవిశ్రీ. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సెన్సేషనల్ గా వుండబోతున్నాయి. తర్వలోనే మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు. 'తండేల్' లో నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి-గ్లామర్ అవతార్‌లలో కనిపిస్తారు. మ్యాసీవ్ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్ లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్‌మార్క్‌లను సెట్ చేయనుంది.

## గూఢచారి2 నుంచి ఆరు స్టన్నింగ్ మూమెంట్స్

హీరో అడివి శేష్ తన సెన్సేషనల్ స్పై థ్రిల్లర్ గూఢచారి 6వ యానివర్సరీ సందర్భంగా ఫ్యాన్స్ కోసం ట్విట్టర్‌లో థ్రిల్లింగ్ అనౌన్స్ మెంట్స్ చేశారు. స్టన్నింగ్ మూమెంట్స్ తో ఫ్యాన్స్ ని థ్రిల్ చేశారు. గూఢచారి కి సీక్వెల్ గా రూపొందుతున్న ఫ్రాంచైజీని న్యూ హైట్స్ కు ఎలివేట్ చేస్తోంది. ఇప్పటికే 40% షూటింగ్ పూర్తి కావడంతో, మేకర్స్ సినిమాని ఇంటర్నేషనల్ స్కేల్‌లో ప్రజెంట్ చేస్తూ ఆరు స్టైలిష్ యాక్షన్ మూమెంట్‌లను రిలీజ్ చేశారు. ఈ మూమెంట్స్ ఇండియాలోనే కాకుండా గ్లోబల్ ప్లాట్‌ఫార మ్‌లో ప్రత్యేకంగా నిలిచే స్పై థ్రిల్లర్‌ను ప్రజెంట్ చేస్తున్నాయి. 2025 సెకండ్ హాఫ్‌లో గ్రాండ్‌గా విడుదల కానున్నఅన్ని ప్రధాన భారతీయ భాషల్లో అవైలబుల్ గా ఉంటుంది. ఇది వైడ్ రేంజ్ లో ప్రేక్షకులకు రీచ్ అవుతోంది. ఈ చిత్రానికి వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహించారు. శేష్‌తో కలిసి రైటర్ గా కూడా ఉన్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ.. "గూఢచారి సినిమా చాలా ప్రత్యేకమైనది. గత 6 సంవత్సరాలుగా ఈ సినిమా గురించి ప్రశంసలు వింటూనే వున్నాను.



## శ్రీకృష్ణుడుగా రాజమౌళి

నెంబర్ వన్ దర్శకుడిగా రాజమౌళి ప్రపంచ స్థాయికి తన ఇమేజ్ పెంచుకున్నారు. బాహుబలి 2, ఆర్ఆర్ఆర్ తర్వాత హాలీవుడ్ దర్శక, నిర్మాతలు సైతం రాజమౌళి నుంచి రాబోయే నెక్ట్స్ సినిమా ఏంటనేది వేచి చూస్తున్నారు. అలాగే ఈ సారి చేయబోయే సినిమా ఎలా ఉండబోతోందనేది తెలుసుకోవాలనే క్యూరియాసిటీ చాలా మందిలో ఉంది. సూపర్ స్టార్ మహేష్ బాబుతో రాజమౌళి ప్రస్తుతం సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా సుమారు 800-1000 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కనున్నట్లు టాక్ వినిపిస్తోంది. కె.ఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయ్యింది. ప్రీప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. ఇదిలా ఉంటే రాజమౌళి గురించి డాక్యుమెంటరీ బయోపిక్ ని ప్రముఖ జర్నలిస్ట్ అనుపమ చోప్రా తెరకెక్కించారు. ఇది నెట్ ఫ్లిక్స్ లో కొద్ది రోజుల క్రితం రిలీజ్ అయ్యింది. ఈ డాక్యుమెంటరీ ఫిల్మ్ కి మంచి ఆదరణ లభిస్తోంది. మోడ్రన్ మాస్టర్స్ టైటిల్ తో ఈ ఈ 1:14 గంటల నిడివితో ఈ డాక్యుమెంటరీ ఫిల్మ్ ఉంది. ఇందులో దర్శకుడిగా రాజమౌళి కెరియర్ గురించి పూర్తిగా ప్రెజెంట్ చేశారు. అలాగే యాక్టర్ గా శ్రీకృష్ణుడి పాత్రలో రాజమౌళి ఒక సినిమాలో నటించాడనే విషయాన్ని కూడా చూపించారు. ఈ విషయం చాలా మందికి తెలియదు. విజయేంద్రప్రసాద్, శివశక్తి దత్తా ఈ పిల్లనగ్రోవి అనే సినిమాని తీశారు. శివశక్తి దత్తా ఈ సినిమాకి దర్శకుడు. ఇందులో సినిమాలో రాజమౌళి చైల్డ్ యాక్టర్ గా కృష్ణుడి క్యారెక్టర్‌లో నటించాడు. మూవీని గ్రాండ్‌గా స్టార్ట్ చేసిన తరువాత ఆర్థిక ఇబ్బందుల కారణంగా పూర్తి చేయలేకపోయారు. ఆ సినిమాకి సంబందించిన కొన్ని స్టిల్స్ మాత్రం ఉన్నాయి. రాజమౌళిలో గ్రేట్ యాక్టర్ ఉన్నాడని ఈ డాక్యుమెంటరీలో జూనియర్ ఎన్టీఆర్ చెప్పుకొచ్చారు. అయితే ఆయన స్క్రీన్ పై కనిపించడానికి ఇష్టపడరని తెలిపారు. సెట్ లో కూడా రాజమౌళి అన్ని క్యారెక్టర్స్‌ని ముందుగా తాను పెర్ఫార్మ్ చేసి యాక్టర్స్ కి చూపిస్తాడు. తరువాత అదే లెవల్ లో ఆర్టిస్ట్స్ నుంచి కూడా నటనని రాబట్టుకుంటారు.



## 'అలనాటి రామచంద్రుడు' కు వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ ఆనందాన్ని ఇచ్చింది

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటించిన లవ్ ఎంటర్ టైనర్ 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించారు. టాప్ ప్రొడక్షన్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ (శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్) ఆగస్ట్ 2న గ్రాండ్ గా విడు దల ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్




తో మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. థాంక్స్ మీట్ లో హీరో కృష్ణ వంశీ మాట్లాడుతూ.. ప్రేక్షక దేవుళ్ళు అని ఎందుకు అంటారో ఇప్పుడు తెలిసింది. ఇప్పటివరకూ ప్రేక్షకుడిగానే సినిమాలు చూశాను. ఇప్పుడు మా సినిమాకి ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమ, ఆదరణ చూస్తుంటే మాటలు రావడం లేదు. ప్రేక్షక దేవుళ్ళు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మా నిర్మాతలు హైమావతి, శ్రీరామ్ జడపోలు, విక్రమ్, జగదీశ్ గారికి ధన్యవాదాలు. ఒక డెబ్యూటెంట్ కి ఇంత గొప్ప అవకాశం రావడం నా అదృష్టం. వారికి జీవితాంతం రుణపడి వుంటాను. సిద్దు పాత్ర నేను చేయగలనని నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు ఆకాష్ రెడ్డి గారికి చాలా థాంక్స్. ఈ సినిమా నా కెరీర్ లో మంచి మెమరీగా నిలిచిపోతుంది. మోక్ష అద్భుతంగా నటించింది. తను బెస్ట్ కోస్టార్. కంపోజర్ శశాంక్ గారు సోల్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఆడియన్స్ విజువల్స్ చాలా బ్యూటీఫుల్ గా వున్నాయిని చెబుతున్నారు. ఇంత మంచి విజువల్స్ ఇచ్చిన డీవోపీ ప్రేమ్ గారికి థాంక్ యూ సో మచ్. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. ఈ సందర్భంగా మా గురువుగారు సత్యనంద్‌గారికి కృతజ్ఞతలు. ఇంతమంచి విజ యాన్ని ఇచ్చిన ప్రేక్షక దేవుళ్ళకు మరోసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు' తెలిజేశారు.

## వయనాడ్ బాధితుల సహాయార్థం రూ.10 లక్షల విరాళం

బ్లాక్ బస్టర్ మూవీస్ తో పాన్ ఇండియా క్వీన్‌గా పేరు తెచ్చుకుంది రశ్మిక మందన్న. సోషల్ ఇష్యూస్ పై స్పందించే రశ్మిక పలు సందర్భాల్లో తన వంతు సాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఆమె మరోసారి తన మంచి మనసు చాటుకుంది. కేరళ వయనాడ్ లో ఇటీవల కొండచరియలు విరిగిపడి సృష్టించిన విషాధం పట్ల రశ్మిక మందన్న తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. బాధితులను ఆదుకునేందుకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం 10 లక్షల రూపాయల విరాళం ప్రకటించింది. ఈ కష్ట సమయంలో కేరళ ప్రజలంతా ధైర్యంగా ఉండాలని ఆమె పేర్కొంది. రశ్మిక మందన్న ప్రస్తుతం "పుష్ప 2" ది రూల్ సినిమాతో పాటు బాలీవుడ్ మూవీ "సికిందర్" లో నటిస్తోంది. ఆమె ఖాతాలో "ది గర్ల్ ఫ్రెండ్" అనే ఇంట్రెస్టింగ్ మూవీ కూడా ఉంది.





## విజయ్ స్పార్క్ సాంగ్

దళపతి విజయ్, వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ దిగోట్ (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ చార్ట్ బస్టర్ నోట్ లో స్టార్ట్ అయ్యాయి. ఫస్ట్ సింగిల్ విజిలేస్కో, సెకండ్ సింగిల్ నిన్ను కన్న కనులే చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. మేకర్స్ స్పార్క్ సాంగ్ ని రిలీజ్ చేశారు. యువన్ శంకర్ రాజా ఈ పాటని థంపింగ్ బీట్స్ తో వైరల్ ట్యూన్ గా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి అందించి లిరిక్స్ చాలా క్యాచిగా వున్నాయి. యువన్ శంకర్ రాజా, వృష బాలు ఎనర్జిటిక్ గా పాడారు. ఈ సాంగ్ లో విజయ్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. విజయ్, మీనాక్షి చౌదరి మాగ్నటిక్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ గా నిలిచింది.

విజయ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ప్రభుదేవా, మోహన్, జయరామ్, స్నేహ, లైలా, అజ్మల్ అమీర్, మీనాక్షి చౌదరి, వైభవ్, యోగి బాబు, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ వాసుదేవన్, అఖిలన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్ సురేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీ అందించారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్‌ను గ్రాండ్ గా విడుదల చేయనుంది.

## 4న వైజాగ్‌లో 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్



మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్‌ను చూడటానికి సిద్ధంగా ఉండండి, ఉస్తాద్ రామ్ పోతినేని, డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ మోస్ట్ ఎవెయిటింగ్ హై-బడ్జెట్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ ఆగస్ట్ 4న విడుదల కానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్‌లోని గురజాడ కళాక్షేత్రంలో జరగనుంది. టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో ట్రైలర్ పై ఎక్సయిట్మెంట్ నెక్ట్స్ లెవల్ లో చేరుకుంది. ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా, మూవీకి మరింత బజ్‌ని క్రియేట్ చేస్తోందని ప్రామిస్ చేయనుంది. డబుల్ ఇస్మార్ట్‌ను పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మించారు. ఈ చిత్రంలో సంజయ్ దత్, కావ్యా థాపర్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం మణిశర్మ అందించగా, డీవోపీగా సామ్ కె నాయుడు, జియాని జియానెలీ పని చేస్తున్నారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.